
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 27, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు



## వీర వనిత చాకలి ఐలమ్మ పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి - కలెక్టర్ అనుదీప్

వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి ఘనంగా

సమాజహితం కోసం పోరాటం చేసిన మహనీయురాలు

ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచిన చాకలి ఐలమ్మ

16వ పేజీలో...




2 లో..

# పేట పరపతి సంఘం.. పరపతి గోవిందా

సొసైటీ అక్రమాలపై ఉన్నతస్థాయి విచారణ

51 ఎంక్వయిరీ కోసం ఆదేశాలు

వ్యవసాయ కళాశాలకు అరువు పెట్టిందెప్పుడు

లక్షల రూపాయలు ఎటు పోయాయో తెలుతుంది

సస్పెన్స్ బ్యాంకు అక్కౌంట్ ఎవరిది

కమిటీ అనుమతి లేకుండా నిధులు ఎలా దారిమళ్ళాయి

ఆ నమ్మక ద్రోహి ఎవరు

ఏవిధంగా నష్టం జరిగింది

ధాన్యం కొనుగోళ్ళ గోల్‌మాల్ సంగతేంది

**అశ్వారావుపేటప్రభాతవార్త :** అశ్వారావుపేట ప్రాథమిక సహకార పరపతి సంఘ అవినీతి అక్రమాల గుట్టురట్టయే శుభ ఘడియలు సమీపించాయి. గడచిన పది పన్నెండేళ్ళుగా ఈ సొసైటీమీద వస్తున్న తీవ్ర ఆరోపణలు అనేకం ఉన్నాయి. ఐతే నేటిదాకా ఏదీ అధికారికంగా వీధినపడలేదు. నిజంగా దారుణాలు జరిగిఉంటే పాపాన్ని ఎన్నాళ్ళో ఎవరూ దాచలేరు కదా. ప్రకృతిపరంగా ఆ మోసాలు సహజసిద్ధంగా వెలుగు చూసే సమయం వచ్చేసిందేమో గానీ.,చకచకా పావులు కదులుతున్నాయి. పేట సొసైటీ అవకతవకలు ఈమధ్యనే "ఆడిట్ నివేదిక" ద్వారా ప్రాథమికంగా బయటపడ్డప్పటి నుంచీ విచారణావేగం పెరిగింది.

తెలంగాణా ఓఆపరేటివ్ ఏక్ట్ 1964 లోని సెక్షన్ 51 ఎంక్వయిరీ కోసం ఆదేశాలు జారీ అయినట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. సొసైటీ లోపభూయిష్ట నిర్వహణ, అలానే నిధుల దుర్వినియోగానికి సంబంధించి ఈ విచారణ చాలా ప్రాముఖ్యమైంది. దోపిడీ జరిగినట్లుగానీ, విధుల నిర్వహణను గాలికొదిలేసినట్లుగా గానీ ఈ విచారణలో ధృవపడితే ఇక ఇంతేసంగతులు. తదుపరి చర్యలు చాలా కఠినంగా ఉంటాయి. సెక్షన్ 60 కింద దోచుకున్న సొసైటీ నిధులను రికవరీ చేసే అధికారం, అలానే సెక్షన్ 64 కింద సొసైటీని మూసివేసేందుకు అవసరమయ్యే ప్రతిపాదనలు (వైడింగ్అప్), రిజిస్ట్రార్ చేతుల్లో ఉంటాయి.

# ఏసీబీకి చిక్కిన.. మణుగూరు ఎస్సై

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26 ః భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై-2గా విధులు నిర్వహిస్తున్న బత్తిని రంజిత్‌ను శుక్రవారం ఏసీబీ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఓ కేసులో ముద్దాయికి స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు లంచం డిమాండ్ చేసిన నేపథ్యంలో నిందితులతో జరిగిన కాల్‌రికార్డు, వీడియో రికార్డుల ఆధారంగా రంజిత్‌ను అదుపులోకి తీసుకొని విచారించిన అనంతరం

మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో ఏంజరుగుతుంది..!

కొరవడుతున్న ఉన్నతాధికారుల పర్యవేక్షణ

సత్వర న్యాయం చాలా దూరం

2వ పేజీలో...

5 నెలల వ్యవధిలో రెండుసార్లు ఏసీబీ దాడులు



ఏసీబీ దాడిలో పట్టుబడ్డ ఎస్సై రంజిత్

2 లో..



# నో పర్మిషన్

అనుమతులు లేకుండానే మూడంతస్తుల నిర్మాణం

రెండుసార్లు నోటీసులు ఇచ్చినా ఫలితం శూన్యం

జిల్లాలో పెరిగిపోతున్న అక్రమ నిర్మాణాలు

కొత్తగూడెం, ప్రభాతవార్త: జిల్లా కేంద్రంగా భద్రాద్రి కొత్తగూడెం ఏర్పాటు కావడంతో పాటు తాజాగా కొత్తగూడెం కార్పొరేషన్ గా ఏర్పడటంతో జిల్లా కేంద్రం సమీపంలో నిర్మాణాలు వేగం పుంజుకున్నాయి పారిశ్రామిక ప్రాంతం బొగ్గు గనుల ప్రధాన కేంద్రంగా కొత్తగూడెం ఉండటంతో రోజురోజుకు మరింత అభివృద్ధి చెందుతుంది దీనికి తోడు నిర్మాణరంగం కూడా అంతే వేగం

2 లో..

# గోదావరి.. ఉద్ధృతి

మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

రెండో ప్రమాద హెచ్చరికకు చేరువలో నీటిమట్టం

వారం రోజుల పాటు ఇదే స్థాయిలో ప్రవాహం

అధికార యంత్రాంగం అప్రమత్తం

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :** భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం వేగంగా పెరిగింది. శుక్రవారం ఉదయం ఆరు గంటలకు 34.8 అడుగుల వద్ద గోదావరి నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతూ శనివారం ఉదయం 6 గంటలకు చేరుకుంది. ఉదయం 8 గంటలకు 41.6 అడుగులు, 9 గంటలకు 42 అడుగులు,10 గంటలకు 42.30 అడుగులు, 11 గంటలకు 42.5 అడుగులు, 12 గంటలకు 43 అడుగులకు చేరుకోగా భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. అదేవిధంగా మధ్యాహ్నం 1 గంటకు 43.27 అడుగులు,2 గంటలకు 43.50 అడుగులు మూడు గంటలకు 43.90 డుగులు, నాలుగు గంటలకు 44. 20 అడుగులు ఐదు గంటలకు 44.50 అడుగులు, 6 గంటలకు 44.70 అడుగులు రాత్రి పది గంటలకు 45.50 అడుగులు ఎత్తులో 10,32,816 క్యూసెక్కుల వరద నీరు దిగువ ప్రాంతానికి పయనం అవుతుంది.

8వ పేజీలో...



# పేట పరపతి సంఘ "పరపతి" గోవిందా

(మొదటి పేజీ తరువాయి..)

దీంతోపాటు సివిల్ క్రిమినల్ చర్యలకూ ఆయన ఆదేశించే వీలుంది. కాకపోతే విచారణ చిత్తశుద్ధితో జరిగితేనే తప్ప ఇదంతా సాధ్యం కాదు. మధ్యలో ఎలాంటి రాజకీయ శక్తులూ అడ్డుపడకూడదు. ఈరోజున్న పరిస్థితుల్లో ఎవరైనా లీడర్ ఇందులో వేలుపెడితే ఆ సార్ వేలు కూడా తెగిపడుతుంది. ఎందుకంటే ప్రజలంతా చైతన్యవంతులయ్యారు. విచారణాంశాలను మినిట్ టు మినిట్ అంతా గమనిస్తారు సుమా.

**వ్యవసాయ కళాశాల చెల్లించిన డబ్బు ఎక్కడికి చేరింది**

ఆడిట్ నివేదికలో ని 3 వ అంశంలో పేర్కొన్న ఫైండింగ్ మాత్రం అశ్వారావుపేట ప్రాథమిక సహకార సంఘ పరపతిని నిలువునా గంగలో కలిపేసింది. ఇందులో ఆడిటర్ చెప్పింది గమనిస్తే వీళ్ళ విచ్చలవిడితనం ఇంతగా బరితెగించిందా అని ఆశ్చర్యం కలుగుతుంది. ఏదో ఒక్కటో కనిపెట్టడానికి వీలులేని దాంట్లో ఖర్చులకోసం కక్కుర్తి పడ్డారంటే ప్రతీచోటా ఇలాటివి సహజమేలే అని సరిపెట్టుకోవచ్చు. కానీ అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలనుంచి సొసైటీ కి రావాల్సిన మొత్తం రూ.4,76,996 లకు అసలు లెక్కలే లేవు. మేమెప్పుడో చెల్లించేశామని కళాశాల యాజమాన్యం ఆధారాలు చూపించింది. నిజమే వాళ్ళు బకాయి ఎందుకు పెట్టుకుంటారు. కాగా ఇది 17.09.2025 నాటి ఆడిటర్ వాంగ్మూలంలో మాత్రం వ్యవసాయ కళాశాల నుంచి బకాయి పెండింగ్‌లో ఉన్నట్లు ధృవపడుతున్నది. ఇదెవరో గాలికిపోయే వాళ్ళు చేసిన నిరాధార వ్యాఖ్యానాలు కావు. అంటే మొన్నటి దాకా కూడాఅంత పెద్ద అమౌంట్‌కి సంబంధించి అశ్వారావుపేట సొసైటీ కళ్లుండీ కబోదిలా ఎందుకు వ్యవహరించిందో అనేక అనుమానాలు కలుగుతున్నాయి. ఈడబ్బు అసలు వ్యవసాయ కళాశాల ఎందుకు సొసైటీకి ఇవ్వాలో, వీళ్ళేమైనా ఎరువులు విత్తనాలు అరువు పెట్టారా, పెడితే ఎప్పుడు పెట్టారు, అసలు ఇలా అరువులు ఇవ్వవచ్చా, ఎజి కాలేజ్ జారీ చేసిన చెక్‌ని సొసైటీ వాళ్ళు ఎక్కడ జమచేసి డ్రా చేశారు, ఎవరు డ్రా చేశారు, వ్యక్తిగా ఎవరైనా తీసుకున్నారా, లేక పాలకమండలి ఆమోదం ఉందా, ఉంటే తాజా ఆడిటింగ్ జరిగేదాకా ఆ లావాదేవీల్లో నిజాయితీ ఎందుకు కనిపించలేదు, అబ్బో ఇలాంటి సందేహాలెన్నో సవాలక్ష ఉన్నాయి. వాటన్నింటికీ త్వరలో జరుగబోయే విచారణ సమాధానం చెప్పాల్సి ఉంటుంది. అదే విధంగా 23.09.2024 నాటి ఎరువులు విత్తనాల అమ్మకాల తాలూకూ రూ.1,45000 లు గుర్తు తెలియని బ్యాంకు అకౌంట్‌కి దారిమళ్ళినట్లు ఇదే ఆడిటర్ గుర్తించారు. గుర్తు తెలియని బ్యాంకు అకౌంట్లు ఎందుకుంటాయి. ఈరోజున్న ఆధునిక డిజిటల్ వ్యవస్థలో ఆ విషయాన్ని క్షణంలో కనిపెట్టొచ్చు. ఏ అకౌంట్‌కి దారి మళ్ళిందనేది కాదు సమస్య. ఎవరు మళ్ళించారు, దీనివల్ల ఎవరు లబ్దిపొందారనేదే ప్రధానం. 21.01.2019 నాడు వైఎస్ఆర్ హార్టికల్చర్ విభాగం నుంచి వచ్చిన రూ.83,600 కూడా గల్లంతైనట్లు అదే ఆడిట్ ఆరోపించింది. మరి ఇన్నాళ్ళుగా సొసైటీ ఏం చేస్తున్నది. నిద్రపోతున్నదా. ఇలాంటివెన్నో తీవ్ర ఆరోపణలు ఈ సొసైటీమీద ఉన్నాయి. ధాన్యం కొనుగోళ్ళలో భారీ అవినీతి జరిగినట్లు ప్రతీ సీజన్లో సర్వసాధారణం. ఏనాడూ చర్యలు లేకపోగా ఏ ఏటికాయేడు మరింత పేట్రేగి పోయి రైతులకు ద్రోహం చేసినట్లు అదే బాధితులు అనేకమంది పత్రికల్లో ఆరోపించిన విషయం తెలియంది కాదు. దీనికితోడు రైతు రుణమాఫీ మీద చాలా ఆరోపణలున్నాయి. వాటి వివరాలకోసం ప్రయత్నిస్తున్నాం. ప్రాథమికంగా కొన్ని బయటపడ్డాయి. వాటిని ధృవీకరించుకున్నాక అవన్నీ బయటపెట్టడం జరుగుతుంది. త్వరలో జరుగబోయే 51 విచారణ ముందుకు చాలామంది అనేక ఆధారాలతో వచ్చేందుకు సిద్ధపడుతున్నారు.

**సొసైటీ నిర్వహణ ఇంత దారుణంగా ఉన్నదా**

ఓ కార్యదర్శి రోజుల తరబడి విధులకు గైర్హాజరయ్యారంటూ సాక్షాత్తూ ఆడిటింగ్ నివేదికలే ఆరోపిస్తున్న పరిస్థితుల్లో అశ్వారావుపేట సహకార పరపతి సంఘ నిర్వహణా సామర్థ్యం ప్రశ్నార్థకంగా తయారయింది. అసలు ఇక్కడ ఒక అడ్మినిస్ట్రేషన్ లేనట్లే కనిపిస్తున్నది. చాలా రోజులుగా మహాజన సభ నిర్వహణ జరగలేదని పాలకమండలిలోని ప్రముఖులు బత్తిన పార్థసారధి ఆవేదన వ్యక్తం చేశారు. గరిష్ఠంగా ఏడిదికొకసారైనా సభ పెడితే జమాపద్దుల లెక్కలు, అలానే సర్కార్‌నుంచి సొసైటీకి రావాల్సిన 7శాతం లాయట్టి, తదితర ఆశాలపై ఒక స్పష్టత ఉంటుందని, అది లేనప్పుడు వ్యవస్థ ఈవిధంగా కుక్కలు చింపిన విస్తరి మాదిరి తయారవక ఏమవుతుందని ఆయన నొచ్చుకున్నారు. ఐతే పిఎసిసి ఛైర్మెన్ మాత్రం తనవరకూ నిర్వహణా లోపం లేదని ప్రభాతవార్తకు చెప్పారు. 17.04.2025 తేదీనాడే తాను సీఈఓ విజయబాబుని లిఖితపూర్వకంగా వివరణ కోరినట్లు ఆ లేఖని విడుదల చేశారు. ఇందులోని ప్రధాన అంశాలిలా ఉన్నాయి. కొత్త సభ్యత్వాల నమోదుపై నిర్లక్ష్యం, కొత్త రుణాల మంజూరు ఆలస్యం, లేదా రుణమాఫీ పొందిన వారికి రీషెడ్యూల్, ఎరువుల కంపెనీలతో ఒప్పదం, భవన నిర్మాణ జాప్యం వంటి 5 అంశాలు మాత్రమే ఇందులో ఉన్నాయి. ఐతే ఇది సాధారణ సమస్యలు. కానీ ఇక్కడున్నది భారీ అవినీతి ఆరోపణలు. లక్షలకి లక్షలు మింగేసినట్లు ఆడిటరే వెల్లడించారు. ఛైర్మెన్ అడగాల్సింది., అడిగి నిగ్గు తేల్చాల్సింది ఆ విషయంలో కదా. మరి ఆయన కూడా దీనిపై దృష్టి ఎందుకు పెట్టలేదో తెలియదు. ఈ సొసైటీలో చాలా పెద్దపెద్ద కథలు నడిచాయి. అవన్నీ ప్రభాతవార్త త్వరలో రైతులముందుకి తేబోతున్నది.

# నో పర్మిషన్...

(మొదటి పేజీ తరువాయి..)

పుంజుకుంటుంది. అయితే జిల్లా కేంద్రానికి అతి సమీపంలో పంచాయతీలో మాత్రం ఎలాంటి అనుమతులు లేకుండా బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారు. అయితే సంబంధిత అధికారులు నోటీసులు జారీ చేసిన దగ్గరుండి పనులను నిలిపివేయించిన కానీ సదరు వ్యక్తులు అవేమి తమకు పట్టవన్నట్లుగా అధికారుల కళ్ళు కప్పి నిర్మాణ పనులు చేయించుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ప్రశాంత్ నగర్ లో మూడంతస్తుల నిర్మాణం జిల్లా కేంద్రం సమీపంలోని లక్ష్మీదేవి పల్లి మండలం ప్రశాంత్ నగర్ పంచాయతీలో ఎలాంటి అనుమతులు లేకుండా ఓ వ్యక్తి మూడంతస్తుల నిర్మాణం చేపట్టారు అయితే సదర్ పంచాయతీ కార్యదర్శి రెండుసార్లు నోటీసులు ఇచ్చినా కానీ తమకేమీ పట్టనట్లుగా పనులు మాత్రం ఎక్కడ ఆగిపోకుండా చక చక జరుగుతూనే ఉన్నాయి. అధికారులకు ఇదంతా తెలిసినా కానీ నిర్మాణ పనులను ఎందుకు నిలిపివేయడం లేదంటూ స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు డోంట్ కేర్ అంటున్న ప్రబుద్ధులు జిల్లా కేంద్రానికి అతి సమీపంలో బహుళ అంతస్తులు నిర్మాణం జరుగుతుంటే వాటిని చూసి అధికారులు కట్టడి చేసినా కానీ డోంట్ కేర్ అంటూ పలువురు ప్రబుద్ధులు పనులను చకచకా చేయించుకుంటున్నారు అయితే అధికారులు దగ్గరుండి నాణ్యత ప్రమాణాలు పరిశీలించి ఏజెన్సీ చట్టాలకు లోబడి నిర్మాణాలు చేయాలని సూచించాల్సి ఉంటుంది అయితే కొంతమంది అధికారులు కనుసనల్లోనే తమ నిర్మాణ పనులు జరిగించుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి దర్జాగా మూడంతస్తుల నిర్మాణం జరుగుతున్నా కానీ అధికారులు ఎందుకు నిలిపివేయడం లేదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నోటీసులతో సరిపెట్టుకుంటున్న అధికారులు అసలు అక్కడ జరిగే నిర్మాణ పనులకు ఎలాంటి అనుమతులు లేవు ఇదంతా సదర్ అధికారులకు తెలుసు ఆయన కానీ నిర్మాణ పనులను ఆపేందుకు ఎందుకు సాహసించడం లేదంటూ ప్రజలకు నిందిస్తున్నారు అయితే తాము ఇటీవలే వారికి నోటీసులు జారీ చేశానని అధికారులు చావు కబురు చల్లగా చెప్పినట్లు తమ చేతులు దులుపుకుంటున్నారని పలువురు అధికారులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు తమరిత అధికారులు అనుమతులు లేని నిర్మాణాలను నిలిపివేస్తే మునుముందు ఇలాంటి నిర్మాణాలు జరగకుండా ఉంటాయి కదా అంటూ పలువురి చర్చించుకుంటున్నారు రెండుసార్లు నోటీసులు ఇచ్చాం: కృష్ణ, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ నగర్ పంచాయతీలో అక్రమంగా జి ప్లస్ త్రీ నిర్మాణం జరుగుతున్న విషయంపై పంచాయతీ కార్యదర్శి కృష్ణ వివరణ కోరగా ఇప్పటికే తాము రెండు సార్లు నోటీసులు ఇచ్చామని పనులు కూడా నిలిపివేయించమని చెప్పారు.

# ఘనంగా అట్ల బతుకమ్మ సంబరాలు

*తొర్రూరు సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*

లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు క్లబ్ అధ్యక్షులు డాక్టర్ సూర్నం రామ నర్సయ్య ఆధ్వర్యంలో 5వ రోజు అట్ల బతుకమ్మ సంబరాలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ గవర్నర్ లయన్ నరహరి సుధాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ తీరొక్క పూలతో బతుకమ్మలు తీర్చిదిద్ది ఇంటిల్లిపాది సంబరంగా జరుపుకునే ప్రకృతి పండగ అని,రకరకాల పువ్వులతో ఈ తొమ్మిది రోజులు పాటు ముస్తాబయ్యే బతుకమ్మ సాక్షాత్తు అమ్మవారి స్వరూపమే అని తెలిపారు.విజేతలకు ప్రథమ, ద్వితీయ, బహుమతులను అందజేశారు.ఈ బతుకమ్మ సంబరాలలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ కుందూరు రాజేందర్ రెడ్డి,జిఎల్టి కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ వేలూరి శారద,పిడిజి లయన్ తమ్మెర లక్ష్మీనరసింహారావు,జిఎంపి కో ఆర్డినేటర్ తుమ్మాటి వెంకట్ రెడ్డి, కూల్ గ్యాంట్ డాక్టర్ కిరణ్ కుమార్, డిస్ట్రిక్ట్ ఎవల్యూషన్ ఛైర్మన్ రేగూరి వెంకన్న,రీజియన్ ఛైర్మన్ దామెర సరేష్,పిఆర్ సి తమ్మెర విశ్వేశ్వరరావు,రీజియన్ సెక్రెటరీ తంగేళ్లపల్లి వెంకటేశ్వర్లు,క్లబ్ సెక్రెటరీ ముదుపు రవీందర్ రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్స్ అనుమాండ్ల మోహన్ రెడ్డి,మాదారపు వేణుగోపాల్, క్లబ్ ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ నాళ్ళ కృష్ణమూర్తి,సెకండ్ వైస్ ప్రెసిడెంట్ పెరుమాండ్ల రమేష్,క్లబ్ ఫాస్ట్ సెక్రెటరీ తమ్మీ రమేష్, క్లబ్ జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్, క్లబ్ జాయింట్ ట్రెజరర్ రమణారెడ్డి, డా.రాజు,క్లబ్ సభ్యులు డాక్టర్ సునీల్, క్లబ్ మహిళా సభ్యులు,సేవా తరుణి సభ్యులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన మణుగూరు ఎస్సై

(మొదటి పేజీ తరువాయి..)

రిమాండ్‌కు తరలించినట్లు కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ విజయ్‌కుమార్ విలేకరులకు తెలిపారు. రూ.40 వేలు డిమాండ్ చేయగా డిమాండ్ నగదును చెల్లించేందుకు సిద్ధపడ్డ ఫిర్యాదుదారులకు తమను ఆశ్రయించిన నేపథ్యంలో కేసు నమోదుచేసినట్లుగా ఏసీబీ డీఎస్పీ తెలిపారు. ఈ నెల 19న నగదు చెల్లించేందుకు స్టేషన్‌కు వచ్చినప్పటికీ ఎస్సై రంజిత్ ఆ రోజు నగదు తీసుకోలేదని తెలిపిన ఏసీబీ డీఎస్పీ ఆ మరుసటి రోజు నుంచి పదేపదే ఫిర్యాదుదారులకు ఫోన్‌లు చేసిన నేపథ్యంలో సదరు రికార్డుల ఆధారంగా శుక్రవారం మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైని అదుపులోకి తీసుకొని పూర్తిస్థాయిలో విచారణ చేసి అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## 5 నెలల వ్యవధిలో రెండుసార్లు ఏసీబీ దాడులు

**పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26 :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే మణుగూరు సబ్‌డివిజన్‌కు ఎంతో ప్రత్యేకత ఉంది. గతంలో ఎన్నడూ ఈ స్థాయిలో వరుస ఏసీబీ దాడులు జరిగిన సందర్భం జిల్లా వ్యాప్తంగా ఎక్కడా లేదనే చెప్పాలి. 5నెలల వ్యవధిలో ఒక సీఐ, ఒక ఎస్సై ఏసీబీకి పట్టుబడడం చర్చనీయాంశంగా మారింది. మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో ఏంజరుగుతుందో జిల్లా ఉన్నతాధికారులకు కూడా అర్థంకాని అయోమయ పరిస్థితి ఏర్పడడం విశేషం. గత రెండురోజులుగా మణుగూరు పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఉన్నతాధికారి సందర్శిస్తారని హడావుడి చేస్తున్న సబ్‌డివిజన్ అధికారులకు శుక్రవారం జరిగిన ఏసీబీ దాడి ఒక్కసారిగా ఉలిక్కిపాటుకు గురిచేసింది. మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో నమోదువుతున్న కేసుల పరిష్కారంలో అధికారులు, సిబ్బంది బాధితులను పదేపదే పోలీస్‌స్టేషన్ చుట్టూ తిప్పించుకుంటున్న కారణంగానే విసిగి వేసారిన బాధితులు ఏసీబీని ఆశ్రయిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. పలువురు బాధితులు స్థానికంగా ఉన్న ఉన్నతాధికారి కూడా తాము స్టేషన్‌లో ఎదుర్కొంటున్న ఇబ్బందులను పూర్తి వివరాలతో తెలియపరుస్తున్నప్పటికీ సబ్ డివిజన్ అధికారి కూడా స్టేషన్‌పై ప్రత్యేకశ్రద్ధ కనబరచకపోవడం మూలంగా పోలీస్‌స్టేషన్‌లో భారీ ఎత్తున కేసులు పేరుకు పోతున్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి. పోలీస్‌శాఖలో అవినీతి, లంచగొండితనం సర్వసాధారణమైన తరుణంలో ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడడం మూలంగా కిందిస్థాయి సిబ్బంది తమ అక్రమాలను అవినీతి, లంచగొండితనాలకు మరింత పదునుపెట్టి దోపిడీని మరింత ఉధృతం చేశారని ఆరోపణలు ఎక్కువవుతున్నాయి. తమకు అన్యాయం జరిగిందని వచ్చిన వ్యక్తులపైనే కేసులు నమోదుచేసిన సందర్భాలు కూడా మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో కోకొల్లలుగా ఉన్నాయని వినికిడి. ఓ బడా వ్యాపారి ఇటీవల సుమారు 50మంది చిన్నా చితక వ్యాపారులను, రైతులను రూ.2.50కోట్లకు ముంచివేస్తే డబ్బులు ఇప్పిస్తానని బాధితుల వద్ద నుంచి కూడా రూ.2లక్షల పైచిలుకు లంచం ఆశించిన గత కాలపు సీఐ డబ్బులు తీసుకొని కూడా తమకు ఏ న్యాయం చేయకుండానే మరో కేసులో ఏసీబీకి చిక్కి అరెస్ట్ అయిన సందర్భం ఇక్కడ ప్రత్యేకంగా చెప్పుకోవాలి. అదేవ్యక్తిని ల్యాండ్‌గ్రాబింగ్ కేసులో అరెస్ట్ చేయాల్సింది పోయి సదరు వ్యక్తి వద్ద నుంచి లంచం డిమాండ్ చేసి రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన విధానం స్థానికులకు పెద్ద ప్రశ్నగా మారిపోయింది. నష్టపోయి న్యాయం చేయాలని పోలీస్‌స్టేషన్ గడప ఎక్కిన ప్రతిఒక్క బాధితుడు లంచం ఇస్తేనే మీ పని సజావుగా సాగుతుంది.. మీకు న్యాయం జరుగుతుంది. అనే రీతిన అవినీతిని చట్టబద్ధత చేసిన అధికారులు తమ రీతిని మార్చుకోకుండా లంచాలకు తలుపులు బార్లాతెరిచి వరుస దాడుల్లో అరెస్ట్ అవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో పోస్ట్ అంటే భారీ ఎత్తున ఆదాయం ఉంటుందని పాలకులకు లక్షలు తగలేసి పోస్టులు వేయించుకుంటున్న పోలీస్ అధికారులు, సిబ్బంది తమ పోస్టింగ్ కోసం దారపోసిన మొత్తాన్ని అతితక్కువ వ్యవధిలో రికవరీ చేసుకోవాలన్న అత్యాశతో అనేకమంది బాధితులను మరింత దిగజార్చి సొమ్ము చేసుకోవడం కలవరానికి గురిచేస్తుంది. ఒక్క పోలీస్‌శాఖలోనే కాక పినపాక నియోజకవర్గంలోని దాదాపు అన్నిశాఖలు అవినీతిమయంగా మారడానికి ప్రభుత్వ విధివిధానాలే కారణంగా రాజకీయపక్షాలు ఆరోపిస్తున్నాయి. పోస్టింగ్‌లు వేయించుకొని తమ నియోజకవర్గంలోకి వస్తున్న అధికారులు, సిబ్బంది పూర్వచరిత్రను పరిశీలించకుండానే లెటర్లు ఇస్తున్న పాలకులు తర్వాత జరుగుతున్న పరిణామాలతో తలలు పట్టుకుంటున్నారు. ఏదిఏమైనప్పటికీ శుక్రవారం మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో జరిగిన ఏసీబీ దాడితో దాదాపు అన్నిశాఖల్లో ఒక్కసారిగా అలజడి మొదలైంది. ఈఘటనతోనైనా ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే బాధితులకు న్యాయం సత్వరమే జరుగుతుందని పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర, జిల్లా ఉన్నతాధికారులు మణుగూరు పోలీస్‌స్టేషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ 130వ జయంతి

*నేరేడుచర్ల 26 నేరేడుచర్ల ప్రభాతవార్త*

వీరవనిత చాకలి ఐలమ్మ జయంతిని నేరేడుచర్లలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్, బీసీ సంఘం మండల నాయకులు బొడ్డుపల్లి సుందరయ్య, రజక సంక్షేమ సంఘం రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు చిలకరాజు శ్రీను అవి రెండ్ల నాగేందర్, గ్రంథాలయ మాజీ చైర్మన్ గుర్రం మార్కండేయ రజక సంఘం నాయకులుకొమరాజు వెంకట్, ఖమ్మంపాటి శోభ, బత్తిని శ్రీనివాస్, పేరుకే భరత్, ఉపేందర్, అజయ్, దుర్గయ్య, వెంకటయ్య, రమేష్ మల్లయ్య, సైదులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల అధ్యాపకుల సమిష్టి కృషితోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

*నేరేడుచర్ల సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*

తల్లిదండ్రులు, అధ్యాపకుల సమిష్టి కృషితోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు డి ఐ ఈ ఓ భాను నాయక్ అన్నారు, ఆయనశుక్రవారం నేరడుచర్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఇంటర్మీడియట్ స్థాయిలో విద్యార్థులకు తెలిసి తెలియని వయసు రీత్యా వారికి అన్ని విషయాలపై అవగాహన ఉండేలా తీర్చిదిద్దాలని. అధ్యాపకులు పాఠాలు బోధిస్తే తల్లిదండ్రులు తమ వంతు బాధ్యతగా పిల్లలకు మంచి చెడులు బోధించి క్రమశిక్షణ గల విద్యార్థిలుగా తీర్చిదిద్దాలని అన్నారు, ప్రభుత్వ కళాశాలలో నే నాణ్యమైన విద్య బోధిస్తారని అన్నారు. ప్రభుత్వ కళాశాలలో ఫిజిక్స్ వాలా, క్లాటు ద్వారా డిజిటల్ క్లాసులు బోధిస్తూ ఇంకా మెరుగైన విద్యను అందిస్తున్నామన్నారు. దీని విద్యార్థులు అందిపుచ్చుకొని అత్యున్నత స్థానాలకు ఎదగాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వం ఎఫ్ఆర్ఎస్ సిస్టాన్ని ప్రవేశపెట్టిందని, దీంతో హాజరు నమోదు చేస్తారని చెప్పారు. రాబోయే రోజుల్లో పరీక్ష ఫీజు చెల్లించాలంటే తప్పనిసరిగా 70 శాతం అటెండెన్స్ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్ చార్జి ప్రిన్సిపల్ పి వెంకటరమణ, డాక్టర్ మద్దిమడుగు సైదులు కేఎల్ఎన్ రావు ప్రణతి, శ్రీనివాసులు, వెంకన్న, నరసింహ చారి, నరేందర్, అంజయ్య, సునీత, గణేష్, ప్రసాద్, వీరు నాయక్, అపర్ణ, వీరేష్ జానకిరామ్ రెడ్డి, ఆఫీస్ స్టాఫ్ అన్వేష్ సుశాంత్ జాన్ ఆఫ్ ఖాన్ దుర్గయ్య బేగం శ్రీను పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన టూల్ కిట్ల పంపిణీ

*నేరేడుచర్ల సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కు దరఖాస్తుచేసుకుని, ఆయా వృత్తులకు శిక్షణ తీసుకున్న వారికి టూల్ కిట్లను శుక్రవారంపంపిణీ చేశారు, ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 13వేల కోట్ల రూపాయలను విశ్వకర్మ యోజన కోసం కేటాయించి సుమారు 30 లక్షల మందికి మొదటి విడతగా అందజేశారని, ప్రతి లబ్ధిదారునికి శిక్షణ సమయంలో రోజుకు 500 రూపాయల స్టైఫండ్ ఇవ్వడంతో పాటు, ఐదు శాతం వడ్డీతో లక్ష రూపాయల రుణం 15 వేల రూపాయల ఆయా వృత్తికి సంబంధించిన పనిముట్లని ఇవ్వడం జరిగిందని తెలిపారు

## కాత్యాయని దేవి అలంకారంలో అమ్మవారు దర్శనం

*తల్లాడ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*



కోట మైసమ్మ తల్లి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రుల సందర్భంగా శుక్రవారం అమ్మవారు కాత్యాయని దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ లగడపాటి నెహ్రూ, మాధవి ఆధ్వర్యంలో భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## మల్లవరంలో ఆలయానికి రూ.40 లక్షలు మంజూరు

*తల్లాడ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*

మల్లారంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయానికి రూ. 40 లక్షలు మంజూరైనట్లు ఆలయకమిటి నిర్వాహకులు ఎర్రి నరసింహారావు తెలిపారు. రెవెన్యూ శాఖా మంత్రఇ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు ఆలయ నిర్మాణానికి కమిటి ఆధ్వర్యంలో రూ. 10 లక్షలు రిఫండ్ చేయగా, పొంగులేటి ప్రత్యేక చొరవతో రూ. 40 లక్షలు మంజూరు చేశారని ఈ సందర్భంగా నిధుల మంజూరుకు సహకారం అందించిన దేవాదాయ శాఖా మంత్రి దొడ్డా సురేష్‌కు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌కు, కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్‌కు వరంగల్ ఏసిపిగా పనిచేస్తున్న మల్లవరం నివాసి పూనాటి నరసింహారావుకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంబీబీఎస్‌లో సాటు సాధించిన సంధ్యారాణికి సన్మానం



*తల్లాడ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*

ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన గొడ్ల సంధ్యారాణిను శుక్రవారం సామాజిక సేవకులు షేక్ లతీఫ్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కొంత నగదు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సిరిపురం పెద్దలు మోరంపూడి మోహన్‌రావు, సంధ్యారాణి తల్లిదండ్రులు బాబు, వసంత తదితరులున్నారు.

# కేంద్రరాష్ట్రాల వైఫల్యంతోనే యూరియా కష్టాలు

*కారేపల్లి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :*





యూరియా కోసం ఎన్నడు లేని విధంగా రైతులు అవస్థలు పడుతున్నారని, దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే కారణమని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షకార్య దర్శులు మాదినేని రమేష్, బంతు రాంబాబులు విమర్శించారు. తెలంగాణ రైతు సంఘం సింగరేణి మండల మహాసభ కు హాజరైన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం యూరియా సబ్సీడీ తగ్గించుకునే ఎత్తుగడేలో భాగమే యూరియా కొరత అని అన్నారు. వ్యవ సాయ రంగానికి సబ్సీడీలు తగ్గిస్తూ కార్పొరేట్ మిత్రులకు రాయితీలు ఇస్తుందని విమర్శించారు. దేశంలో 52 శాతం వ్యవసాయ రంగంపై ఆధా పడిన రైతాంగాన్ని సబ్సీడీలు ఎత్తివేస్తున్న మోడీ, 1శాతం ఉన్న తన కార్పొరేట్ మిత్రులకు రూ.16 లక్షల కోట్లు సబ్సీడీ ఇచ్చిందన్నారు. రైతాంగ వ్యతిక విధానాలు అవలంభిస్తున్న ప్రధాని మోడీ రైతు వ్యతిరేక చట్టాలైన మూడు రైతు చట్టాలను దొడ్డిదారిన అమలుకు ప్రయత్నిస్తుందని దానిలో భాగంగా విద్యుత్ సవరణ బిల్లును పార్లమెంట్ సెలక్షన్ కమిటీకి పంపిందన్నారు. విద్యుత్ సవ రణ చట్టంతో ప్రీపెయిడ్ మీటర్లు పెట్టి, నగదు బదిలీ పేరుతో విడుతల వారి గా సబ్సీడీలు ఎత్తివేస్తారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలను సస్యశ్యామలం చేసే సీతారామ ప్రాజెక్టును బడ్జెట్‌ను గ్రీన్ చానల్ ద్వారా రప్పించి చిత్తశుద్ధితో పూర్తి చేయాలన్నారు. ఫారెస్టు క్లియరెన్స్ త్వరతగతిన వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వరంగల్ రైతు డిక్లరేషన్ అమలను విస్మరించిందన్నారు. రూ.31 కోట్ల రుణమాఫీ చేయాల్సి ఉండగా రూ.16వేల కోట్లు రుణమాఫీ చేసి మాఫీ పూర్తి అయిందని ప్రకటిం చటం సిగ్గుచేటన్నారు. 40 శాతం రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. రెండు విడుదల రైతు భరోసాను ఎగవేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానిదన్నారు. రభీ బోనస్ ఇంతవరకు జాడలేదని, పంట పరిహారం అరకొరగా ఇచ్చి చేతులు దులుపుకోవాలని చూస్తుందని విమర్శిం చారు. రైతాంగ సమస్యలపై రైతు సంఘం రైతులను సమీకరించి పోరాటం చేయనున్నట్లు తెలిపారు. రైతు సంఘం నూతనకమిటీ మం డల అధ్యక్షులుగా ముండ్ల ఏకాంబరం, కార్య దర్శిగా వజ్జా రామారావులను ఏకాగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ, సహాయ కార్యదర్శి చిం తనిప్పుల చలపతిరావు, కొండబోయిన నాగేశ్వరరావు, బానోత్ బన్సీలాల్, కే.నరేంద్ర, మండల నాయకులు తలారి దేవప్ర కాశ్, కరపటి సీతారాములు, పాపినేని నాగేశ్వర రావు, వల్లభినేని మురళి, బజెడ్ల గోవిందరావు, భాగం వెంకటప్పారావు, ఎస్‌కె.సైదులు, కల్తి రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## సత్యశోధక్ సమాజ స్ఫూర్తితో కుల నిర్మూలనకు పాటుపడదాం

### టియుసిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్‌మియా



*తల్లాడ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*

మహాత్మా జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ స్ఫూర్తితో కుల నిర్మూలనకు పాటుపడాలని టియుసిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్‌మియా పిలుపునిచ్చారు. సమాజ్ ఏర్పడి 152 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా టియుసిఐ తల్లాడ ఏరియా కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే భారతదేశంలో సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. సత్యశోధక్ సమాజ్ స్ఫూర్తితో కూల నిర్మూలనకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ తల్లాడ బ్రాంచ్ కమిటి నాయకులు రాఘవ, రామకృష్ణ, వెంకట కృష్ణ, నరసారావు రెడ్డి, శేషగిరి, శివ కృష్ణ, శేషయ్య, సుబ్బు, పిచ్చయ్య, అప్పయ్య, కృష్ణ తదితరులున్నారు.

## సన్ డైరెక్ట్ సర్వీస్ కేంద్రం ప్రారంభం



*తల్లాడ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడలో ఏన్కూరు, తల్లాడ మండలాల స్థాయి సన్ డైరెక్ట్ సర్వీస్ కేంద్రాన్ని శుక్రవారం ఫాదర్ మ్యాథ్యూ ప్రారంభించారు. జల్లి మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం డైరెక్ట్ జోనల్ మేనేజర్ రామ్మోహన్ మాట్లాడుతూ సర్వీస్ కేంద్రాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబిఈ నరేష్, టెక్నీషియన్లు, డీలర్స్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జక్కంపూడి పరామర్శ

*తల్లాడ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త*



మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన పులి నాగయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి కిషోర్ పరామర్శించారు. అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ దిరిశాల సత్యనారాయణ, సునావత్ వెంకటేశ్వర్లు, జక్కంపూడి రమేష్, ఇంజం వెంకటయ్య పాల్గొన్నారు.

## నేడు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

*కామేపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :*

కామేపల్లి రైతు వేదికలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి ్ర లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ శుక్రవారం తెలిపారు. మొత్తం 72 మంది లబ్ధిదారులకు ఉదయం 10 గంటలకు చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు హాజరుకావాలని కోరారు. అనంతరం ముచ్చర్ల వ్యవసాయ మార్కెట్ గోడన్ వద్ద ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లబ్ధిదారులకు ఇసుక కూపన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.




# గుడి స్థలాన్ని కాపాడండి మహా ప్రభో

## - రాజీవ్ నగర్ కాలనీ వాసులు ప్రెస్ మీట్‌లో వెల్లడి



*సారపాక, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:*

బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక పంచాయతీ రాజీవ్ నగర్ కాలనీకి చెందిన హనుమాన్ దేవాలయం సంబంధించిన ఖాళీ స్థలం కబ్జాకు గురవుతుంది కాపాడండి మహా ప్రభో అంటూ రాజీవ్ నగర్ కాలనీ హనుమాన్ దేవాలయం వీధి వాసులు వేడుకుంటున్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో రాజీవ్ నగర్ కాలనీ హనుమాన్ దేవాలయం వీధి మహిళా భక్తులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేవాలయానికి సంబంధించిన భూమిలో కొందరు వ్యక్తులు ఒక గిరిజన మహిళ చేత చిన్నపాటి రేకులేసి ఈ స్థలం తమదే అంటూ కబ్జా చేశారని ఆరోపించారు. హనుమాన్ దేవాలయం సంబంధించిన స్థలంలో గతంలో భక్తులు తిలకించేలా యాగశాల నిర్మించి యజ్ఞలు, హోమాలు, అన్నదాన కార్యక్రమాలు జరిపించామని ఆ సమయంలో మండలంలో పనిచేసిన ఓ అధికారి, పాత్రికేయులు కూడా సహకరించారని గుర్తు చేశారు. తరువాత ఆ స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసి దేవాలయం బోర్డును కూడా నిర్మించడం జరిగిందని అన్నారు. తమకి ఎవరి మీద వ్యక్తిగత కక్షలు లేవని కేవలం దేవాలయ భూమిని కాపాడుకునేందుకే తమ తాపత్రయం అని అన్నారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లామని, పలువురు ఉన్నతాధికారులకు లేఖ ద్వారా సమాచారం అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ నగర్ కాలనీ హనుమాన్ వీధి మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ భద్రాద్రి సేవలు అభినందనీయం

*భద్రాచలం టౌన్ ప్రభాతావార్త :*



భద్రాచలం సబ్ ట్రెజరీ కార్యాలయం ప్రాంగణంలో గ్రీన్ భద్రాద్రి వారి ఆద్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భద్రాచలం సబ్ ట్రెజరీ శాఖ సహాయ అధికారి పి.విష్ణురావు, సబ్ ట్రెజరీ అధికారిణి టి.సుభద్ర మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూనాటినఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎటువంటి లాభాపేక్షలేకుండా నిరంతరం మొక్కలు నాటుతూ, వాటిని సంరక్షిస్తూ, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న గ్రీన్ భద్రాద్రి సంస్థ సేవలు అభినందనీయమని, భవిష్యత్తులో మరిన్ని పర్యావరణ హితమైన కార్యక్రమాలు చేపట్టాలని, తమ యొక్క సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత, కో ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, ట్రస్ట్ చైర్మన్ యేగి సూర్యనారాయణ, పాస్ట్ ప్రెసిడెంట్, కామిశెట్టి కృష్ణార్జునరావు, విద్యావేత్త తిప్పన సిద్ధులు, గంగాధర వీరయ్య, తాతా సుబ్రహ్మణ్య శర్మ, సబ్ ట్రెజరీ సిబ్బంది ఉష, శ్రీకాంత్, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు భూషణరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను అందజేసిన ఎమ్మెల్యే డా.తెల్లం



*దుమ్ముగూడెం ప్రభాతవార్త :*

దుమ్మగూడెం ఎంపీడీవో కార్యాలయం నందు దుమ్మగూడెం మండలంలో అన్ని గ్రామ పంచాయతీలు ఇందిరమ్మ ఇల్లు ఎస్టీ జాబితాలో మంజూరైన 408 కుటుంబాలకు ఇందిరమ్మ ఇంటి పట్టాలను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఎస్టీ జాబితాలో దుమ్మగూడెం మండలం నుంచి 408 కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు లంక శ్రీనివాసరావు (అబ్బులు), నాయకులు, మట్టా శివాజీ, పిలక వెంకటరమణ రెడ్డి, ముర్రం వీరభద్రం, కోర్స రాఘవ, మద్ది శ్రీను, కోడి చంటి, కొండాపల్లినరేంద్ర, తోట రమేష్, మోతూకూరిశ్రీకాంత్, పొడియం సుబ్బారావు, అర్జున్, శేఖర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారుడికి ఆర్థిక సహాయం

*చర్ల ప్రభాతవార్త :*

చర్ల మండలం లింగాపురంపాడు కు చెందిన షేక్ ముబీన్ ఖమ్మంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతూ గత 6 సంవత్సరాలుగా షాట్ పుట్ ట్రాక్, ఫీల్డ్ క్రీడలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి విభాగాల్లో 6 బంగారు పథకాలు, మరెన్నో ప్రశంశలు పొందాడు. ప్రస్తుతం, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేందుకు గానూ జాతీయ స్థాయి కాంపిటేషన్లో పాల్గొనాల్సి ఉండగా..కుటుంబ నేపథ్యం, ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండడంతో...,, వార్కి ఆర్థిక సహాయం అందించాలనే ఉద్దేశంతో మీకోసం మేమున్నాం టీం నుండి ఫండ్ రైజింగ్ పోస్టు పెట్టి సేకరించిన రూ.14,600లను షేక్ షాజహాన్ చేతుల మీదుగా శుక్రవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ.. షాట్ పుట్ క్రీడలో చర్ల మండల పేరును రాష్ట్ర స్థాయిలో నిలబెట్టే విధంగా ముబీన్ తన ప్రతిభను చాటాడని, ఇదే విధమైన స్ఫూర్తితో ఇంకా మరెన్నో జాతీయ పోటీల్లో పాల్గొనడమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా మెరుగైన ఫలితాలు సాధించి ప్రపంచ స్థాయికి ఎదగాలనే ఉద్దేశంతోనే ఈ ఆర్థిక వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. గతంలో పలుమార్లు విద్య, వైద్య సేవల్లో తనదైన దాతృత్వం చాటిన చర్ల పోలీస్ శాఖ ఇప్పుడు కూడా స్పందించి ఈ క్రీడాకారునికి కూడా సహకరించడం ఎంతో ఔన్నత్యంతో కూడుకున్నదని తెలిపారు. ఈ సందర్భంగా సర్కస్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆలం రాజు వర్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో దొడ్డ ప్రభుదాస్, గూనూరి రమణ, దొడ్డి సూరిబాబు, రామ్మోహన్, గాదెరాజు ప్రసాద్, సొల్లంగి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# క్రమశిక్షణతో కూడిన విద్య ఉన్నత అవకాశాలకు దోహదపడుతుంది

*బూర్గంపహాడ్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:*



క్రమశిక్షణతో కూడిన విద్య జీవితంలో ఉన్నత అవకాశాలకు దోహద పడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ చిన్యఅన్నారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం ఆయన అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య అనేది కేవలం పుస్తకాలు చదివి, పరీక్షలలో మార్కులు సాధించడం మాత్రమే కాదుఖ అది జ్ఞానం సంపాదించడం, క్రమశిక్షణ అలవర్చుకోవడం, విలువలు నేర్చుకోవడం, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడం, జీవితాన్ని సక్రమంగా నడిపించే శక్తిని పొందడం" అని పేర్కొన్నారు. విద్యలో ఉపాధ్యాయులు మార్గదర్శకులు, తల్లిదండ్రులు ప్రోత్సహకులు, విద్యార్థులు శ్రద్ధతో కృషి చేసే సాధకులు అని గుర్తు చేస్తారు. ఉదాహరణగా, ఒక రైతు పొలంలో విత్తనాలు వేసినట్లయితే విత్తనం ఉన్న సూర్య కాంతి లేకపోతే మొలకెత్తదు, నీరు లేకపోతే మొక్క పెరగదు, రైతు శ్రద్ధ లేకపోతే పంట రాదు అలాగే విద్యార్థి కృషి విత్తనం, ఉపాధ్యాయులు బోధన సూర్యకాంతి, తల్లిదండ్రుల సహకారం నీరు ఈ మూడు శక్తులు సమన్వయం తో పనిచేస్తే విద్యార్థికి సంపూర్ణ విద్యను అందించగలం అని తెలిపారు. సమావేశంను ఉద్దేశిస్తూ తెలుగు ఉపాధ్యాయులు నాగేశ్వరావు ప్రసంగిస్తూ విజయానికి క్రమశిక్షణ, అభ్యాసం, పునరుచ్చారణ, మంచి సహవాసం నిరంతర పాఠశాలకు హాజరు చాలా అవసరం. క్రమశిక్షణ విద్యార్థి సమయాన్ని వృధా చేయకుండా లక్ష్యాన్ని నిర్ణయించుకొని దాన్ని చేరుకుంటారు. తరగతులకు నిరంతరం హాజరు ఉండటంవల్ల విద్యార్థులు తరగతులు మిస్ కాకుండా, విద్యను పూర్తిగా గ్రహించవచ్చు. చదివిన విషయాన్ని పదేపదే అభ్యాసం చేస్తే అది మనసులో స్థిరమవుతుంది. అలాగే ప్రతిరోజు పునరవృత్త చేస్తే జ్ఞానం మర్చిపోకుండా నిలుస్తుంది అని తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు తరుపున వి. రామారావు తమ అభిప్రాయం తెలియజేస్తూ కళాశాల అమలు చేస్తున్న ఎఫ్ ఆర్ ఎస్ హాజర విధానం, సిసి కెమెరాలు కెమెరాలు, నీట్, జేఈఈ మెయిన్స్, క్లాత్ ఆన్లైన్ పరీక్ష ల విధానము పట్ల కళాశాలలో ఉన్న సానుకూల వాతావరణం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో అధ్యాపక బృందం, అధ్యాపకే తర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# పాదయాత్రను జయప్రదం చేయండి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు



*దుమ్ముగూడెం ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలం రామారావు పేట గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మాజీ సర్పంచ్ సోయం పార్వతి అధ్యక్షతన జరిగిన సమావేశంకి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భద్రాచలం నుండి వెంకటాపురం వరకు ఇసుక లారీల వల్ల పాడైన ప్రధాన రహదారి కి నిధులు కేటాయించాలని, 29న జరిగే మహా పాదయాత్రను జయప్రదం చేయండని, ఈ పాదయాత్ర దుమ్ముగూడెం మండలంలో ములకపాడు సెంటర్ నుండి ఉదయం 7 గంటలకు ప్రారంభం అవుతుందని, భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు జరిగే మహా పాదయాత్రనకు పార్టీలకు అతీతంగా వందలాది మంది ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రధాన రహదారి కి నిధులు కేటాయించే వరకు ఇసుక లారీలు తిరగకుండా ఆ పాలని, ఇప్పటివరకు రోడ్డు ప్రమాదంలో అనేకమంది మరణిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోవట్లేదని అన్నారు. ఇప్పటికే అనేకసార్లు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాస్తారోకోలు గుంతలు పడిన చోట నాట్లు వేసి నిరసన కార్యక్రమాలు తెలపడం జరిగిందని, అయినా ప్రభుత్వం స్థానిక ప్రజా ప్రతినిధులు ఎంపీ ఎమ్మెల్యేలు కూడా పట్టించుకోవట్లేదని అందుకనే ఈ మహా పాదయాత్రకు పూనుకోవడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొడాలి లోకేష్ బాబు, మండల కమిటీ సభ్యులు సోడే రాంబాబు, శాఖ కార్యదర్శిలు వర్స చిన్నరావు, సోడి శ్రీనివాస్ రావు, వర్స వీరస్వామి, బొజ్జి, గోపాలరావు, సోడి వీరస్వామి, సీతారాములు, సర్వేశ్వరరావు, ధర్మరాజు, మంగమ్మ, జానకమ్మ, ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ప్రిన్సిపాల్ సిహెచ్ కృష్ణవేణి గఆధ్వర్యంలో పేరెంట్-టీచర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 90 మంది తల్లిదండ్రులు, 120 మంది విద్యార్థులు, గ్రామ పెద్దలు, ఆదర్శ కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సేవకులు హాజరయ్యారు. సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల హాజరు పర్యవేక్షణ కోసం ఎఫ్ ఆర్ ఎస్ (ఫేస్ రికగ్నిషన్ సిస్టం) హాజరు విధానం అమలు చేస్తున్నామని తెలిపారు. కళాశాల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, విద్యార్థుల భద్రత కోసం సీసీ కెమెరా పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు ఉచితంగా నీట్, ఎంసెట్, ఐఐటీ వంటి పోటీ పరీక్షలకు ఆన్‌లైన్ కోచింగ్ అందిస్తున్నామని వివరించారు. తల్లిదండ్రులు ఈ అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు. మధ్యాహ్నం తెలంగాణ సాంప్రదాయ పండుగ బతుకమ్మ ఉత్సవాలు ఎన్ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు బతుకమ్మలను అందంగా అలంకరించి వేదికపై ప్రతిష్టించారు. ఆపై బతుకమ్మ చుట్టూ వలయం వేసి సాంప్రదాయ గీతాలు పాడుతూ సందడి చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు పాటుపడాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

కొత్తగూడెం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త: భూమి కోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఉద్యమించారని చెప్పారు. ఇలాంటి మహనీయుల చరిత్రను భావితరాలకు అందించి వారి ఆశయాలకు అనుగుణంగా అందరు సమిష్టిగా పని చేయాలని అన్నారు.194044 మధ్య కాలంలో విస్నూర్‌లో దేశ్‌ముఖ్, రజాకార్ల ఆరాచకాలపై ఎదురు తిరిగి పోరాట యోధురాలు ఐలమ్మ అని, తెలంగాణ రైతాంగ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి మహిళల్లో స్ఫూర్తిని నింపిన వీర వనిత అని కొనియాడారు. చాకలి ఐలమ్మ




చేసిన పోరాటాలను గుర్తుచేస్తూ వారి ఆశయాలను మనం పూర్తిగా సాధించేందుకు కృషి చేయాలని, తద్వారా సమాజాభివృద్ధికి తోడ్పడినట్లు అవుతుందని అన్నారు. వారి పోరాటాలు, ఆశయాలు అందరికి తెలియాలని రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.విజయలక్ష్మీ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి, జిల్లా అధికారులు మరియు బి.సి.సంఘ నాయకులు నేరెళ్ళ రమేష్, అజిత్ కుమార్, సర్వేశ్, కె.వసంత రావు, బి.శ్రీనివాస్, ఆర్.వెంకటయ్య, ఎం.బిక్షం, బి.జయమ్మ, కొదుమూరి సత్యనారాయణ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:



జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఇతర పోలీస్ అధికారులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయని,భూమి కోసం,భుక్తి కోసం వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ గారు ప్రదర్శించిన తెగువ,పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని,ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని పేర్కొన్నారు.ఇలాంటి పోరాట యోధుల ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,ఆర్ఐలు సుధాకర్, నరసింహారావు, రవి, లాల్ బాబు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్

**- జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త: డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ ఆదేశానుసారం జిల్లాలో ఉన్నటువంటి 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఇట్టి మీటింగ్లో విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు విడుదలైన నిధులు ఆన్లైన్ క్లాసులు వంటి వాటి గురించి వివరంగా తెలియజేయడం జరిగింది ఈ యొక్క మీటింగ్ కి విద్యార్థులకు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా



ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి హెచ్ వెంకటేశ్వరరావు, జిల్లా కేంద్రమైన ప్రభుత్వ జూనియర్ కళాశాల కొత్తగూడెం మీటింగ్ ను సందర్శించి విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థులకు జూనియర్ కళాశాలలో చేస్తున్నటువంటి కృషిని వారు విద్యార్థులు తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి 14 కళాశాలల మీటింగ్లకు విశేషమైన స్పందన రావడం జరిగింది.

## జిఎం కార్యాలయంలో బతుకమ్మ సంబురాలు

రుద్రంపూర్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:



కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయంలో శుక్రవారంన బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ్మనికి ముఖ్య అతిధిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఏం.షాలెం రాజు, విశిష్ట అతిథిగా సేవా అధ్యక్షురాలు జి. మధురవాణి విచ్చేశారు. ముందుగా పూజా కార్యక్రమాలు నిర్వహించి వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి సంబురాలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ... బతుకమ్మ పండుగలో బతుకమ్మలను వివిధ రకాల పూలతో పేర్చినట్లుగా సింగరేణి సంస్థ కూడా ఒక కుటుంబంగా కలిసి ఉంటుందని తెలియజేశారు. జిఎం కార్యాలయ, ఇతర కార్యాలయ ఉద్యోగినులు మరియు సేవా సభ్యులు లేడీస్ క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ పాటలపై నృత్యాలు చేస్తూ సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మజా కోటిరెడ్డి, లేడీస్ క్లబ్ సభ్యులు పద్మావతి సూర్యనారాయణ రాజు, సేవా సెక్రటరీ వై అనిత, మరియు జిఎం కార్యాలయం మహిళా ఉద్యోగినులు, రెస్క్యూ స్టేషన్ లో నివాసముంటున్న ఉద్యోగుల మహిళా కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ జయంతి..

**- చాకలి ఐలమ్మకు ఘన నివాళి...**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య ఆదేశానుసారం, భారత దేశ మాజీ ప్రధానమంత్రి, విశిష్ట ఆర్థికవేత్త, సంస్కారవంతుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ జయంతి, ప్రజా పోరాటయోధురాలు, అణగారిన వర్గాల హక్కుల కోసం తన జీవితాన్ని అర్పించిన చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళి కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి ఆర్థిక సంస్కరణల రూపకర్తగా, దూరదృష్టి కలిగిన ఆర్థికవేత్తగా, శాంతస్వభావి నాయకుడిగా గుర్తింపు పొందారని, ఆయన నాయకత్వంలో భారత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రత్యేక స్థానం సంపాదించిందని అన్నారు. చాకలి ఐలమ్మ గారు తెలంగాణలో భూస్వామ్య వ్యతిరేక పోరాటానికి ప్రతీకగా నిలిచారని, అణగారిన వర్గాల కోసం ఆమె చేసిన త్యాగం నేటికీ ప్రతి తరానికి స్ఫూర్తిదాయకమని, ఇలాంటి మహానుభావుల జీవితం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ స్ఫూర్తిగా తీసుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో



కొత్తగూడెం కన్వీనర్ జేబీ శౌరి, జిల్లా ఓబిసి సెల్ చైర్మన్ అల్లాడి నరసింహారావు, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు గౌస్ ఉద్దీన్, జిల్లా ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు అజ్మీర సురేష్, మాజీ కౌన్సిలర్ తంగేళ్ల లక్ష్మణ్, మాజీ సర్పంచ్ ఈశ్వర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిస్సార్, మోరే రమేష్, సైమన్, గాండ్ల సురేష్, కుప్పరవు నరసింహారావు, చుంచుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు అశోక్, మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.డి. కాజా, మైనార్టీ టౌన్ వర్కింగ్ ప్రసిడెంట్ ఎం.డి. దావూద్, జిల్లా ఓబీసీ నాయకులు అన్నారపు రవికుమార్, యువజన నాయకులు నయీమ్, కొత్తగూడెం పట్టణ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఉర్సు శివ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ పార్టీ నాయకులు మహానుభావుల జ్ఞాపకాలను స్మరించుకొని, వారి చూపిన దారిలో ముందుకు సాగాలని ప్రతిజ్ఞ చేశారు.

## నూతన మద్యం షాపులకు టెండర్లు ఆహ్వానం..

**- జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ఎస్ జానయ్య**

కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా ఉన్న 88 మద్యం షాపులకు టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ఎస్ జానయ్య తెలిపారు. శుక్రవారం కొత్తగూడెం జిల్లా ఎక్సైజ్ శాఖ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా ఉన్న 88 మద్యం షాపులకు సెప్టెంబర్ 26 నుండి అక్టోబర్ 18 తేదీ సాయంత్రం 5 గంటల వరకు టెండర్ అప్లికేషన్లు స్వీకరించినట్లుగా తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 88 మద్యం దుకాణాలలో ఎస్టీ కులాలకు, 44 ఎస్సీ కులాలకు7, గౌడ కులస్తులకు 6, ఓపెన్ క్యాటగిరిలో 31 షాపులను నిర్ణయించినట్లుగా తెలిపారు. టెండర్ ఫీజు 3 లక్షల రూపాయలు జిల్లా



ఎక్సైజ్ శాఖ అధికారి పేరు మీద గాని తెలంగాణ ఎక్సైజ్ శాఖ కమిషనర్ పేరు మీద గాని డిడి రూపంలో సమర్పించాలని తెలిపారు . అక్టోబర్ 23 ఉదయం 11 గంటలకు కొత్తగూడెంలో గల కొత్తగూడెం క్లబ్ నందు వచ్చిన అప్లికేషన్ల నుండి డ్రా పద్ధతిలో యజమానులను ఎంపిక చేయనున్నట్లుగా తెలిపారు. గత సంవత్సరం పాల్వంచ పెద్దమ్మ గుడి వైన్ షాప్ కు అత్యధికంగా124 అప్లికేషన్లు రాగా ఇల్లందు పట్టణంలో అత్యల్పంగా 28 అప్లికేషన్ వచ్చాయని తెలిపారు. మొత్తం మీద గత సంవత్సరం 5000 పైచిలుకు అప్లికేషన్లు వచ్చాయని ఈ సంవత్సరం మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు.

## మానవ జీవిత మర్మాన్ని వివరిస్తుంది మరణం

**- జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్**

**రుద్రంపూర్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** పుట్టింది గిట్టడానికే. ఇది జీవిత సత్యం. ఈ సత్యాన్ని గ్రహించి మనిషి సదా మంచి పనులు చేస్తూ జీవనం సాగించాలని అని జమాతే ఇస్లామి హింద్ జాతీయ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. పవిత్ర శుక్రవారం సందర్భంగా చుంచుపల్లి మండలం రుద్రం పూర్ గ్రామ పంచాయతీ లోని మస్జిద్ ఏ ఖుబా లో ప్రత్యేక నమాజ్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మన ఈ జీవితం శాశ్వతం కాదని ఏదో ఒక రోజు ఈ మరణించి మట్టిలో కలిసి పోవాల్సిందే అని అందరికీ తెలిసిన



జీవిత సత్యం అని అన్నారు. మన జీవనం మనం మరణించాక కూడా నలుగురికి ఆదర్శం కావాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మోలానా ముజ్జర్, షబ్బీర్, షమీం, సోను బాయ్, మదార్, తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా గుడి సెంటర్... ప్రమాదకరంగా రోడ్డు గుంటలు




జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26 : మండల కేంద్రంలోని సాయిబాబా గుడి సెంటర్ వద్ద తల్లాడ, కొత్తగూడెం ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంటలు ప్రమాదకరంగా మారాయి. ఈ ప్రధాన రహదారిపై రాత్రింబవళ్ళు వాహనాలు రద్దీగా తిరుగుతుంటాయి. ప్రధాన రహదారి జంక్షన్ వద్ద నుంచి మరోవైపు ఉన్న రోడ్డు మార్గం ద్వారా మండల ప్రభుత్వ కార్యాలయాలు, సూరారం గ్రామం వైపు ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ రహదారిపై కూడా వాహనాలపై ప్రజలు అన్నివేళలా ప్రయాణాలు చేస్తుంటారు. సరిగ్గా కూడలి వద్ద భారీ వర్షాల కారణంగా లోతైన గుంట ఏర్పడింది. వేగంగా వచ్చే వాహనాల డ్రైవర్లు ఈ గుంటను గుర్తించే సమయంలోనే వాహనాలు ఒక్కోసారి అదుపుతప్పుతున్నాయి. ప్రతి రోజు వర్షాలు కురుస్తుండటంతో గుంట నిండా నీళ్ల చేరి ఉండటం కూడా వాహనాల ప్రమాదానికి మరో కారణంగా మారింది. ప్రధాన రహదారిపై దూర ప్రాంతాలకు అతివేగంగా వాహనాలు వెళుతుండడంతో పాటు, మరో మార్గం గుండా మట్టి, కంకర లోడుతో ఉన్న టిప్పర్లు, లారీలు, ట్రాక్టర్లు వంటి భారీ వాహనాలు తిరుగుతుండటంతో ఈ సెంటర్లో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయపడుతున్నారు. రహదారులు మరియు భవనాల శాఖ ఇంజనీర్లు ప్రధాన రహదారిపై ప్రమాదకరంగా మారిన గుంటల వద్ద తక్షణమే రోడ్డు మరమ్మత్తులు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




## జ్యోతిరావు పూలే స్ఫూర్తితో కుల నిర్మాణ మునకు కృషి చేద్దాం

**- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ**

ఆళ్లపల్లి 26 సెప్టెంబర్ ప్రభాతవార్త:



జ్యోతిరావు పులేస్ఫూర్తితో కుల నిర్మూలనకు కృషి చేద్దామని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కొమరం సత్యనారాయణ సహాయకార్యదర్శి కందగట్ల సురేందర్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే 1973 సెప్టెంబర్ 24 వ తారీఖున సత్యశోధక సమాజ్ సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందని దానిలోభాగంగానే కుల నిర్మాణాలలో భాగంగా అంటారని తను పోవాలని దేశంలో ఉ కుల నిర్మూలన నశించిపోవాలని ఆ రోజులలోనే పోరాడారని అన్నారు మన దేశం ఎంతో అభివృద్ధి అయినదని కానీ అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శని లాగా నేటికీ కుల భావనలు కొనసాగుతున్నాయని కుల అలిపివేతతో పాటు దోపిడి పీడను వివక్షను నేటి పాలకులు అంటే బీజేపీ ప్రభుత్వం కులాల పేరుతో మోడీ ప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు. కులాలను మతాలను ప్రోత్సహించి అధికారాన్ని కాపాడుకుంటుందని నిజమైన ప్రజా సమస్యలను పరిష్కరించలేకపోతున్నారని విమర్శించారు. ప్రజలు జ్యోతిరావు పూలే ను పూర్తిగా తీసుకొని కుల నిర్మూలనకు మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు యనగంటి భూషణం ప్రగతిశీల ప్రజాస్వామ్య ప్రదాన కార్యదర్శి సాంబ తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మతల్లి ఆలయంలో దుర్గాదేవి దీక్షాదారుల పూజలు



జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26: విజయదశమి పర్వదినం సందర్భంగా శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవ పూజా కార్యక్రమాలను భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఇందులో భాగంగానే జూలూరుపాడు గ్రామానికి చెందిన భక్తులు కనక దుర్గాదేవి అమ్మవారి వ్రత దీక్షాధారణ చేపట్టారు. శుక్రవారం జూలూరుపాడు కోట మైసమ్మ తల్లి ఆలయంలో దీక్షాదారులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి, నైవేద్యాలు సమర్పించారు. ఆలయ పూజారి నేరెళ్లకుంట శ్రీనివాస్ ప్రత్యేక అర్చనలు చేశారు. ఈ కార్యక్రమంలో దీక్షాదారులు పెంటికల వీరబాబు,సాయిన్ని కృష్ణార్జునరావు, పెంటికల నరేష్, నర్వనేని కృష్ణ, బానోతు వసంత్, మహిళా భక్తులు పలువురు పాల్గొన్నారు.

## గౌతంపుర్ లో మెడికల్ క్యాంప్...

రుద్రంపూర్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:



కొత్తగూడెం ఏరియాలోని వెంకటేష్ ఖని కోల్ మైన్ పర్యావరణ అనుమతులలో బాగంగా గౌతంపూర్ గ్రామము లో శుక్రవారం ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. సింగరేణి మెడికల్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం షాలెం రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం ఏరియా పరిధిలోని వెంకటేష్ ఖని కోల్ మైన్ పర్యావరణ అనుమతులలో బాగంగా గౌతంపూర్ గ్రామ పరిసర ప్రాంత ప్రజలకు గౌతంపూర్ పంచాయతీ కార్యాలయం లో చెక్కెర వ్యాది, బిపి, గుండెకు సంబంధించినవి మరియు ఊబకాయమునకు కాలానుగుణ వ్యాధులకు సంభంధించిన అవగాహన సదస్సు ను కల్పించి, వివిద ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి వెంకటేష్ ఖని కోల్ మైన్ సంక్షేమ అధికారి ఎండి.ఖలీల్ అహ్మద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏఐటియూసి యూనియన్ ఈ. కోటేశ్వరరావు, ఫిట్ సెక్రటరీ ఐఎన్టియూసి యూనియన్ గోపు కుమార్, గౌతంపూర్ గ్రామ సెక్రెటరి షర్మిళ మరియు గ్రామస్తులు, మెడికల్ సిబ్బంధి పాల్గొన్నారు.

## పత్తి మొక్కలను పీకేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు చేపట్టాలి

**- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ**

ఆళ్లపల్లి 26 సెప్టెంబర్ ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండల కేంద్రంలో రాయిపాడు గ్రామంలో ఊకే నాగేశ్వరరావు చంద్రకళ అనే రైతులది ఎకరం పైన పత్తి మొక్కలను ఫారెస్ట్ అధికారు లు పీకేయడంతో వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి పూనెం రంగన్న డివిజన్ నాయకులు బత్తిని సత్యం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగేశ్వరరావు చంద్రకళ దంపతులకు ఉన్న పారెస్ట్ లో పోడు భూమి టేకులపల్లి రేంజ్ ముర్రెపాడు బీట్ పరిధిలో మూడు ఎకరాల పైనే ఉన్నదని ఆ పోడు భూమి లో గత 25 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్నారని ఈ ఏడాది పత్తి చేను వేయగ పంట చేతికి వచ్చే సమయం లో ఈ మాయదారి ఫారెస్ట్ అధికారులు బుధవారం రాత్రికి రాత్రే రైతన్న పత్తి మొక్కలను పీకేవేయడం అనాగరిక చర్యని వారిపై మండిపడ్డారు. తక్షణమే ఫారెస్ట్ అధికారుల పై చర్యలు తీసుకోవాలని పంట నష్టపోయిన రైతన్నకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వ అధికారులు కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆటికం శేఖర్ సుభద్ర రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## కష్టానికి మారు పేరు సత్తార్

**- బొకేలు చేయడంలో దిట్ట**

**- నమ్మకానికి మారు పేరుగా ఒకే వ్యక్తి దగ్గర ముప్పై ఏళ్ళుగా పని చేస్తున్న సత్తార్**

కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం యం.జి రోడ్డు నందు గల పూల షాప్ లో ముప్పై సంవత్సరాల గా ఒక వర్కర్ గా పని చేసుకుంటూ తన యొక్క ఔతన్యాన్ని చాటుకుంటూ అందరిచేత ఔరా అనిపించుకుంటూ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న వ్యక్తి సత్తార్ బొకేలు చేయడంలో దిట్ట పూల దండలు వేయడంలో అపార అనుభవం ఓనర్ వద్ద మంచి ప్రశంసలు పొందుతూ తన కష్టాన్ని నమ్ముకుని నమ్మకానికి మారుపేరుగా ఉంటూ తన కుటుంబానికి అండగా ఉంటూ అందరిచేత ప్రశంసలు పొందుతున్న సత్తార్..



## కరివారిగూడెం గ్రామంలో పారిశుధ్య చర్యలు చేపట్టాలి



జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26 : మండల పరిధిలోని కరివారిగూడెం గ్రామంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్, మండల కార్యదర్శి నరేష్, కరివారిగూడెం గ్రామశాఖ సభ్యులతో కలిసి శుక్రవారం పర్యటించారు. సిపిఎం పార్టీ బృందానికి గ్రామస్తులు అనేక సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా కొండపల్లి శ్రీధర్ మాట్లాడుతూ ఈ ఏడాది సీజన్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో జనావాసాల మధ్య రోడ్లన్నీ బురదమయంగా మారాయని అన్నారు. పారిశుద్ధ్యలోపం తలెత్తినా అధికారులు కనీస చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు. తక్షణమే గ్రామపంచాయతీ అధికారులు స్పందించి గ్రామంలో పారిశుద్ధ్య పనులు ప్రారంభించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు దారావత్ రమేష్, ధారావత్ వేణు, ధారావత్ కృష్ణ, నరసరావు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగుల 34 లాభాల వాటా సోమవారం రోజు న ఉద్యోగుల బ్యాంకు ఖాతాలలో జమ...

**- వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్**



రుద్రంపూర్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26: సింగరేణి కార్మికుల లాభాల వాటా 34 తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, కోల్ బెల్ట్ ఏరియా మంత్రులు ఎమ్మెల్యేలు, ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్, నాయకులు కలిసి యాజమాన్యంతో మాట్లాడ జరిగింది .ఈ నెల 29/09/2025 సోమవారం రోజున కార్మికుల ఖాతాలో వేయనున్నారని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఒక ప్రకటన తెలిపారు.

## మెగా టీచర్స్ ప్రోగ్రాం విజయవంతం..

బోనకల్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నాడు తల్లిదండ్రులు అధ్యాపకులు సమావేశం జరిగింది .రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో జరిగిన ఈ మెగా సమావేశాన్ని బోనకల్ మండలంలో అత్యధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు హాజరై విజయవంతం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ నళిని శ్రీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బోనకల్ మండల ఎస్సై శ్రీ పొదిలి వెంకన్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతి ఏపిపిసి చైర్మన్ శ్రీమతి యార్లగడ్డ శాంతమ్మ విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ నళిని శ్రీ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క విద్యారంగానికి ఇస్తున్న ప్రాముఖ్యతను ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు వారు అందిస్తున్న సదుపాయాలను, తల్లిదండ్రులకు వివరించారు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న తోడ్పాటుతో ఇంటర్ బోర్డు డైరెక్టర్ శ్రీ కృష్ణ ఆదిత్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మౌలిక సదుపాయాలకు రిపేర్లకు అందించిన నిధులు గురించి, తరగతి గదులలో సీసీ కెమెరాలను అమర్చడం దానిని పర్యవేక్షించడం కొరకు ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ గురించి తద్వారా కళాశాలలో జరుగుతున్న కార్యక్రమాలను నిరంతర పర్యవేక్షణ ద్వారా మెరుగుపరచవచ్చని తెలిపారు అదే విధంగా ఇంటర్ విద్యార్థులకు సిబ్బందికి అమలులోకి తెచ్చిన ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరు నమోదు చేయడం వలన హాజరు శాతం పెరిగిందని పీడబ్ల్యూ /ఖాన్ అకాడమి లతో దచేసుకున్న ఒప్పందం ద్వారా విద్యార్థులకు ఐఐటి జేఈఈ/ ఎప్ సెట్ /నీట్ తదితర పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ మరియు ఇంటర్ బోర్డు అందిస్తున్న ఈ సౌకర్యాలను తల్లిదండ్రులు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ విధమైన పేరెంట్ టీచర్ మీటింగ్స్ ద్వారా తల్లిదండ్రుల భాగస్వామ్యం పిల్లల విద్యలో మెరుగుపడుతుంది అని అన్నారు. బోనకల్ మండల ఎస్సై శ్రీ పొదిల వెంకన్న మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుకు దూరం చేయొద్దని వారి ప్రవర్తనను



గమనించమని చక్కగా చదువుకోవడానికి అవసరమైన పరిస్థితులను తల్లిదండ్రులు ఇంటి వద్ద కల్పించాలని సూచించారు ప్రమాదం తెచ్చుకోవద్దన్నారు రాష్ట్ర ప్రభుత్వం కళాశాల సిబ్బంది విద్యార్థులకు కోసం శ్రమిస్తున్నారు తల్లిదండ్రులు వారికి సహకారం అందించి తోడ్పడాలని సూచించారు ప్రతిరోజు కొంత సమయం తమ పిల్లల కోసం కేటాయించాలని కోరారు. బోనకల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచాలని వారికి ఒత్తిడి ఎదురైతే సంప్రదించాల్సిన టెలిమానస్ నెంబర్ గురించి అవగాహన కల్పించారు. ఆరోగ్యపరంగా పిల్లలకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఏఏ పీసీ చైర్మన్ శ్రీమతి యార్లగడ్డ శాంతమ్మ మాట్లాడుతూ తను ఈ కళాశాల పూర్వ విద్యార్థిని, అని తల్లిదండ్రులు తరచుగా కళాశాలకు వచ్చి తమ పిల్లల పురోగతిని తెలుసుకోవాలని అన్నారు .మన బోనకల్ కళాశాలకు ఏ ప్రైవేట్ కళాశాలకు తీసిపోని విధంగా మేటి ర్యాంకులు వచ్చాయని .అడ్మిషన్స్ పెంచడం ద్వారా కళాశాల బలోపేతం అవుతుందని తల్లిదండ్రులకు వివరించారు ఈ కళాశాలలో చదివిన అనేక మంది ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది ప్రసంగిస్తూ తల్లిదండ్రులు తమ పిల్లలను కళాశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేటట్లు చూడాలని సాయంత్ర సమయంలో ఏ విధంగా వారితో మాట్లాడాలో వారు చదువును ఏ విధంగా గమనించాలో సూచనలు చేశారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలు మొదటి సంవత్సరంలో ఎలా ఉన్నారు తర్వాత ప్రిన్సిపల్ , అధ్యాపకులు సూచనల ద్వారా మంచి మార్కులు మరియు విద్యార్థులకు ప్రవర్తనలో మార్పులు తీసుకొచ్చారని మరియు వాట్సాప్ గ్రూపుల ద్వారా పిల్లలకు ఎలాంటి హోంవర్కు ఇస్తున్నారు తల్లిదండ్రులకు తెలిసే విధంగా చేయమని సలహాలు సూచనలు ఇచ్చారు. పిల్లల పట్ల కళాశాల ప్రిన్సిపాల్ ,అధ్యాపకులు పడుతున్న శ్రమను, శ్రద్ధను తల్లిదండ్రులు కొనియాడారు. పెద్ద ఎత్తున హాజరయ్యి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తల్లిదండ్రులకు కళాశాల ప్రిన్సిపల్ మరియు సిబ్బంది ధన్యవాదాలు తెలియజేశారు. జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కళాశాలలో చిట్యాల ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా కళాశాలలో బతకమ్మ సంబరాలను ఆటపాటలతో కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతిరావు, అధ్యాపకులు ఎ.రాజేంద్ర కుమార్ , పి.లక్ష్మీకాంతం, డి. పద్మావతి, వి. రామకృష్ణ, యం. రమేష్, యస్. రాజేంద్ర, జి. ప్రియ కుమార్ రెడ్డ, ఏ యూఎం కృష్ణ, కె. శాంతి ప్రియ, యు డి సీ మదర్, జస్వంత్, బుజ్జమ్మ, అరుణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## ఉత్సాహంగా బతుకమ్మ ఆడిన మల్లు లక్ష్మీ, సరళ, పద్మ

**- ఎర్రజెండా ఎర్రజెండా పాటకు ఉర్రూతలూగిన మహిళలు**

బోనకల్, ప్రభాతవార్త :



ఐద్వా డివిజన్ మహాసభలో ముగిసిన అనంతరం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఉత్సాహపూరితంగా ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మెరుగు రమణ బండి పద్మ ఆధ్వర్యంలో మహిళలు బతుకమ్మలు ఆడారు. ఈ బతుకమ్మ పండుగలో మహిళలు ఎంతో ఉత్సాహం పూరితంగా డాన్స్ చేస్తూ తమ ఆనందాన్ని పంచుకున్నారు. బతుకమ్మ పాటలకు అనుగుణంగా మహిళలు డాన్స్ చేస్తూ ఉత్సాహపరిచారు. అయితే ఎర్రజెండా ఎర్రజెండా పాటకు మహిళల్లో మరింత రెచ్చిపోయి డాన్స్ చేయటం ఉత్సాహాన్ని నింపింది. మహిళలు ఎర్ర జడా, ఐద్వా జెండాలు చేతబూని డాన్స్ చేయటం విశేషం. వారితోపాటు మల్లీ లక్ష్మీ కూడా ఎర్రజెండా ఎర్రజెండా పాటకు డ్యాన్స్ వేశారు. ఒక్కసారిగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బతుకమ్మ పండుగ వాతావరణం నెలకొన్నది. ఈ బతుకమ్మ పండుగలో మహిళలతోపాటు పురుషులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐద్వా మధిర డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులుగా... జొన్నలగడ్డ సునీత, ప్రభావతి

బోనకల్, ప్రభాతవార్త :

ఐద్వా మధిర డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షురాలుగా బోనకల్ మండల పరిధిలోనే గోవిందపురం ఎల్ గ్రామానికి చెందిన జొన్నలగడ్డ సునీతను, ప్రధానకార్యదర్శిగా ముదిగొండ



మండల పరిధిలోని గోగినేపల్లి గ్రామానికి చెందిన పయ్యావుల ప్రభావతి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కోలేటి అరుణ, గౌర్రాజు ధనలక్ష్మి, సహాయ కార్యదర్శిగా లోయ అనిత, మారబత్తిని నాగరాణి, మండవ ఫణీంద్ర కుమారి, కోశాధికారిగా మందడపు పద్మ ఎన్నికయ్యారు. మరో పదహారు మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## భార్య సూత్రధారిగా భర్తను కడతేర్చిన వైనం

**- కేసు దర్యాప్తులో వెలుగు చూసిన మిస్టరీ**

**- జిలుగుమాడు హత్య కేసులో నలుగురు నిందితుల అరెస్టు**

**- వివరాలు వెల్లడించిన టౌన్ ఎస్ఐ దోమల రమేష్**

మధిర సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :

ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన పై లోతైన విచారణతో మిస్టరీని ఛేదించి నలుగురు నిందితులను మధిర పట్టణ పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకొని కోర్టుకు హాజరు పరిచారు. మృతుడు అతని భార్య మధ్య ఉన్న విభేదాలతో భార్య సూత్రధారిగా భర్తను కడ తేర్చిన ఈ సంఘటనకు సంబంధించి పట్టణ సీఐ దోమల రమేష్ వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. సెప్టెంబర్ 8 న రాత్రి మధిర మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు గ్రామానికి చెందిన దివ్యాంగుడు బాలసాని మురళి (35) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. భవన నిర్మాణ కార్మికునిగా తన తండ్రితో పాటు రోజు పనులకు వెళ్లి వచ్చే ఇతను సంఘటన జరిగిన రోజు కూడా ఖమ్మం చేసి తిరిగి ఇంటికి వచ్చి తండ్రితో పాటు భోజనం చేసి నిద్రపోయాడు. తెల్లవారి చూసేసరికి మృతి చెంది ఉండటంతో పాటు అతని శరీరంపై గాయాలు ఉండడం గుర్తించిన తల్లిదండ్రులు కొడుకు మృతి పై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేసిన పట్టణ సీఐ


ఫైల్ ఫోటో

దోమల రమేష్ కేసు పై అనుమానం చేస్తూ మిస్టరీ గా దర్యాప్తు కొనసాగించారు. ఈ క్రమంలో అతనికి భార్య కు మధ్య కొంతకాలంగా మనస్పర్ధలు చోటుచేసుకున్నాయని, ఈ క్రమంలో ఆమె కుటుంబ సభ్యులు ఇతను పై దాడి చేసి గాయపరిచారు అన్న అంశాలను పరిగణలోకి తీసుకొని పలుకోనాల్లో విచారణ చేపట్టారు. ఈ క్రమంలో మృతుని భార్య బాలసాని మాధవి అలియాస్ ముత్తమ్మ ను విచారించగా, కేసు మిస్టరీ వీడినట్లు సిఐ వెల్లడించారు. భార్య మాధవి తో పాటు దుగ్గిరాల కార్తీక్, బొజ్జ గాని వెంకటేశ్వర్లు అలియాస్ పొట్టోడు , మానుపుడి గోపాల్ రావు అలియాస్ రాజు అలియాస్ మేడ గోపి అలియాస్ మేడా గోపాలరావు దోషులుగా చేరడంతో వారిని అదుపులోకి తీసుకొని శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు సిఐ తెలిపారు.ఈ కేసు దర్యాప్తులో మధిర టౌన్ ఎస్సై లు కిషోర్, చంద్రశేఖర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నట్లు సీఐ తెలిపారు.

## మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలి

**- తెలంగాణలో పెద్ద పండుగ బతుకమ్మ సంబరాలు**

**- మాజీ జెడ్పిటిసి బానోతు కొండ**



బోనకల్, ప్రభాతవార్త :

తెలంగాణలో పెద్ద పండుగలలో బతుకమ్మ పండుగ ఒకటని, దసరా పండుగ సందర్భంగా దుర్గామాత అమ్మవారి నవరాత్రుల్లో భాగంగా బతుకమ్మ సంబరాలు కూడా జరుపుకోవడం తెలంగాణ రాష్ట్రంలో ఆనవాయితీగా నడుస్తుందని, ఈ నవరాత్రి ఉత్సవాలను బతుకమ్మ సంబరాలను ప్రతి ఒక్కళ్ళు భక్తిశ్రద్ధలతో పూజించుకోవాలని బోనకల్ మండల మాజీ జడ్పిటిసి బానోతు కొండ అన్నారు. ఆయన ముందుగా... దుర్గామాత అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ వారితో నవరాత్రి కార్యక్రమాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో బోనకల్ ఎస్టీ కాలనీ ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సమరయోధురాలు దమ్మాలపాటి రోషమ్మ మృతి

**మధిర సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :** దెందుకూరు గ్రామ మాజీ సర్పంచ్



స్వాతంత్ర సమరయోధులు స్వర్గీయ దమ్మాలపాటి దేశపతి రావు సతీమణి సమరయోధురాలు దమ్మలపాటి రోశమ్మ (90) శుక్రవారం దెందుకూరులో మృతి చెందారు. ఈమె పార్థీవదేహాన్ని సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పిటిసి సూరం శెట్టి నాగభూషణం తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు సందర్శించి నివాళులర్పించారు.

# పండుగొచ్చింది... పైసలియ్యిరి...

- మల్టీ పర్పస్...మల్టీ ప్రాబ్లమ్స్
- పండుగపూటా పస్తులేనా..
- జీతాలు రాక వెతలు పడుతున్న ఉద్యోగులు
- అప్పుల కుప్పలు వారి జీవితాలు
- సమ్మెకు దిగే యోచనలో కార్మికులు

**అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26:**

గ్రామ పంచాయతీ లలో పనిచేసే మల్టీ పర్పస్ ఉద్యోగులకు జీతాలు రాక ఈ నెల తో నాలుగు నెలలు పూర్తవుతుంది.దసరా పండుగ వచ్చింది,మా జీతాలు ఇస్తే పండుగ చేసుకుంటామని లేకపోతే మాకు పస్తులేనని పంచాయితీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామాల్లో మల్టిపర్పస్ ఉద్యోగులు వీధులను శుభ్రపరచడం,చెత్తను ట్రాక్టర్ ద్వారా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించి గ్రామాన్ని శుభ్రపరచడం,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ చల్లటం,డ్రైనేజీలలో పూడిక తీయటం,ఇంటింటికి త్రాగునీరు అందించటం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు.ఇన్ని కార్యక్రమాలు చేస్తూ ప్రభుత్వంవారు నిర్వహించే సర్వేలలో, ఇంటిపన్నులు వసూలు చేయటం.ప్రభుత్వ కార్యక్రమాలు ఇంటింటికి చేరవేయడం వంటి అదనపు పనుల భారంతో ఇబ్బందులు పడుతున్నా,చాలీ చాలని జీతాలతో జీవితాలను నెట్టుకొస్తున్నా మాకు సమయానికి జీతాలు ఇవ్వట్లేదని వాపోతున్నారు.మా కుటుంబాల జీవనాధారం ఈ జీతమే నని,ఇవి అందక అప్పులు చేసి కుటుంబాలను పోషించుకుంటున్నామని,అప్పులు కుప్పలుగా పెరిగిపోతున్నాయని,వడ్డీలు భారమై ఆర్థికంగా మా కుటుంబాలు కుంటుపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామ స్వరాజ్యం,స్వచ్ఛ భారత్,పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు అనే నినాదాలు ప్రజల్లోకి తీసుకెళ్లి గ్రామాన్ని శుభ్రంగా ఉంచి,గ్రామాభివృద్ధిలో పాలుపంచుకునే మమ్ముల్ని అదే పల్లెల్లో నివసించే మా కుటుంబాలను కూడా ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. తెలంగాణా లో ప్రజలు ఘనంగా నిర్వహించుకునే పండుగ ఏదైనా ఉందంటే అది బతుకమ్మ,దసరా పండుగలు.ఈ పండుగలకు ప్రజలు నూతన వస్త్రాలు కొనుగోలు చేసి,పిండి వంటలు చేసుకొని,బతుకమ్మ,దసరా సంబరాలతో ఘనంగా నిర్వహించుకుంటారు.ఈ సౌకర్యాలు పొందాలంటే పైసలు వుండాలి.కానీ ఈ మల్టీ పర్పస్ ఉద్యోగులు జీతాల్లేక మల్టీ ప్రాబ్లమ్స్ ఎదుర్కొంటున్నారు.ధర్నాలు చేసినా నిరసనలు చేసినా,ఉన్నత అధికారులకు మా పరిస్థితి ని వివరించి మెమొరాండం లు సమర్పించినా జీతాలు రావట్లేదని,ఉన్నత అధికారులు చొరవ తీసుకొని పండుగకు ముందు మాకు రావాల్సిన నాలుగు నెలల జీతాలు ఇచ్చి మా కుటుంబాలలో పండగ వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.




### సమ్మె బాట పడతాం

### - యడేల్లి శ్రీను,గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు

ఈ పండుగకు పస్తులు తప్పేటట్టు లేదని,ఈ నెలాఖరు తో నాలుగు నెలల జీతాలు రావాలని,ఇటీవల డీపీవో ఆఫీసులో యూనియన్ తరుపున జీతాలు ఇవ్వాలని వినతిపత్రం అందచేశామని,ఈ సందర్భంగా అధికారులు జీతాలు విడుదల చేస్తామని చెప్పారని,ఇచ్చిన మాట ప్రకారం ఈ నెలాఖరు వరకు,దసరా పండుగ లోపు జీతాలు ఇవ్వకపోతే సమ్మెకు దిగుతాం.

### అప్పులు చేస్తున్నాం

### - పాండ్రు రవి యూనియన్ ప్రధాన కార్యదర్శి

జీతాలు లేక కుటుంబ పోషణ కోసం వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు చేస్తున్నామని,వడ్డీలు పెరిగిపోయి మా కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని,ప్రభుత్వం మా గురించి సమీక్ష నిర్వహించి జీతాలు ఇచ్చి మల్టీ పర్పస్ వర్కర్లను ఆదుకోవాలి.



# నిత్య పూజలు అందుకుంటున్న అమ్మవారు

- అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు
- సామూహిక కుంకుమార్చన

**చుంచుపల్లి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:**



భక్తుల కోర్కెలు తీర్చే కొంగుబంగారమైన కనకదుర్గ అమ్మవారు ప్రత్యేక పూజలు అందుకుంటున్నారు దసరా ఉత్సవాల్లో భాగంగా శ్రీదేవి శరన్నవరాత్రి సందర్భంగా మండలంలోని బాబు క్యాంప్ లో 60 సంవత్సరాల క్రితం మర్రిచెట్టు కింద వెలసిన కనకదుర్గ అమ్మవారి కి గత 30 సంవత్సరాలుగా పాలకమండలి ఆధ్వర్యంలో ప్రత్యేక నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి ఇందులో భాగంగా శుక్రవారం 5వ రోజు అమ్మవారి ఆలయంలో సామూహిక కుంకుమార్చన ధనలక్ష్మి పూజ నిర్వహించారు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు సుమారు 60 మంది భక్తులు భవాని మాలను ధరించి అమ్మవారికి నిత్యం పూజలు చేస్తున్నారు. శ్రీ కనకదుర్గ అమ్మవారి పాలకమండలి బాబు క్యాంప్ కుంచె సత్యనారాయణ, ఐ. శ్రీనివాస్, దుర్గారావు, చందర్ రావు, పుష్ప రాజ్, సురేష్ భక్తులు పాల్గొన్నారు.





# నేటి నుండి మూడు రోజులపాటు నియోజకవర్గంలోనే డిప్యూటీ సీఎం

- అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజలు
- మండలాల వారిగా పార్టీ శ్రేణులతో సమీక్షలు



**మధిర సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** మధిర శాసనసభలు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మధుర నియోజకవర్గంలో శని ఆది సోమవారాలలో పర్యటించనున్నారు. శనివారం మధ్యాహ్నం బోనకల్ మండలం నారాయణపురం గ్రామానికి చేరుకోనున్న ఆయన అక్కడ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తారు. అనంతరం రావినూతల గ్రామానికి చేరుకొని రావినూతల నుండి నూతనంగా రూ 333 లక్షల అంచనా తో చేపట్టనున్న రహదారిల నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు. అక్కడనుండి జానకిపురం గ్రామానికి చేరుకొని గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయానికి అంగన్వాడి భవనానికి భూమి పూజ చేస్తారు. అక్కడినుండి తూటికుంట్ల గ్రామానికి చేరుకొని గ్రామంలో ఎస్సీ కాలనీలో రూ.66 లక్షల అంచనాలతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణాన్ని శంకు స్థాపనలు చేయనున్నారు. తిరిగి జానకిపురం చేరుకుని అక్కడ మధిర బోనకల్ మండలాల పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం అవుతారు. అనంతరం మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారు. ఆదివారం ఉదయం మధిర మండలంలో ని మహాదేవపురం గ్రామంలో రూ.1.42 కోట్ల అంచనా తో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణానికి, రాయపట్నం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి, అనంతరం నిదానపురం గ్రామంలో రూ. 88 లక్షలతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తారు. అక్కడ నుండి మాటూరు గ్రామానికి చేరుకొని అంగన్వాడీ భవనాల నిర్మాణాలకు భూమి పూజ చేస్తారు. సాయంత్రం నాలుగు గంటలకు సిరిపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో రూ.1.74 కోట్ల అంచనా తో చేపట్టనున్న అంతర్గత రహదారుల నిర్మాణానికి ఆయన భూమి పూజ చేస్తారు. కార్యక్రమాలను అనంతరం తిరిగి మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకొని రాత్రి బస చేస్తారు. 28 సోమవారం ఉదయం మధిర నుండి బయలుదేరి చింతకాని మండలం చేరుకొని ఆ మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి చేపట్టబోయే అభివృద్ధి పనుల భూమి పూజ కార్యక్రమాలలో, అనంతరం మండలంలోని ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు హైదరాబాదులోని ప్రజా భవన్ కార్యాలయ వర్గాలు వివరాలు వెల్లడించాయి.

# గోదావరి ఉధృతి

- మొదటి ప్రమాద హెచ్చరిక జారీ
- రెండో ప్రమాద హెచ్చరికకు చేరువలో నీటిమట్టం
- వారం రోజుల పాటు ఇదే స్థాయిలో ప్రవాహం
- అధికార యంత్రాంగం అప్రమత్తం

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :**



భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం వేగంగా పెరిగింది. శుక్రవారం ఉదయం ఆరు గంటలకు 34.8 అడుగుల వద్ద గోదావరి నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతూ శనివారం ఉదయం 6 గంటలకు చేరుకుంది. ఉదయం 8 గంటలకు 41.6 అడుగులు, 9 గంటలకు 42 అడుగులు,10 గంటలకు 42.30 అడుగులు, 11 గంటలకు 42.5 అడుగులు, 12 గంటలకు 43 అడుగులకు చేరుకోగా భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. అదేవిధంగా మధ్యాహ్నం 1 గంటకు 43.27 అడుగులు,2 గంటలకు 43.50 అడుగులు మూడు గంటలకు 43.90 దుగులు, నాలుగు గంటలకు 44. 20 అడుగులు ఐదు గంటలకు 44.50 అడుగులు, 6 గంటలకు 44.70 అడుగులు ఎనిమిది గంటలకు 45.10 అడుగులు ఎత్తులో 10,18,806 క్యూసెక్కుల వరద



నీరు దిగువ ప్రాంతానికి పయనం అవుతుంది. కాగా నేడు ఉదయం 47 అడుగుల చేరువలో గోదావరి ప్రవాహం ఉండనుందని సంబంధిత అధికారులు అంచనాకు వస్తున్నారు. ఆ తర్వాత మరో రెండు అడుగులు తగ్గి మరల అదే స్థాయికి పెరగనుందని తెలుపుతున్నారు. ఈ వారం రోజులు కూడా గోదావరి ఇదే స్థాయిలో ప్రవహించనిందని వెల్లడిస్తున్నారు.

మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయగానే అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. గోదావరి నది పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వరద పరిస్థితులను జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తున్నదని, ఎటువంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే అవసరమైన చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు. ప్రజలు రక్షణ చర్యల్లో సహకరించాలని, అధికారుల సూచనలను ఖచ్చితంగా పాటించాలని కోరుతున్నారు.అప్రమత్తమైన అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. ముంపుకు గురయ్యే ప్రాంతాల జాబితాను సిద్ధం చేయగా ఆ గ్రామాలను తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు విస్తృతంగా పర్యటించి ఆ గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించి ఎప్పుడు వరదలు ముంచుకొచ్చినా అప్రమత్తంగా ఉండాలని, వెంటనే పునరావాస కేంద్రాలకు తరలి రావాలని సూచిస్తున్నారు. భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతుండడంతో కరకట్టకు ఉన్న స్లూయిస్లకు ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో ఇసుక బస్తాలు వేశారు.గోదావరి నది వద్ద భక్తులు లోతుకు వెళ్ళకుండా మైక్ల ద్వారా హెచ్చరిస్తూ పోలీసులు, గజ ఈతగాళ్ళు ఎప్పటికప్పుడు గస్తీ కాస్తున్నారు. సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఏఎస్పీ విక్రాంత్ కుమార సింగ్ అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్నారు. ఇప్పటికే గోదావరి పరివాహకమైన పలు చోట్లకు ఎవ్వరూ వెళ్లకుండా పట్టణ సీఐ నాగరాజు పటిష్ట నిషేధ ఆజ్ఞలు విధించారు.

# మున్నూరూ కాపు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శెట్టి రంగారావు

**ఖమ్మం అర్బన్, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త) :**

మున్నూరు కాపు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా శెట్టి రంగారావు ఎన్నుకోబడ్డారు. శుక్రవారం ఖమ్మం జిల్లా మున్నూరు కాపు పటేల్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా మున్నూరు కాపు సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ మున్నూరు కాపు సంఘం పటేల్స్ రాష్ట అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కోసం ఫండ్స్ నిధులు సాదించుకోవాలంటే మనం ఐక్యంగా ఉండాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో మన జనాభా లెక్కల కోసం ప్రతి ఇంటిలో కుటుంబ సభ్యుల సభ్యత్వం నమోదు చేయాలి కాబట్టి రాష్ట కమిటీ సభ్యులుగా కొంత మంది సభ్యులను ఎంపిక చేయడం జరిగింది స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా. శెట్టి రంగారావు పటేల్‌ని ఎంపిక చేయడం జరిగింది స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పసుపులేటి దేవేందర్ పటేల్ స్టేట్ సెక్రటరీ గోవిందు శ్రీనువాసు రావు రాష్ట సహాయ కార్యదర్శి సూరంశెట్టి కిషోర్ పటేల్ స్టేట్ ఆర్గనేజింగ్ సెక్రటరీ వేముల కృష్ణ ప్రసాద్ పటేల్ గార్లు అందరికి నియామక పత్రాలు కొండ దేవయ్య పటేల్ గారు అందజేశారు వారు మాట్లాడూతు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జనాభా లెక్కల సేకరణ కోసం పది వేల మందికి సభ్యత్వం కోసం



బుక్స్ నూతన కమిటీ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమం కొత్త సీత రాములు గారి సభ అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా మున్నూరు కాపు పటేల్స్ నాయకులు పోదిల రవికుమార్ పటేల్ ,కనకం జనార్ధన్ పటేల్, సూరంశెట్టి నాగ భూషణం జీ శ్రీదేవి కార్పరేటర్స్ రాపర్తి శరత్ పటేల్ చామకూరి వెంకట నారాయణ మాడురీ పూర్ణ పటేల్ ,మడూరి సైదారావు ,జే వి ల్ నరసింహరావు, నారాల నరేష్ చెరుకూరిపూర్ణ ,మాదంశెట్టి హనుమంత రావు విప్లవ కుమార్ పటేల్ సౌడం నరసింహ రావు దేవిశెట్టి వెంకటేశ్వర్లు తాళ్లూరి సోమయ్య సూరయ్య ఆర్ కె నాయుడు , జయ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై వేగవంతమైన చర్యలకు ఖమ్మం కార్పొరేషన్ ముందడుగు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త సెప్టెంబర్ 26 :**

ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయడం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టారు. గౌరవ మున్సిపల్ కమిషనర్ గారి ఆదేశాల మేరకు అసిస్టెంట్ సిటీ ప్లానర్ వసుంధర గారు మంగళవారం వార్డ్ ఆఫీసర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వార్డ్ ఆఫీసర్లకు ప్రత్యేక లాగిన్‌లు కేటాయించి, ప్రస్తుతం లి1 లాగిన్‌లో ఉన్న దరఖాస్తులను ఫీల్డ్ వెరిఫికేషన్ చేయడం, వాటిని అప్రూవ్ చేసే విధానంపై పూర్తి వివరాలు తెలియజేశారు. ప్రతి దరఖాస్తు ఫీల్డ్ ఇన్స్పెక్షన్‌లో ఎలాంటి అంశాలు గమనించాలో, పౌరులకు ఇబ్బందులు లేకుండా సరళమైన విధానంలో ఎలా పరిష్కారం అందించాలో స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు.తిదిశి వసుంధర గారు మాట్లాడుతూ, "పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగవంతంగా పూర్తి చేయడం అత్యవసరం. ప్రజలు ఇప్పటికే ఆలస్యం వల్ల ఇబ్బందులు పడుతున్నారు. అందువల్ల వార్డ్ ఆఫీసర్లు సమయపాలనతో పనిచేసి, ప్రతీ దరఖాస్తును సక్రమంగా పరిశీలించి త్వరితగతిన అప్రూవ్ చేయాలి" అని సూచించారు.అదే విధంగా



సాంకేతిక సమస్యలు తలెత్తిన సందర్భంలో వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి పరిష్కారం చూపాలని, పౌరుల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా సమయానికి స్పందించాలని ఆమె ప్రత్యేకంగా ఆదేశించారు.ఈ సమావేశంలో సంబంధిత విభాగాధిపతులు, సిబ్బంది పాల్గొని, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం కోసం తమ విధానాలను పంచుకున్నారు. కార్పొరేషన్‌లో పెండింగ్ దరఖాస్తుల తొందరగా పరిష్కారం ఖమ్మం నగర పౌరులకు ఉపశమనం కలిగించనుంది.

# ఖమ్మం కార్పొరేషన్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త సెప్టెంబర్26 :**

ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఈ రోజు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, రైతు ఉద్యమ నాయకురాలు చాకలి (చిట్యాల) ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మున్సిపల్ కమిషనర్, నగర మేయర్, కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి కమిషనర్, మేయర్, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ, ప్రజలకు ఐలమ్మ గారి జీవిత విశేషాలను వివరించారు.కమిషనర్ మాట్లాడుతూ, "చాకలి ఐలమ్మ గారు సామాజిక న్యాయం, ధైర్యసాహసాలకు ప్రతీక. తక్కువ వనరులు ఉన్నప్పటికీ అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడి మహిళా శక్తిని ప్రపంచానికి చాటారు. ఆమె చూపిన మార్గం మనందరికీ స్ఫూర్తిదాయకం" అని పేర్కొన్నారు. నగర





మేయర్ మాట్లాడుతూ, ఐలమ్మ త్యాగం, ధైర్యం ప్రతి తరానికి ఆదర్శం. సమాజంలో సమానత్వం కోసం, మహిళల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం ఎప్పటికీ మరువలేనిది. ఈ తరహా యోధుల జీవిత గాధలు మనం తరతరాలకు అందించాలి" అని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది కూడా చాకలి ఐలమ్మ సేవలను గుర్తుచేసుకుని, వారి వారసత్వాన్ని నిలబెట్టుకోవడం మన అందరి బాధ్యత అని సంకల్పబద్ధంగా తెలిపారు.చాకలి ఐలమ్మ జయంతి వేడుకలతో కార్పొరేషన్ కార్యాలయం ఉద్యమ స్ఫూర్తితో నిండిపోయింది.

# సామూహిక కుంకుమ పూజలు

**ఖమ్మం అర్బన్ సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త) :** ఖమ్మం కార్పొరేషన్ పరిధి 5వ డివిజన్ బాలాజీ నగర్ లోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవస్థానంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. శుక్రవారం దేవి శరన్నవరాత్రులు ఉత్సవాలలో భాగంగా 5వ రోజు అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలతో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు మురళీకృష్ణ ఆచార్యులు మహిళలతో కుంకుమ పూజ క్రతువును అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పాల్గొని అమ్మవారిని పసుపు కుంకుమలతో ధూప దీప నైవేద్యాలతో భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజించారు. అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన వితరణ



కార్యక్రమం లో డివిజన్ ప్రజలు పాల్గొని తీర్థ ప్రసాద స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు.




# వైద్యం అతిక్రమిస్తే కఠిన చర్యలు

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.కళావతి భాయి**

**ఖమ్మం వైద్య విభాగం సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త) :**



ప్రైవేటు ఆసుపత్రిలో వైద్య సేవలు అతిక్రమిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి అన్నారు. శుక్రవారం నగరం బాలాజీ నగర్ లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిని ప్రోగ్రాం ఆఫీసర్, అడిషనల్ డి.ఎం.హెచ్.ఓ డా. వెంకటరమణ తో సంయుక్తంగా ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. హాస్పిటల్లో వున్న అవుట్ పేషెంట్ విభాగం, ల్యాబ్, ఆపరేషన్ థియేటర్, రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో వున్న పేషంట్లను పలకరించి వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందించే వైద్య సేవల ధరల వివరాలను నోటీస్ బోర్డులో ప్రదర్శించాలని తెలిపారు. ఇప్పుడు వున్న వైద్యులు, సిబ్బంది వివరాలు రిజిస్ట్రేషన్ సమయంలో సమర్పించిన వివరాలతో సరిపోయాయా, లేదా పరిశీలించారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం నిబంధనలను పాటించాలని, అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ప్రైవేట్ ఆసువత్రి బాధ్యులను హెచ్చరించారు.

---

# బధిరుల హక్కులకు భరోసా...

**- సైగ భాష పోస్టర్ ఆవిష్కరణ**

**- గ్రీవెన్స్ డేలో బధిరులకు ప్రత్యేక ట్రైనర్**

**- కలెక్టర్ కార్యాలయ గోడపై సైగ భాష పోస్టర్ పెయింటింగ్**

**ప్రభాతవార్త, ఖమ్మం సెప్టెంబర్ 26:**

అంతర్జాతీయ బధిరుల దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సైగ భాష నేర్చుకొనుటకు వాల్ పోస్టర్‌ను అదనపు కలెక్టర్ (రెవిన్యూ) శ్రీనివాసరెడ్డి , జిల్లా సంక్షేమ అధికారి రామ్ గోపాల్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమంలో బధిరుల సమస్యలు సులభంగా పరిష్కరించేందుకు సైగ భాష తెలిసిన ఒక ట్రైనర్‌ను ప్రత్యేకంగా నియమిస్తామని తెలిపారు. అదేవిధంగా కలెక్టర్ కార్యాలయ గోడమీద బధిరులకు సంబంధించిన సైగ భాష పోస్టర్ పెయింటింగ్ చేయించనున్నట్లు వెల్లడించారు.కార్యక్రమం లో భాగంగా అంతర్జాతీయ బధిరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా బధిరుల ఉద్యోగులు, నిరుద్యోగులు కలిపి వందమందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# 5 నెలల వ్యవధిలో రెండుసార్లు ఏసీబీ దాడులు

**- మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో ఏంజరుగుతుంది..!**

**- కొరవడుతున్న ఉన్నతాధికారుల పర్యవేక్షణ**

**- సత్వర న్యాయం చాలా దూరం**

పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26 ః

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే మణుగూరు సబ్‌డివిజన్‌కు ఎంతో ప్రత్యేకత ఉంది. గతంలో ఎన్నడూ ఈ స్థాయిలో వరుస ఏసీబీ దాడులు జరిగిన సందర్భం జిల్లా వ్యాప్తంగా ఎక్కడా లేదనే చెప్పాలి. 5నెలల వ్యవధిలో ఒక సీఐ, ఒక ఎస్సై ఏసీబీకి పట్టుబడడం చర్చనీయాంశంగా మారింది. మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో ఏంజరుగుతుందో జిల్లా ఉన్నతాధికారులకు కూడా అర్థంకాని అయోమయ పరిస్థితి ఏర్పడడం విశేషం. గత రెండురోజులుగా మణుగూరు పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఉన్నతాధికారి సందర్శిస్తారని హడావుడి చేస్తున్న సబ్‌డివిజన్ అధికారులకు శుక్రవారం జరిగిన ఏసీబీ దాడి ఒక్కసారిగా ఉలిక్కిపాటుకు గురిచేసింది. మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో నమోదువుతున్న కేసుల పరిష్కారంలో అధికారులు, సిబ్బంది బాధితులను పదేపదే పోలీస్‌స్టేషన్ చుట్టూ తిప్పించుకుంటున్న కారణంగానే విసిగి వేసారిన బాధితులు ఏసీబీని ఆశ్రయిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. పలువురు బాధితులు స్థానికంగా ఉన్న ఉన్నతాధికారి కూడా తాము స్టేషన్‌లో ఎదుర్కొంటున్న ఇబ్బందులను పూర్తి వివరాలతో తెలియపరుస్తున్నప్పటికీ సబ్ డివిజన్ అధికారి కూడా స్టేషన్‌పై ప్రత్యేకశ్రద్ధ కనబరచకపోవడం మూలంగా పోలీస్‌స్టేషన్‌లో భారీ ఎత్తున కేసులు పేరుకు పోతున్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి. పోలీస్‌శాఖలో అవినీతి, లంచగొండితనం సర్వసాధారణమైన తరుణంలో ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడడం మూలంగా కిందిస్థాయి సిబ్బంది తమ అక్రమాలను అవినీతి, లంచగొండితనాలకు మరింత పదునుపెట్టి దోపిడీని మరింత ఉధృతం చేశారని ఆరోపణలు ఎక్కువవుతున్నాయి. తమకు అన్యాయం జరిగిందని వచ్చిన వ్యక్తులపైనే కేసులు నమోదుచేసిన సందర్భాలు కూడా మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో కోకొల్లలుగా ఉన్నాయని వినికిడి. ఓ బడా వ్యాపారి ఇటీవల సుమారు 50మంది చిన్నా చితక వ్యాపారులను, రైతులను రూ.2.50కోట్లకు ముంచివేస్తే డబ్బులు ఇప్పిస్తానని బాధితుల వద్ద నుంచి కూడా రూ.2లక్షల పైచిలుకు లంచం ఆశించిన గత కాలపు సీఐ డబ్బులు తీసుకొని కూడా తమకు ఏ న్యాయం చేయకుండానే మరో కేసులో ఏసీబీకి చిక్కి ఆరెస్ట్ అయిన సందర్భం ఇక్కడ ప్రత్యేకంగా చెప్పుకోవాలి. అదేవ్యక్తిని ల్యాండ్‌గ్రాబింగ్ కేసులో అరెస్ట్ చేయాల్సింది పోయి సదరు వ్యక్తి వద్ద నుంచి లంచం డిమాండ్ చేసి రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన విధానం స్థానికులకు పెద్ద ప్రశ్నగా మారిపోయింది. నష్టపోయి న్యాయం చేయాలని పోలీస్‌స్టేషన్ గడప ఎక్కిన ప్రతిఒక్క బాధితుడు లంచం ఇస్తేనే మీ పని సజావుగా సాగుతుంది.. మీకు న్యాయం జరుగుతుంది. అనే రీతిన అవినీతిని చట్టబద్ధత చేసిన అధికారులు తమ రీతిని మార్చుకోకుండా లంచాలకు తలుపులు బార్లాతెరిచి వరుస దాడుల్లో అరెస్ట్ అవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో పోస్ట్ అంటే భారీ ఎత్తున ఆధాయం ఉంటుందని పాలకులకు లక్షలు తగలేసి పోస్టులు వేయించుకుంటున్న పోలీస్ అధికారులు, సిబ్బంది తమ పోస్టింగ్ కోసం దారపోసిన మొత్తాన్ని అతితక్కువ వ్యవధిలో రికవరీ చేసుకోవాలన్న అత్యాశతో అనేకమంది బాధితులను మరింత దిగజార్చి సొమ్ము చేసుకోవడం కలవరానికి గురిచేస్తుంది. ఒక్క పోలీస్‌శాఖలోనే కాక పినపాక నియోజకవర్గంలోని దాదాపు అన్నిశాఖలు అవినీతిమయంగా మారడానికి ప్రభుత్వ విధివిధానాలే కారణంగా రాజకీయపక్షాలు ఆరోపిస్తున్నాయి. పోస్టింగ్‌లు వేయించుకొని తమ నియోజకవర్గంలోకి వస్తున్న అధికారులు, సిబ్బంది పూర్వచరిత్రను పరిశీలించకుండానే లెటర్లు ఇస్తున్న పాలకులు తర్వాత జరుగుతున్న పరిణామాలతో తలలు పట్టుకుంటున్నారు. ఏదిఏమైనప్పటికీ శుక్రవారం మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో జరిగిన ఏసీబీ దాడితో దాదాపు అన్నిశాఖల్లో ఒక్కసారిగా అలజడి మొదలైంది. ఈభయంతోనైనా ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే బాధితులకు న్యాయం సత్వరమే జరుగుతుందని పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర, జిల్లా ఉన్నతాధికారులు మణుగూరు పోలీస్‌స్టేషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు.

## అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇల్లు

**- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

పినపాక, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26:



రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేదలందరికీ పారదర్శకంగా ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఇ బయ్యారం ఎక్స్ రోడ్ లోగల జివిఆర్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ప్రజలకు రైతులకు మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పారదర్శకంగా అందజేయడం జరుగుతుందన్నారు. మహిళలకు 500 రూపాయలతో వంటగ్యాస్, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, మహిళా సంఘాలకు ఆర్థిక భరోసాతో తక్కువ వడ్డీకే రుణాలు మంజూరు అదేవిధంగా రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ, పంటలకు ఉచిత విద్యుత్తు రైతు భరోసా కింద ఎకరాకు 12 వేల రూపాయల పెట్టుబడి సహాయం, సన్నాలు పండించిన రైతులకు 500 రూపాయలు అదనపు బోనస్ అందించడం, నిరుద్యోగులకు నోటిఫికేషన్ తో ఉద్యోగాలు కల్పన పేదలందరకు ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు, రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు పంపిణీ, రేషన్ కార్డులతో సన్న బియ్యం పంపిణీ,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం అందించడం జరుగుతుందన్నారు. పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చడానికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇండ్లు పేదలకు ఇవ్వడం జరిగిందని అయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్లను నిర్మించాలనే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుకుందని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున తొలి విడతలో 4,16,500 ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని, పినపాక నియోజకవర్గంలో ఆదివాసీలు, వెనుకబడిన కులాలవారు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో 3,500 ఇల్లు కాకుండా మరో 1000 ఇల్లను రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరగా తక్షణమే అదనంగా 1000 ఇళ్లను మంజూరు చేశారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ముందుగా పూరిగుడిసెలు, తాత్కాలిక ఇళ్లలో ఉంటున్నవారికి ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఇంటి స్థలం ఉన్నవారికే తొలి దశలో ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలకు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు పక్కా ఇల్లు నిర్మించుకోవడానికి 5లక్షలు సహాయం అందించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ముఖ్య ఉద్దేశమని అన్నారు. మండలంలో మొదటి విడతగా 600 ఇండ్లు మంజూరు చేశామని, ఇప్పుడు అదనంగా మరో 100 ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. అనంతరం లబ్దిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ గోపాలకృష్ణ, ఎంపిడిఓ సునీల్ కుమార్, ఎంపీఓ వెంకటేశ్వరరావు, హౌసింగ్ ఏఈ వినీత, విద్యుత్ ఏఈ వేణుగోపాల్, వైద్యులు దుర్గాభవాని, ఎఫ్ఆర్వో తేజస్విని, ఏపిఓ వీరభద్ర స్వామి, ఇరిగేషన్ ఏఈ నరేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.


## వీరనారి చాకలి ఐలమ్మ పోరాటాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

**- నేటితరానికి చాకలిఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం**

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26 ః

తెలంగాణ సాయుధపోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాటాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరులో నిర్వహించిన చాకలిఐలమ్మ 130వ జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం తెలంగాణ తెగువును ప్రపంచానికి చాటిచెప్పి మహిళా



లోకానికి స్ఫూర్తిని ఇచ్చిన వీరవనిత చాకలిఐలమ్మ అని అన్నారు. నేటితరానికి ఆమె పోరాటం స్ఫూర్తి దాయకమన్నారు. తొలుత పీవీకాలనీ క్రాస్‌రోడ్డు వద్ద చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మణుగూరు పట్టణంలో రజకులు పీవీకాలనీ క్రాస్‌రోడ్డు నుంచి ప్రధానరహదారి గుండా సురక్షాబస్టాండ్, అంబేద్కర్‌సెంటర్ నుంచి పీవీకాలనీ వరకు మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివసైదులు, మహిళా అధ్యక్షురాలు సౌజన్య, కూచిపూడి బాబు, కాటబోయిన నాగేశ్వరరావు, ఈశ్వర్‌రెడ్డి, పెద్దఎత్తున రజకులు పాల్గొన్నారు.




## ధర్మయుద్ధం విజయవంతం చేయండి

**- బైక్ ర్యాలీ నిర్వహించిన ఆదివాసి జేఏసీ**

ఆశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26 :




సెప్టెంబర్ 28 న భద్రాచలం లో జరిగే ఆదివాసి ధర్మ యుద్ధం భారీ బహిరంగ సభను జయప్రదం చెయ్యాలని అశ్వాపురం ఆదివాసి జేఏసీ మండల అధ్యక్షులు కల్లూరి నరసింహారావు ఆధ్వర్యంలో ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. కట్టం వారిగూడెం గ్రామంలో ప్రారంభమైన బైక్ ర్యాలీ ఉమ్మడి చింతిర్యాల గ్రామపంచాయతి పరిధిలోని మంగళచలక, చింతిర్యాల, చింతిర్యాల గూడెం, సంద్రలబోడు గ్రామాల మీదుగా అశ్వాపురం ప్రధాన రహదారిపై ఆదివాసి చైతన్య నినాదాలతో ఎస్టీ జాబితా నుండి చట్టభద్రత లేని లంబాడీలను తీసివేయాలని, ఆదివాసి బచావో లంబాడా హటావో అనే నినాదాలతో ర్యాలీ ముగించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎనిక రవిబాబు, పీసా మండల అధ్యక్షులు చాప ముత్తయ్య, మాజీ సర్పంచ్ కుంజ రామారావు, ఆదివాసి యువత ఎనిక రాజా రమేష్, కుర్సం శివ, సవలం అనిల్, తాటి నరేష్, కట్టం రాజీబు, తెల్లం నాగరాజు, ఊకె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శక్తివంచన లేకుండా పనిచేయాలి

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపేలక్ష్యంగా శ్రమించాలి**

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26 ః



ప్రతిఒక్క కార్యకర్త రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో శక్తివంచన లేకుండా పనిచేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరులో సమితిసింగారం గ్రామపంచాయతీ కాంగ్రెస్‌పార్టీ ముఖ్యనాయకులతో ప్రత్యేకసమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా శ్రమించాలని కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పనిచేసిన విధంగా స్థానిక ఎన్నికల సమరంలో భారీ మెజార్టీతో అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మహిళా మండల అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, దొబ్బల వెంకటప్పయ్య, కాటబోయిన నాగేశ్వరరావు, సుబ్బారెడ్డి, తిరుమలేష్, జీవీ, ఏఎం.చారి, గాండ్ల సురేష్, యాకూబ్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26 ః** సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లాభాలవాటా, వేతనాలు పెంచాలని మణుగూరు ఏరియా సింగరేణి కాంట్రాక్టు కార్మికసంఘాల జేఏసీ నాయకులు సింగరేణి యాజమాన్యాన్ని, రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘాల రాష్ట్ర జేఏసీ కోల్‌బెల్ట్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలు ముట్టడి చేయాలని ఇచ్చిన పిలుపులో భాగంగా స్థానిక ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులపట్ల వివక్ష, నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందన్నారు. కేవలం రూ.5,500 లాభాలవాటా ఇచ్చి చేతులుదులుపుకోవడం అంటే కాంట్రాక్టు కార్మికులను దగా చేయడమే అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్టు కార్మికుల లాభాలవాటాపై పునరాలోచన చేయాలని కోరారు.

## ఆధిపత్యం కోసమే పాలస్తీనాపై యుద్ధం..

### - రౌండ్ టేబుల్ సమావేశంలో వామపక్ష నేతలు..

**ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**

ఆయిల్ పై ఆధిపత్యం కోసమే పాలస్తీనా పై సామ్రాజ్యవాద యుద్ధం కొనసాగిస్తున్నారని వామపక్ష నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం గోవిందు సెంటర్లోని పెన్నర్స్ భవన్ లో న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఆవునూరి మధు, సిపిఐ జిల్లా నాయకులు బంధం నాగయ్య, సిపిఎం జిల్లా నాయకులు ఎస్ ఏ నబీ, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ సహాయ కార్యదర్శి రేసు బోసు మాట్లాడారు. పాలస్తీనాపై అమెరికా అండతో ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న మారణ హోమాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పసిపిల్లల నుండి



వృద్ధుల వరకు వేలాదిమంది యుద్ధం లో చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ శాంతి కోరుకునే ప్రతి ఒక్కరు ఈ యుద్ధాన్ని ఖండించాలని పిలుపునిచ్చారు. యుద్ధాన్ని నిరసిస్తూ రానున్న కాలంలో అనేక కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు వృద్ధి, గని, సత్యనారాయణ, ఐలయ్య, ఆలేటి కిరణ్, బుర్ర వెంకన్న, సారంగపాణి, శ్రీనివాస్, కృష్ణ, ప్రశాంత్, హరీష్, వెంకట్రామ్, రమేష్, రాందాస్ తదితరులు ఉన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి..

**ఇల్లందు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతిని శుక్రవారం జెకె కాలనీలోని పార్టీ కార్యాలయం, జగదాంబ సెంటర్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేర్వేరుగా ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర నాయకులు దిండిగాల రాజేందర్, సిలువేరు సత్యనారాయణ మాట్లాడారు. భూమి, భుక్తి, విముక్తి కోసం, నిరంకుశ పాలనపై చాకలి ఐలమ్మ తిరుగుబాటు చేశారన్నారు. ఆమె చేసిన త్యాగం చిరస్మరణీయమని కొనియాడారు. తెలంగాణలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన తొలి పోరాటంలో ఆమె పాత్ర కీలకమన్నారు. భూస్వాములు ఆమె భూములోని పంటను స్వాధీనం చేసుకున్న సమయంలో చాకలి ఐలమ్మ తన పంటను కాపాడుకోవడం ద్వారా భూస్వాములకు వ్యతిరేకంగా నిలిచి, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడడానికి స్ఫూర్తినిచ్చిందన్నారు. ఆమె స్ఫూర్తితో సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఎస్. రంగనాథ్, పరుచూరి వెంకటేశ్వర్లు, జెకె శ్రీను, ఘాజి, గిన్నారపు రాజేష్, బావ్ సింగ్, జబ్బార్, మహేందర్, వసంత్, హరికృష్ణ, రాజశేఖర్, కడకంచి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు చట్టాలను ఉపయోగించుకోవాలి: పిఓడబ్ల్యు

**ఇల్లందు టౌన్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**

మహిళలు తమకున్న చట్టాలను, హక్కులను ఉపయోగించుకోవాలని న్యాయవాది సునంద, పి ఓ డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ పిలుపునిచ్చారు. మండలంలోని సుభాష్ నగర్ ఏరియాలో శుక్రవారం పిఒడబ్ల్యు జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహహింస చట్టం 2005, పని ప్రదేశంలో లైంగిక వేధింపుల చట్టం 2013, వరకట్నం నిషేధం 1961 లాంటి అనేక చట్టాలు ఉన్నాయన్నారు. ఈ చట్టాలు తెలవక అనేక మంది మహిళలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటిందని, ఇప్పుడిప్పుడే మహిళలు బయటకు వచ్చి అనేక రంగాలలో రాణిస్తున్నారు. అయితే పురుషాధిపత్య సమాజం వారిపై అనేక వేధింపులకు పాల్పడుతున్నదని ఆరోపించారు. మహిళల అభివృద్ధిని అడ్డుకోవడం కోసం హింసను సృష్టిస్తున్నారని, ఆ హింసల నుండి బయటపడడం కోసం ధైర్యంగా న్యాయస్థానాలను సంప్రదించాలని



సూచించారు. మహిళల రిజర్వేషన్ ను ప్రామాణికంగా అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మహిళ ల హక్కుల కోసం గత 50 ఏళ్లుగా మహిళా సంఘాలు పనిచేసి విజయం సాధించాయన్నారు. జాతీయ ఉద్యమం నుండి ఈరోజు కగార్ పేరుతో జరుగుతున్న బూటకపు ఎన్కౌంటర్లకు వ్యతిరేకంగా మహిళలు పోరాడుతున్న విషయాన్ని వారు గుర్తు చేశారు. ఏజెన్సీలో నూతన అటవీ సంరక్షణ పేరుతో ఆదివాసీలను అడవుల నుండి గెంటివేయాలని పాలక పక్షాలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. మహిళలు తమ హక్కులు, చట్టాలను కాపాడుకునేందుకు ఐక్యంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆదిలక్ష్మి, కల్తి సుభద్ర, కోటమ్మ, సూర్యకాంతం, వినోద, రాములమ్మ, చంద్రకళ, మణెమ్మ తదితరులు ఉన్నారు.

## విజయవంతంగా మెగా ఆత్మీయ సమ్మేళనం..

**టేకులపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**

ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు పేరెంట్, టీచర్స్ మెగా ఆత్మీయ సమ్మేళనాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బి.సులోచన రాణి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు ఎటువంటి లోటు లేకుండా అన్ని సదుపాయాలు కల్పించుటకు సిద్ధంగా ఉందన్నారు. అందులో భాగంగానే ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్ కృష్ణ ఆదిత్య డిజిటల్ బోర్డ్స్ సౌకర్యాన్ని, సైన్స్ విద్యార్థుల కొరకు ఫిజిక్స్ వాలాఖాన్ అకాడమీ వారిచే ఈ ఏ పి సి ఇ టి సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నారన్నారు. నీట్ క్లాసులను ఆన్లైన్ ద్వారా విద్యార్థులకు అందించడం, టెలి మానస్ ద్వారా విద్యార్థుల సమస్యలకు పరిష్కారం చూపించడం జరుగుద్దన్నారు. మానసిక ప్రశాంతత కొరకు యోగ, అదే విధంగా స్టూడెంట్స్ కౌన్సిలర్లకు శిక్షణ ఇప్పించి ప్రతి కళాశాలలో అందుబాటులో ఉంచుతామన్నారు. మానసిక ఉల్లాసం కొరకు వారంలో




ఒకసారి క్రీడలు కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కళాశాలలోని అన్ని సదుపాయాలను సద్వినియోగపర్చుకోవాలని విద్యార్థులను కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా పిల్లలను ప్రతిరోజు కళాశాలకు హాజరయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కళాశాలలో సైన్స్ ల్యాబ్స్, గ్రంథాలయం లోని విలువైన పుస్తకాలను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బసవమ్మ, సత్యవతి, బాబురావు,వేణుగోపాల్,శంకర్ రావు, శ్రీనివాసరావు, యాకూబ్, వరలక్ష్మి, ప్రమోద్ కుమార్, నాగేశ్వరరావు, సాంబయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రకృతి రక్షణ ప్రజల రక్షణగా బహుజన బ్రతుకమ్మ

### - అరుణోదయ సాహితీ సాంస్కృతిక సమైక్య అధ్యక్షురాలు విమలక్క

**గుండాల, సెప్టెంబర్ 26. ప్రభాతవార్త:**

ప్రకృతి విధ్వంసం అంటే అడవులతో పాటు నాగరికత ఆరు సాంస్కృతి పర్యావరణ విధానమేనని రోజు రోజుకు ప్రపంచవ్యాప్తంగా రుజువుతున్న సత్యం అని అందుకే ప్రకృతి రక్షణ ప్రజలకు రక్షణగా బహుజన బతుకమ్మ కార్యక్రమం ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని బహుజన బతుకమ్మ నిర్వాహకులు విమలక్క అన్నారు. శుక్రవారం మండలంలోని జయశంకర్ నగర్ యాపలగడ్డ గ్రామంలో బహుజన బతుకమ్మ కార్యక్రమాన్ని నిర్వహించి ఉత్సాహభరితంగా బతుకమ్మలాడి బహుజన బతుకమ్మ ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. ప్రజలు ప్రకృతిని కాపాడుకొని ప్రకృతి సంపదను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఏడాది రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది రోజులు బహుజన బతుకమ్మ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా ఈ కార్యక్రమాన్ని ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో ఆటపాట మాటతో ప్రారంభించి చివరిగా ఉప్పల్ మండల కేంద్రం లో ముగింపు చేస్తున్నట్లు తెలిపారు ప్రజలు ప్రకృతి విధ్వాంసానికి వ్యతిరేకంగా చైతన్యవంతులై ప్రకృతిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అరుణ్ అక్క. రుద్ర. మల్సూర్. సమ్మయ్య. వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



## మరమ్మత్తులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోరం..

**టేకులపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**

మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరమ్మత్తుల పనుల కార్యక్రమానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్యకు రైని ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో జి.బద్రు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పనులలో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్ సూచించారు . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్,



ఉపాధ్యాయులు, నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్, మండలాధ్యక్షుడు భుక్యా దేవా, ఇది గణేష్, ఇస్లావత్ రెడ్యానాయక్, మధురెడ్డి, పోషాలు, రవి, సర్దార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు నిబంధనలు పాటించాలి: సీఐ తాటిపాముల

**ఇల్లందు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**

పట్టణ, పరిసర ప్రాంతాల్లో ఉన్న బెల్టు షాపుల నిర్వాహకులు నిబంధనలను పాటించాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని సిఐ తాటిపాముల సురేష్ హెచ్చరించారు. ఇల్లందు పోలీస్ స్టేషన్లో శుక్రవారం బెల్టు షాప్ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి పది గంటల తరువాత బెల్టు షాపులను మూసివేయాలన్నారు. బెల్టు షాపులలో సిట్టింగ్ ఏర్పాటు చేయవద్దని తెలిపారు. బెల్టు షాపుల వద్ద ఘర్షణలు జరిగితే షాప్ నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. మద్యం కోసం వచ్చే నిరుద్యోగులు, యువకుల వద్దనుండి వస్తువులను తనఖా పెట్టుకుని మద్యం ఇస్తున్నట్లు



తన దృష్టికి వచ్చిందన్నారు. వారి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బెల్ట్ షాపుల వద్దకు అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని, ముఖ్యంగా గంజాయి తాగి వచ్చే వారి వివరాలు సైతం పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్ఐ లు సూర్య, హసీనా, సిబ్బంది పాల్గొన్నారు.

## మహాలక్ష్మి దేవి దేవి రూపంలో అమ్మవారు

దమ్మపేట, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త):
దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రం



దమ్మపేటలోని గాంధీబొమ్మ సెంటర్లో అమ్మవారు భక్తులకు , మహాలక్ష్మి మ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం మహాలక్ష్మి మదేవి దేవి రూపంలో ఉన్న అమ్మవారిని భక్తులుదర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమపూజలు, అలంకరణలు, సహస్రనామార్చనలు నిర్వహించారు. అమ్మవారిని పలువురుదర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. బతుకమ్మల వద్ద మహిళలు ఆడి పాడారు.

## బస్టాండ్ తనిఖీ చేసిన మేనేజర్ సునీత

అశ్వరావుపేట రూరల్ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త
ఇటీవల నూతనంగా సత్తుపల్లి డిపో మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన



ఊటుకూరి సునీత శుక్రవారం అశ్వారావుపేట బస్టాండ్ సందర్శించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. బస్టాండ్ ప్రాంగణమంతా కలియ తిరిగి కార్గో ఏజెంట్ కు తగు సూచనలు చేశారు. ఆటోలు ఇన్గేట్ వద్ద బస్సులు లోపలికి రాకుండా అడ్డుగా ఉంచడం మంచిది కాదని ఆటో డ్రైవర్లను పిలిచి వారికి తగు సూచనలు అందించారు. స్టాల్స్ ఎదురుగా చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని యజమానులకు సూచించారు. బస్టాండ్ పరిశుభ్రంగా ఉండాలని నిరంతర పర్యవేక్షణ జరుగు తుందని అన్నారు. డిపో మేనేజర్ వెంట అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ, విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, కంట్రోలర్ ఆర్.వి. రావు ఉన్నారు.

## ఉత్సాహభరితంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

### గాయత్రి దేవి రూపంలో వాసవి అమ్మవారు

### 108 మంది సుమంగళి స్త్రీలచే కుంకుమ పూజలు

అశ్వరావుపేట రూరల్ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త
మండల కేంద్రం అశ్వరావుపేటలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 50వ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా శుక్రవారం భక్తులకు అమ్మవారు శ్రీ గాయత్రి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో 108 మంది సుమంగళి స్త్రీలచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమ పూజలు అభిషేకాలు అలంకరణలు నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో మహిళలు పలు రకాల



పూలతో ఆకర్షనీయంగా తయారు చేసిన బతుకమ్మలను తీసుకువచ్చి ప్రదర్శనగా ఉంచారు. వాటిని ఒకే చోట ఉంచి వాటి చుట్టూ ఆడి పాడారు. ఆకర్షణీయమైన బతుకమ్మలకు బహుమతులు అందజేశారు అదే విధంగా పట్టణంలోని రామాలయంలో గౌడ బజార్లో నందమూరి కాలనీలో డ్రైవర్స్ కాలనీలో , మండలంలోని వేదాంతపురం అట్టె ప్రాంతంలో వేంచేసి ఉన్న వనదుర్గాంబిక ఆలయంలో ఏర్పాటు చేసిన ఉత్సవాల వద్ద అమ్మవార్లకు విశేషమైన పూజా కార్యక్రమాలు నిర్వహించారు,

## అక్టోబర్ 18 లోపు మద్యం షాపుల వేలంలో పాల్గొనుటకు దరఖాస్తులు సమర్పించాలి.

### ఖమ్మం జిల్లాలో 116 మద్యం దుకాణాలకు లైసెన్స్ దరఖాస్తుల ఆహ్వానం

### ప్రతి దరఖాస్తుకు మూడు లక్షల రూపాయల నాన్ రీఫండబుల్ ఫీజు

### ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేంద్ర రెడ్డి.

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.
నూతన ఎక్సైజ్ పాలసీలో భాగంగా మద్యం షాపుల నిర్వహణకు ఆసక్తి గలవారు అక్టోబర్ 18 లోపు దరఖాస్తులు దాఖలు చేయాలని జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ జి. నాగేంద్ర రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 202527 సంవత్సరానికి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 116 మద్యం షాపుల వేలం కొరకు స్వీకరించే దరఖాస్తులను అక్టోబర్ 18 వరకు స్వీకరించడం జరుగుతుందని, దరఖాస్తుదారుడు మూడు లక్షల రూపాయలను డిడి / చలాన్ రూపేన చెల్లించాలని, ఈ సొమ్ము తిరిగి చెల్లించబడవని అన్నారు. దరఖాస్తుదారుడు జిల్లా మద్యపాన నిషేధ అధికారి, ఖమ్మం పేరిట డిడి తీయాలని, దరఖాస్తుతో పాటు పాన్ కార్డు, ఆధార్ కార్డు సెల్ఫ్ సర్టిఫైడ్ కాపీ, కుల ధ్రువీకరణ పత్రం జత చేయాలని, దరఖాస్తులను ఖమ్మం కొత్త కూరగాయల మార్కెట్ పక్కన ఉన్న ఎక్సైజ్ స్టేషన్ నందు సమర్పించాలని ఆయన తెలిపారు. మద్యం షాపుల దరఖాస్తులను ఖమ్మం లోని లేక్ వ్యూ ఫంక్షన్ హాల్ నందు అక్టోబర్ 23న ఉదయం 11.00 గంటలకు డ్రా ద్వారా కేటాయించడం జరుగుతుందనిఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## దేవి శరన్నవరాత్రుల లో భాగంగా కుంకుమ పూజలు నిర్వహించారు

ఖమ్మం కల్చరల్ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:
ఖమ్మం నగరంలోని దేవి శరన్నవరాత్రుల భాగంగా శుక్రవారం రాత్రి



కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన దేవి శరన్నవరాత్రుల్లో కుంకుమ పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవార్లను వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు దానిలో భాగంగా రాత్రి కుంకుమ పూజలకు ఉపక్రమించారు మహిళలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోరం..

టేకులపల్లి, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త):
మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య శుక్రవారం పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. రేగులతండా గ్రామంలోని బంగారు మైసమ్మగుడి వరకు బీటీ రోడ్డు, పెట్రాంచెలక స్టేజీ ఆర్అండ్ బీ రోడ్డు నుండి కొయ్యగూడెం ఓపెన్ కాస్ట్ వెళ్లే రోడ్డు వరకు రూ.26 లక్షలతో నిర్మించే బీటీ రోడ్డుకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, గ్రామీణ రహదారుల నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, బేతంపూడి సొసైటి చైర్మన్ లక్కినేని సురేంద్రరావు, ఈది గణేష్, భూక్య దేవానాయక్, ఇస్లావత్ రెడ్యానాయక్, సంజయ్, పాల్గొన్నారు.






## రూ.1,55,500లతో అమ్మవారికి అలంకరణ..

టేకులపల్లి, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త):
దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం 5వ,రోజున



అమ్మవారు శ్రీమహాలక్ష్మి మ అవతారం సందర్భంగా టేకులపల్లి బ్రహ్మం గారి వీధిలో బిఆర్ఎంజివి యూత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రూ. 1,55,500 వందల రూపాయలతో అమ్మవారిని అలంకరించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎస్టి కమిషన్ ను కలిసిన అఖిలపక్షం..

ఇల్లందుటౌన్, సెప్టెంబర్ 26, (ప్రభాతవార్త):
మండలంలోని జెకె 5 ఓసి విస్తరణలో భూముల కోల్పోతున్న విజయలక్ష్మి మ నగర్, తిలక్ నగర్ గ్రామపంచాయతీ కి చెందిన రైతులు



శుక్రవారం నేషనల్ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ ను కలిశారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. త్వరలోనే రెవెన్యూ, సింగరేణి అధికారులను పిలిపించి రివ్యూ సమావేశం ఏర్పాటు చేస్తామని హుస్సేన్ నాయక్ రైతులకు, అఖిలపక్ష కమిటీ నాయకులకు హామీ ఇచ్చారని విజయలక్ష్మి మ నగర్ మాజీ ఎంపీటీసీ పి.సురేందర్ తెలిపారు. కార్యక్రమంలో మాలోత్ దిలీప్, హరికృష్ణ, వడ్ల శ్రీను, లాలు, నరేష్, రాములు, శంకర్, సురేష్ తదితరులు ఉన్నారు.

## శ్రీ మహాలక్ష్మి దేవిగా దర్శనమిచ్చిన దుర్గాదేవి

ఇల్లందు అర్బన్,సెప్టెంబర్ 25, (ప్రభాత వార్త :
24 ఏరియాలో ఏర్పాటు చేసిన శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు శుక్రవారం శ్రీ దుర్గాదేవి మహా లక్ష్మి మదేవీ అవతారంలో



భక్తులకు దర్శన ఇవ్వగా భక్తులు అమ్మవారి దర్శించుకొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఇది ఇలా ఉండగా ఉదయం, సాయంత్రం భారీ ఎత్తు కుంకుమ పూజ నిర్వహించారు. ఇది ఇలా ఉండగా సాయింత్ర అయ్యగారు ఉదయ్ భాస్కర్ భక్తులచే ప్రత్యేక పూజలు చేయించారు.ప్రతి రోజు రోజువారీ కుంకుమ పూజా కార్యక్రమాలతో పాటు ప్రతిరోజు ప్రత్యేకమైన అవతారాల్లో శ్రీ దుర్గాదేవి భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు నిర్వాహకులు, పూజారి తెలిపారు

## విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి



కారేపల్లి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

కళాశాలలో విద్యార్థులు క్రమశిక్షణతో ఉండటంతో పాటు సత్ప్రవర్తన కలిగి ఉంటే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో ఇంటర్ విద్యార్థి డైరెక్టర్ ఆదేశానుసారం శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ విజయ కుమారి అధ్యక్షతన పేరెంట్స్ కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులు కళాశాల నియమాలను గౌరవించడం, తోపాటు సమయపాలన పాటించడం, క్రమబద్ధమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ అనేది వారి భవిష్యత్తుకు పునాది వంటిదని, దానిని పెంపొందించడంలో తల్లిదండ్రుల పాత్ర చాలా కీలకమని గుర్తుంచుకోవాలన్నారు . తల్లిదండ్రులు ఇంటి వద్ద కూడా తమ పిల్లలను క్రమశిక్షణతో ఉండమని ప్రోత్సహించాలన్నారు. పాఠశాల తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను పర్యవేక్షి ంచినప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. విద్యార్థులు ఆశయంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ చెడు వ్యసనాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఇష్టంతో చదివి కళాశాలకు తల్లిదండ్రుతకు మంచి పేరును తీసుకు రావాలని ఆమె సూచించారు.. రాష్ట్ర ప్రభుత్వం కళాశాలల్లో మోలిక వసతులు కల్పించే క్రమంలో విస్తృతమైన చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ప్రస్తుతం కళాశాలలో 50 లక్షల రూపాయలకు పైగా నిధులతో మరమ్మత్తు పనులు పూర్తి కావస్తున్నాయన్నారు. కళాశాలలో ఉత్తమ ఫలితాల సాధనకై ప్రిన్సిపాల్ అధ్యాపక సిబ్బంది చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థుల అకాడమిక్ నాన్ అకాడమిక్ అంశాలను చర్చించడం జరిగింది. పిల్లలకు సంబంధించిన ప్రోగ్రెస్ కార్డులను పేరెంట్స్ కు అందజేశారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం పలు సలహాలు, సూచనలను పేరెంట్స్ నుండి స్వీకరించడం జరిగింది. కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం పేరెంట్స్, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు బతుకమ్మ సంబరాలను కూడా తల్లిదండ్రులు విద్యార్థులు ఎమ్మెల్యే అధ్యాపక సిబ్బంది అందరూ హాజరై ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో కళాశాల సిబ్బంది సుధారాణి కొండపల్లి శేషు ప్రసాద్ వేణు శ్రీనివాస్ రాజ్యలక్ష్మి ్మ దుర్గాప్రసాద్ వనిత పార్థసారథి యాకయ్య లక్ష్మి ్మనారాయణ రమా కాసిం రాంబాబు బాబురావు షాజిదా కవిత కృష్ణవేణి యాకూబ్ పాషా సుధీర్ ఆఫీస్ నుంచి మదర్ ఖాసిం వెంకటేశ్వరరావు కావేరి సరస్వతి ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్య మండల పర్యటనను విజయవంతం చేయండి

కామేపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:

కామేపల్లి మండలంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం నిర్వహిస్తున్న పర్యటనను విజయవంతం చేయాలనిమండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి శుక్రవారం పార్టీ శ్రేణులు, ప్రజలు, లబ్ధిదారులను కోరారు. ఉదయం 10 గంటలకు కామేపల్లి రైతు వేదికలో కళ్యాణ లక్షి ్మ, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ కార్యక్రమం, ముచ్చర్ల గ్రామంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు దగ్గరలో ఉన్న ఇసుక డంపు వద్ద ఇందిరమ్మ లబ్ధిదా రులకు ఇసుక పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకులు, ఆయా గ్రామాల సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు, కళ్యాణ లక్షి ్మ లబ్ధిదారులు పాల్గొని ఆ యా కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అబ్రహం మృతి తీరని లోటు హరిప్రియ

కామేపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:

బి ఆర్ ఎస్ కామేపల్లి మండల మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య మాఎలక అబ్రహం మృతి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. శుక్రవారం అబ్రహం మృతదేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యుల ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు, సామా మోహన్ రెడ్డి, ఇల్లందు నియోజకవర్గ నాయకులు మూడ్ కృష్ణ ప్రసాద్ నాయక్, కామేపల్లి సొసైటీ మాజీ అధ్యక్షులు తీర్థాల చిదంబరావు, రమేష్, గం డమాల చందర్ రావు ు పాల్గొని అబ్రహంకు నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబీకులు, బంధు వులు వారి స్వగ్రామమైన పాల్వంచలో అబ్రహం మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.

## దుర్గామాతకు భక్తుల విశేష పూజలు



కామేపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :

కామేపల్లి లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదో రోజు దుర్గామాత మహాలక్షి ్మ అలంకారంలో భక్తులకు అమ్మవారు దర్శనం ఇ చ్చారు. శుక్రవారం సందర్భంగా మహిళల చే కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం హోమం నిర్వహించారు. అదే విధంగా గురు మందిరంలోను, రామకృష్ణాపు రం సువర్చల సహిత అభయాంజనేయ స్వామి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలు, కుంకుమ పూజ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. కుంకుమ పూజా కార్యక్రమం లో మహిళలు విశేషంగా పాల్గొ ని మహాలక్ష్మీ ్మదేవికి పూజలు చేసినట్టు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సం దర్భంగా మండపాలు, మందిరాలు భక్తులతో కిటకిట పోయాయి. ఈ కార్యక్రమాల్లో భవాని మాలాధారులు, భక్త మండలి, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నిరంకుశ రజాకార్లకు ఎదిరించిన వీరనారి ఐలమ్మ



క్ణారేపల్లి సెప్టెంబర్26 ప్రభాతవార్త

ఆనాడు నిరంకుశ రజాకార్ల ఆగడాలను ఎదిరించి వీరోచితంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని జిల్లా రజక సంక్షేమ సంఘం అధ్యక్షులు జూపల్లి కృష్ణ అన్నారు మండల కేంద్రమైన కారేపల్లిలో గురువారం చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను జూపల్లి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగాజూపల్లి కృష్ణ0మాట్లాడుతూ భూమి కొరకు విముక్తి కొరకు జరిగిన సాయుధ పోరాటంలో ఎదిరించిన వీరవనిత అని కొనియాడారు కొంగు నడుముకు చుట్టి, కొడవలి చేపట్టి నైజాం సర్కార్తో పాటు విస్నూర్ దొరల ఆగడాలను ఎదిరించిన వీరనారి చాకలి ఐలమ్మ మాట్లాడు అన్నారు. ఆనాడు నిరంకుశ రజాకార్లను దేష్ముఖ్ లకు వ్యతిరేకంగా మొక్కవోని ధైర్యం పోరాడిన న వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ వీరవనిత ధైర్య శాలిగా పేరు గాంచిందన్నారు. భూమి కొరకు, భుక్తి కొరకు, వెట్టిచాకిరీ విముక్తి కొరకు జరిగిన సాయుధ పోరాటంలో దొరలు, రజాకార్ల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీర వనిత ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ ఇమ్మడి తిరుపతిరావు మల్లెల నాగేశ్వరరావు పోల గాని శ్రీనివాసరావు తాళ్లూరి జానకి రాములు తుపాకుల దరుగులు జూపల్లి నాగేశ్వరరావు చెరుకూరి వీరభద్రం తనకం విజయ్ కొండూరు సత్యం సిపిఎం నాయకులు నరేందర్ కొండిబోయిన నాగేశ్వరరావు తలారి దేవ ప్రకాష్ నాగేశ్వరరావు ఆటో వర్కర్స్ యూనియన్ తదితరులు పాల్గొన్నారు.

## పోషక విలువలు కలిగిన ఆహారంపై ర్యాలీ,

కామేపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :



హరిజనవాడ అంగన్వాడి సెంటర్ లో పోషణ మాసం సంద ర్భంగా తల్లు లకు పోషకాహారం పై శుక్రవారం అవగాహన కల్పించారు. రెండు సంవత్స రాల లోపు పిల్లల పోషణ, వారి అభివృ ద్ధి, రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించాలని తల్లులకు ఈ సందర్భం గా కామేపల్లి ఐసిడిఎస్ సర్కిల్ సూపర్వై జర్ పారుపల్లి లక్షి ్మ అవగాహన కల్పిం చారు. అనంతరం ఆమె మాట్లాడుతూపోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసు కొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. తల్లి పాలే బిడ్డకు అమృతం అన్నారు. తల్లు లు పిల్లలకు రెండేళ్ల పాటు పాలు అం దించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పిడమర్తి ఉపేంద్రమ్మ, గర్భిణీలు, తల్లులు, మహిళలు పాల్గొన్నారు. గోపాలపురం అంగన్వాడి సెంటర్ లో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఆర్ బి ఎస్ కే డాక్టర్, సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




## తాటిపూడి గ్రామాభివృద్ధికి యువ నాయకుడు జవ్వాజి



!వైరా రూరల్ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:

వైరా మండలం తాటిపూడి గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉండడంతో గ్రామానికి చెందిన జవ్వాజి నాగరాజు తన సొంత ఖర్చులతో పంచాయతీ పారిశుద్ధ ట్రాక్టర్ లో డిజిల్ పోయించి వారానికి రెండు రోజులకోసారి గ్రామంలోని ప్రతి వార్డుల్లో పంచాయతీ ట్రాక్టర్ ను పంపించి చెత్త సేకరణ కార్యక్రమాన్ని చేపట్టి సామాజిక బాధ్యతను నిర్వర్తించారు. గ్రామంలో ఇటీవల కాలంలో దోమలు అధికంగా ఉండటం తో పంచాయతీ సిబ్బందిని కి ఫాగింగ్ వంటి యంత్రాలు కూడా తాత్కాలికంగా మరమ్మత్తులు చేయించి ఫాగింగ్ చేయించారు. ఈ కార్యక్రమానికి జవ్వాజి నాగరాజు, తాత నిర్మల, దుగ్గిరాల శీను, జవ్వాజి వెంకటేశ్వరరావు, పిడియాల వినోద్, జవ్వాజి ఆంజనేయరావు, సెక్రెటరీ, సిబ్బంది పాల్గొన్నారు.

## నాణ్యత విత్తనాలను రైతులు ఎంపిక చేసుకోవాలి

కారేపల్లి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

ప్రధానంగా రైతులు పంటలు సాగు చేసే క్రమంలో నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని రెండవ పంటగా మొక్కజొన్నను సాంగ్



చేయాలని ఏరియా మేనేజర్ మొక్కపాటి రమణ కుమార్ అన్నారు. సింగరేణి మండలం బొక్కలతండా గ్రామం బానోత్ హతిరం గారి పత్తిచేలో శుక్రవారం రాశి సీడ్స్ ఆధ్వర్యంలో అమజ్ పత్తి రకం పై రైతులకు ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా వచ్చిన ఏరియా మేనేజర్ ముక్కపాటి రమణ కుమార్ మాట్లాడుతూ రాశి అమజ్ పత్తి రకం రసంపీల్చు పురుగులను తట్టుకుని పెద్ద సైజు కాయలతో పాటు దగ్గర కాపు ఉంటుందన్నారు. ముందుగా కాపుకు వస్తుందని రెండవ పంటకు (మొక్కజొన్న)అనుకూలంగా ఉంట్నుదని తెలియచేసారు. రాశి అమజ్ సాగు చేసిన రైతులు మాట్లాడుతూ అధిక వర్షాలను తట్టుకుని మిగిలిన రకాల కంటే అధిక కాపు ఉండి, ఎక్కువ కాయలు ఉండి పెట్టుబడి కూడా తక్కువగా ఉన్నదని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డిస్టిబ్యూటర్ రవి హైబ్రిడ్ సీడ్స్ రమేష్ గారు, డీలర్స్ వినాయక ట్రేడర్స్ సురేందర్ గారు గ్రామ పెద్దలు కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రూప్ వన్ ఫలితాల్లో సత్తా చాటిన రైతుబి ll6 ర్యాంక్


ారేపల్లి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

మధ్యతరగతి కుటుంబానికి చెందిన సురేష్ బాబుసివిల్స్ లక్ష ్యంగా శ్రమిస్తూ గ్రూప్1 ఉద్యోగాల్లో విజయం సాధించాలని తపనతో చేసిన కృషి ఫలితంగా ఎట్టికేళ్లకు తాను ఎంచుకున్న లక్ష్యాన్ని చేదించగలిగాడు సింగరేణి మండలం గేట్ రేలకాయలపల్లి పంచాయతీ ఫైల్ తండా అతని స్వగ్రామం తల్లిదండ్రులు మంగ్యా లక్ష్మీ ్మలు. తండ్రి సన్నకారు రైతు కావడంతో తమ పిల్లలను ఉన్నత స్థాయిలో తీసుకెళ్లాలని కల నెరవేరింది.



ఖమ్మం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా ప్రస్తుతం పనిచేస్తున్నాడు. గ్రూప్1 ఫలితాల్లో రాష్ట్ర స్థాయి 116వ ర్యాంకు, ఎస్టీ కేటగిరీ విభాగంలో " ఆరో ర్యాంకు సాధించి డీఎస్పీ పోస్టుకు ఎంపి కయ్యారు. ప్రాథమిక విద్య ఆశ్రమపాఠశాలల్లో చదువుకున్న సురేశ్ 2012 డీఎస్సీలో జీవ శాస్త్ర విభాగంలో జిల్లాలో మూడో ర్యాంకు సాధించారు. 2013నుంచి సివిల్స్ పై దృష్టి సారించి ఆ తర్వాత పూర్తి స్థాయిలో గ్రూప్ 1 విజయం పొందారు.. తెలుగు మీడి యంలో చదువుకున్న సురేశ్ కృషి పట్టుదల ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి తన కలను నెరవేర్చుకున్నాడు . గ్రామస్తులు మండల వాసులు సురేష్ బాబు అభినందనలు తెలిపారు.

## గంగారంలో ఘనంగా చాకలిఐలమ్మ వేడుకలు



**సత్తుపల్లి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :**

సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలో తెలంగాణ వీరనారి పోరాట యోధురాలు స్వర్గీయ చిట్యాల ఐలమ్మ 130 జయంతివేడుకలుశుక్రవారంఘనంగా నిర్వహించారు. గ్రామంలో చాకలి ఐలమ్మ భవనం నందు జరిగినచిట్యాల ఐలమ్మ జయంతి కి ముఖ్యఅతిథిగా గంగారం గ్రామ అభివృద్ధి ప్రదాత , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) పాల్గొన్నారు. పోరాట యోధురాలు ఐలమ్మ గురించి మాట్లాడుతూ ఆనాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూమికోసం ,భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటంలో ఐలమ్మ కీలక పాత్ర పోషించారు అని కొనియాడారు. ఈ వేడుకల్లో చాకలి ఐలమ్మ వేషధారణలో చిన్నారి కొండపల్లి వేక్షశ్రీ సూపర్లను ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో గంగారం గ్రామ ప్రజలు , వివిధ కుల సంఘాల నాయకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉల్లాస్ కార్యక్రమానికి పుస్తకాలు పంపిణీ



**కల్లూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**

ప్రభుత్వం చేపడుతున్న ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా నిరక్షరాస్యులను అక్షరాసులుగా చేసేందుకు చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి వయోజనులకు వివో ఏ లకు వివో లకు పుస్తకాలను ఏపిఎం అశోక రాణి శుక్రవారంపంపిణీ చేశారు. గ్రామాల్లో నిర్వహించిన సర్వే ప్రకారం ఆయా గ్రామాల్లో 2765 మంది నిరక్షరాశులు ఉండగా 275 మంది వాలంటీర్లు 29 గ్రామ సమైక్యలలో అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఏపీఎం పేర్కొన్నారు. లు వివోఏలు వివో లు ఆధ్వర్యంలో వాలంటీర్లు విద్యను బోధించేందుకు పుస్తకాలు ద్వారా సిద్ధం చేశారు. కల్లూరు మండలాన్ని జిల్లాలో ముందుండే భాగంగా కృషి చేస్తున్నామని 2026 ఫిబ్రవరి కల్లా పూర్తి చేసి మార్చిలో నేర్చుకున్న వారికి పరీక్షలు నిర్వహించబోతున్నట్లు పేర్కొన్నారు

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



**కల్లూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**

కల్లూరు లోని సబ్ డివిజన్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో మడమ తిప్పని పోరాట యోధురాలు అని గుండె ధైర్యం కలిగిన మహిళ వీరనారి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి, ఏన్కూరు శేషగిరిరావు, పెనుబల్లి శ్రీమన్నారాయణ ,తల్లాడ ఎంఈఓ దామోదర్ ప్రసాద్ లతోపాటు సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోధకులు ఆయా పోస్టులకు తరలివచ్చిన అభ్యర్థులు



**కల్లూరు, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:**

కల్లూరు లోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్దకు శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు బారులు తీరి ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. తల్లాడ, ఏన్కూరు, పెనుబల్లి, వేంసూరు మండలాలకు చెందిన అభ్యర్థులు సుమారుగా 400 మంది పాల్గొన్నారు. ఆయా మండలాల పరిధిలోని బోధకులు ,ఆయా, 8 పోస్టులకు మొత్తం 400 మంది హాజరైనట్లు సమాచారం. అభ్యర్థులు చంటి పిల్లలతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇంటర్వ్యూలో పాల్గొనేందుకు వరుస క్రమంలో నిలబడి ఉన్నారు. కూర్చునేందుకు బల్లలు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయలేదని అభ్యర్థులు తెలిపారు చెట్ల కిందనే కూర్చొని ఇంటర్వ్యూలకు పాల్గొన్నారు. భర్త సంకలో పిల్లలు ఎత్తుకొని ఉండటం భార్య వరుస క్రమంలో నిలవబడి ఉండటం కనబడింది. మూడో సంవత్సరం నుండి 5వ సంవత్సరం వరకు పిల్లలకు విద్యాబోధన చేసేందుకు ఈ కేంద్రాలు ప్రారంభించబోతున్నట్లు వారు తెలిపారు. పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా ఈ కేంద్రాలు త్వరలో ప్రారంభించి విద్యాబోధన చేసేందుకు ఈ కేంద్రాలు ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అజయ్ యాదవ్ పర్యవేక్షణలో తహసిల్దార్లు కరుణాకర్ రెడ్డి, శేషగిరిరావు, శ్రీనివాసరావు లతోపాటు తల్లాడ ఎంఈఓ దామోదర్ ప్రసాద్, సబ్ కలెక్టర్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి...

### - మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్లో ఎమ్మెల్యే



**సత్తుపల్లి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని దీనిలో భాగంగావిద్యార్థులకు కాస్మోటిక్, మెస్ ఛార్జీలు భారీ ఎత్తున పెంచడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు అన్నారు. సత్తుపల్లి ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కళాశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే దంపతులు హాజరై పై విధంగా అన్నారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం పెద్ద ఎత్తున ఖర్చు చేస్తుందని ప్రతి విద్యార్థిని మంచిగా చదువుకొని కళాశాల, తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని వారు కోరారు. విద్యార్థులకు ఏ అవసరం వచ్చినా తాము మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. కళాశాలలో విద్యార్థులకు వసతి సౌకర్యాల కోసం కోటి 20 లక్షల రూపాయలతో అదనంగా నూతన గదులు నిర్మిస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర్నుంచి సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ కళాశాలలో, ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి కొరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని వారన్నారు. విద్యార్థిని తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయటం వల్ల చాలా సంతోషంగా ఆనందోత్సవంతో ఉన్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మొగిలి జానకి, పింగళి శామ్యూల్, తల్లిదండ్రులు విద్యార్థులు హాజరైన వారిలో ఉన్నారు. విద్యార్థులతో బతుకమ్మలు ఆడిన ఎమ్మెల్యే... ప్రభుత్వ జూనియర్ మహిళా కళాశాలలో శుక్రవారం ఏర్పాటుచేసిన బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానందు విజయ్ కుమార్లు విద్యార్థులు ఉపాధ్యాయులతో ఆడి పాడారు . బతుకమ్మ లను వివిధ రకాల పూలతో అలంకరించి ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి,మహిళ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ఎమ్మెల్యేదంపతులతో కలిసి బతుకమ్మ పాటలతోఆడి పాడి నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కళాశాల అభివృద్ధి చైర్మన్ జానకి, కాంగ్రెస్ నాయకులు శామ్యూల్ తదితరులు హాజరయ్యారు.




## కిష్టారం ఓసీలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు..

### - హాజరైన ఎమ్మెల్యే దంపతులు...

**సత్తుపల్లి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:**



సత్తుపల్లి పట్టణంలోని కిష్టారం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎంవి నరసింహారావు , మేనేజర్ బుడగం రామకృష్ణ ల ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమారులు శుక్రవారం హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఓసి లో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దంపతులు ప్రారంభించి స్వయంగా భక్తులకువడ్డించారు. ఈ కార్యక్రమంలోఐఎన్టీయూసీ బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్ , ఫిట్ సెక్రటరీ బాలాజీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో నవరాత్రులలో తొమ్మిది రోజులు పూజలు నిర్వహించి , దసరా సంబరాలు చేసుకోవాలని తెలియజేశారు. అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ సింగరేణి ఉద్యోగుల కుటుంబ సభ్యులపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్ , సీతారామరాజు , రామారావు ( ఫిట్ సెక్రటరీ , జే.వి.యర్ ఓసి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె. వి.ఆర్ సి.హెచ.పి ) , చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సుదర్శన్ , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కోటి ,ఆవునూరి.రాజేశ్వరరావు , డి.శ్రీనివాస్ , అఫ్రోజ్ , రాంసాగర్, నజీర్, అన్వర్, హమీద్ , కొమురయ్య , గుడిపల్లి శ్రీనివాస్ , అజ్మత్ , మేడిపల్లి శ్రీనివాస్ , ఏం.రాజశేఖర్ , తిరుమల రావు , జి.అరుణ్ ప్రకాష్ , బాజీ , సాహెబ్ , పొట్టి కిరణ్ , రామచందర్ , నరేందర్ , వి. శ్రీనివాస్ , శ్రీకాంత్ , రాజేందర్ , శ్రీధర్ , షద్రక్ బాబు , ఇతర ముఖ్య నాయకులు , ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## ఆర్టీసీబస్సులలో ప్రయాణించండి బహుమతులు పొందండి...

### - డిపో మేనేజర్ సునీత

**సత్తుపల్లి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:**



రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రయాణికులకు ఆకర్షణీయమైన బహుమతులను ప్రవేశపెట్టింది. దసరా పర్వదినం సందర్భంగా డీలక్స్, సూపర్ లగ్జరీ, లహరి నాన్ ఎసి ,మరియు అన్ని రకాల ఏసి బస్సులలో ప్రయాణించిన ప్రయాణికులకు లక్కీ డిప్ ద్వారా ప్రత్యేక బహుమతులు అందించనున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ ఊటుకూరి. సునీత శుక్రవారం పత్రికలకు తెలిపారు. సెప్టెంబర్ 27 వ తారీఖు నుండి అక్టోబర్ 6 వ తేదీ వరకు ఏ రోజైనా ప్రయాణం చేసి టికెట్ వెనకాల మీ పేరు, ఫోన్ నెంబర్లు రాసి బస్ స్టేషన్లలో ఏర్పాటుచేసిన లక్కీ డిప్ బాక్స్ లలో వేయాలని ఆమె కోరారు. ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదేశానుసారం, ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్ సూచనలతో సత్తుపల్లి, వి. ఎం.బంజర, కల్లూరు, అశ్వరావుపేట బస్టాండ్లలో ప్రత్యేకంగా లక్కీ డిప్ బాక్సులను ఏర్పాటు చేసినట్లు ఆమె వివరించారు. రీజియన్ పరిధిలో లక్కీ డిప్ ద్వారా మూడు బహుమతులు అందించనున్నట్లు ఆమె వివరించారు .మొదటి బహుమతి 25వేల రూపాయలు, రెండవ బహుమతి 15వేల రూపాయలు, మూడవ బహుమతి 10 వేల రూపాయలు గా ఉన్నతాధికారులు నిర్వహించడం జరిగిందని, దసరా పండుగ వేళ ప్రయాణికులు ఆర్టీసీ బస్సులలో(డీలక్స్, సూపర్ లగ్జరీ, లహరి నాన్ ఎసి, అన్ని రకాల ఏ.సి బస్సులలో) ప్రయాణించి ప్రత్యేక బహుమతులు పొందవచ్చునని డిపో మేనేజర్ సునీత తెలిపారు.

## చాకలి ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

### బిజేపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు చావా కిరణ్ వెల్లడి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:*

చాకలి ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తితో సమస్యల పరిష్కారానికి యువత ముందుకు సాగాలని బిజేపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్‌వెల్లడించారు. చాకలి ఐలమ్మ జీవితం నేటి యువతకు ఆదర్శమని ఆయన చెప్పారు. శుక్రవారం నేలకొండపల్లి నందు తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పెట్రోల్ బంక్ సెంటర్ నందు గల చాకలి ఐలమ్మ విగ్రహానికి బిజేపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల బిజేపి అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన తొలి భూ పోరాటంలో చాకలి ఐలమ్మ కీలకపాత్ర పోషించారని ఆయన చెప్పారు. భూస్వాములకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేసి భూ పోరాటంకు చాకలి ఐలమ్మ నాంది పలికారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర నాయకులు తక్కెళ్ళపల్లి నరేందర్, బిజేపి మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్. షరీఫుద్దీన్, బిజేపి జిల్లా నాయకులు మన్నే కృష్ణారావు, భవనాసి దుర్గారావు, మండల బిజేపి ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు. బాజా రామకృష్ణ. మండల ప్రచార సూరేపల్లి జ్ఞానరత్నం, మండల బిజెపి నాయకులు సయ్యద్ మోహినుద్దీన్, అల్లి భూలక్ష్మి ్మ, కందరబోయిన గోపి, పిట్టల సూరిబాబు, మన్నె రాధాకృష్ణ, గడ్డం వెంకటేశ్వర్లు, పుట్టా సత్యనారాయణ, ఎలిగేటి నరసింహారావు ఎలిగేటి వెంకటేష్ రాపల్లి కొండలరావు, గుండెపోగు క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలుపొందాలి

### రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుంబూరి దయాకర్ రెడ్డి వెల్లడి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:*

స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుపొందే విధంగా కాంగ్రెస్ శ్రేణులు సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుంబూరి దయాకర్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి, అమ్మగూడెం గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తుంబూరి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నదని ఆయన చెప్పారు. పాలేరు శాసనసభ్యులు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో నియోజవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని ఆయన అన్నారు. ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ దే విజయం కావాలని ఆయన చెప్పారు. అందుకు ప్రతీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్.జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు, నెల్లూరి భద్రయ్య, మామిడి వెంకన్న, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, బచ్చల కూరి నాగరాజు, నంబూరి రామారావు, ఆరెకట్ల గురవయ్య, జెర్రిపోతుల సత్యనారాయణ, అడపాల రామారావు, కుక్కల హనుమం తరావు, కడియాల నరేష్ , రాయపూడి నారాయణరావు, గుడిబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



## అక్టోబర్ 6న జరుగునున్న రైతు సంఘం డివిజన్ మహాసభలను జయప్రదం చేయండి

### తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు పిలుపు!!

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:*

అక్టోబర్ 6వ తేదీన కూసుమంచి లోని ఎస్సార్ ఫంక్షన్ హాల్ లో జరిగే తెలంగాణ రైతు సంఘం పాలేరు డివిజన్ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరావు పిలుపు నిచ్చారు. శుక్రవారం నేలకొండపల్లి లోని రావెళ్ల సత్యనారాయణ భవనం నందు తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షుడు ఇంటూరి అశోక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యల పరిష్కారం పట్ల తీవ్ర నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. గతంలో ప్రభుత్వం నియమించిన స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయకపోవడంతో పాటు రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఉత్పత్తులకు కనీస మద్దతు ధరలను కూడా చెల్లించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పట్ల ప్రభుత్వాలు నిరక్ష ్యంతో పాటు వివక్ష చూపిస్తున్నాయని మండపడ్డారు. గత ఏసంగిలో రైతులు విక్రయించిన ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్ను నేటికీ చెల్లించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అర్హత ఉన్న రెండు లక్షల రైతు రుణమాఫీ అందక రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని సరిపడా యూరియాను సకాలంలో అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మహాసభలో రైతుల ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యచరణను రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పోతినేని సుదర్శన్ రావు, టీ సాగర్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారన్నారు. మహాసభలకు ఎంపికైన ప్రతినిధులు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మంతరావు, కూసుమంచి మండల అధ్యక్షుడు బిక్కసాని గంగాధర్, నేలకొండపల్లి మండల కార్యదర్శి రచ్చ నర్సింహారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తోటకూరి రాజశేఖర్, దండా సూర్య నారాయణ, వాసంశెట్టి నరసయ్య, యలమద్ది లెనిన్ తదితరులు పాల్గొన్నారు.



## దుర్గాదేవికి ప్రత్యేక పూజలు

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:*

దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల లో భాగంగా శుక్రవారం ధనలక్ష్మి ్మ అవతారంలో అమ్మ వారు దర్శనమిచ్చారు. ప్రతీ మండపంలో దుర్గాదేవి కి నగదుతో అలంకరించారు. మహిళ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలం లోని మోటాపురం లో జరిగిన కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, కాంగ్రెస్ మండల నాయకులు రావెళ్ల కృష్ణారావు, బెల్లం వాసు, టీడీపీ నాయకులు భాగం మురళీ తదితరులు పాల్గొన్నారు.




## జీళ్లచెరువులో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు..

### అమ్మవారికి రూ.16.50 లక్షలతో అలంకర

### కుంకుమ పూజకు హాజరైన మహిళలు

*కూసుమంచి, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలం జీళ్లచెరువు గ్రామంలో శరన్నవరాత్రులు ఉత్సవాలను భక్తులు అత్యంత వైభవంగా జరుపుకుంటున్నారు.. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ధనలక్ష్మి ్మ అవతారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. ధనలక్ష్మి ్మకి భక్తులు ఘనంగా పూజలు



చేశారు. రూ.9లక్షలతో అమ్మవారికి అలంకరణ జీళ్లచెరువు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తి భజనమండలి ఆధ్వర్యంలో కొత్త బజార్లో ఏర్పాటు చేసిన కనకదుర్గ మండపం వద్ద అమ్మవారికి రూ.9లక్షలతో అలంకరించారు. 500, 100, 50, 20 నోట్లు, 10, 5 రూపాయల కాయిన్లతో అలంకరించారు. అనంతరం ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం రాత్రి ఏర్పాటు చేసిన కుంకుమ పూజకు భారీగా మహిళలు హాజరైయ్యారు. అర్చకులు చిలకమర్రి స్వామినాథ్ ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. రూ.7.50 లక్షలతో అలంకరణ..గ్రామంలోని రామాలయం బజారులో శ్రీ శ్రీ రామభక్త భజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కనకదుర్గ మండపం వద్ద నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఐదవరోజు ధనలక్ష్మి ్మ అవతారంలో భాగంగా అమ్మవారికి రూ.7.50 లక్షలతో అమ్మవారికి అలంకరణ చేశారు. అనంతరం ప్రత్యేకంగా పూజలు చేసి తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు.

## బైరవునిపల్లిలో ఘనంగా మహాచండీ హోమం

### దేవీ నామస్మరణ తో పులకించిన ప్రాంగణం

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:*

బైరవునిపల్లి గ్రామంలో శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయం నందు శుక్రవారం మహాచండీ హోమం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు జొన్నాభట్ల ప్రసాదశాస్త్రి ఆధ్వర్యంలో మహాచండీ హోమం క్రతువు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం అంతా దేవీ నామ స్మరణతో పులకించింది. దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు చండీ అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ (చెర్మన్ గోళ్ల శ్రీనివాసరావు,కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కడారు వెంకటేశ్వరావు, పోలంపల్లి పిచ్చయ్య, మరికంటి రమేష్, గండు సైదులు, బొల్లం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





# నమ్మినవారే నెట్టేట ముంచారు

**మామయ్యే అని నమ్మితే మోసం చేశాడు**

**బాధితురాలు రాణి కన్నీటి పర్యంతం**

**నమ్మినవారే నెట్టేట ముంచారు**

**ప్రైవేట్ ఫైనాన్స్ మాయజాలంలో అమాయక మహిళలు బలి పశువులు**

**సంతకాల ఫోర్జరీ చేసి వితంతువు పేరుతో లక్షల్లో లోన్లు**

**మామయ్య మధు, సాక్ష్యం సాంబపై ఆరోపణలు**

**స్పందన ఫైనాన్స్ సంస్థ పేరు ప్రస్తావన**

**నిజం తెలిసి షాక్ అయిన బాధితురాలు**

**న్యాయం లేకపోతే పోలీసులను ఆశ్రయిస్తా హెచ్చరిక**

చంద్రుగొండ, ప్రభాతవార్త:
మండలంలో ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల మాయజాలం రోజు రోజుకి పెరిగిపోతోంది. అమాయకులు తెలియకుండానే అప్పుల బారిన పడుతూ బలి పశువులవుతున్నారు. తాజాగా చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం గ్రామానికి చెందిన ఇనగంటి రాణి అనే వితంతువు షాకింగ్ ఆరోపణలు చేసింది. రాణి తెలిపిన వివరాల ప్రకారం – తన మేనమామ మధు, సాంబ అనే వ్యక్తి సహకారంతో, ఆమె సంతకాలను ఫోర్జరీ చేసి ఆంధ్రప్రదేశ్ తిరువూరులోని "స్పందన ప్రైవేట్ ఫైనాన్స్"లో తన పేరున లోన్ తీసుకున్నారు. గత సంవత్సరం మామయ్య మాట నమ్మి ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్, ఐడీ కార్డులు ఇచ్చిన రాణి, తన ఖాతాలో జమ అయిన రూ.40,436 మొత్తాన్ని మామయ్య చెప్పినట్లే వెంటనే తీసి అప్పగించింది. ఇటీవల అనారోగ్యం కారణంగా ఆమె ఆపరేషన్ చేయించుకోవాల్సి రావడంతో స్థానికంగా లోన్ కోసం "క్రిష్ ఫైనాన్స్" వద్దకు వెళ్లగా, తన పేరుతో అప్పటికే మరో లోన్ ఉందని, సివిల్ స్కోర్ పడిపోయిందని, అందువల్ల లోన్ ఇవ్వలేమని షాకింగ్ సమాచారం అందింది. ఈ విషయమై మామయ్యను నిలదీయగా తప్పించుకోవడమే తప్ప సమాధానం రాలేదని రాణి తెలిపింది. "నాకు భర్త లేడు, ఇద్దరు పిల్లలతో కష్టాల మధ్య జీవనం సాగిస్తున్నాను. మామయ్యే అని నమ్మి నన్నే మోసం చేశారు. న్యాయం జరగకపోతే పోలీసులను ఆశ్రయిస్తాను" అంటూ కన్నీటి పర్యంతమైంది. గ్రామస్తులు మాట్లాడుతూ – ఇదొకే ఘటన కాదని, ఇప్పటికే మండలంలో ఇలాంటి మోసాలు చాలానే జరిగాయని, కొందరు దళారులు ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలకు అండగా నిలిచి అమాయకులపై అప్పులు మోపుతున్నారని ఆరోపించారు. పోలీసులు రంగప్రవేశం చేస్తే, పెద్ద ఎత్తున మోసాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని ప్రజలు అంటున్నారు. ప్రైవేట్ ఫైనాన్స్ అధికారులను కూడా విచారించి నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## షీ టీమ్స్‌పై అవగాహన సదస్సు

కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకి కొత్తగూడెంలో ఉన్నటువంటి పెనుబల్లి ప్రైమరీ స్కూల్లో, సింగరేణి డిగ్రీ కాలేజీ పిల్లలకు జరిగే ట్రైనింగ్ సెషన్ లో భాగంగా డ్రగ్స్ వలన కలిగే నష్టాలు, పోక్సో చట్టం పై, మహిళలపై, పిల్లలపై జరిగే నేరాలపై , సైబర్ క్రైమ్స్ పైన అవగాహన కల్పించడం జరిగింది. షీ టీం ఎస్ఐ రమాదేవి, 2 టౌన్ ఎస్ఐ మనిషా లు మాట్లాడుతూ . డ్రగ్స్ వినియోగించిన, కొన్నా, అమ్మినా, తీసుకోమని ప్రోత్సహించిన, ట్రాన్స్పోర్ట్ చేసిన వారిపైన కఠిన చర్యలు తీస్కుంటామని, మహిళలని, పిల్లలని ఎవరైనా ఏ విదంగాఅయినా ఇబ్బంది పెట్టినా షీ టీమ్ ని గాని, పోలీస్ స్టేషన్ గాని నిర్భయంగా సంప్రదించాలని కోరారు. మహిళలకి ఎవరైనా ఇబ్బంది కలిగిస్తే కంప్లైంట్ ఇవ్వాలనుకుంటే కొత్తగూడెం షీ టీమ్ ఫోన్ 8712682131కి కాల్ చేయగలరు అని తెలిపారు ఎమర్జెన్సీ సమయంలో 100 కి కాల్ చేయగలరు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డిగ్రీ కాలేజీ టీచర్ , పెనుబల్లి గ్రామస్తులు, షీ టీమ్ ఏ ఎస్ ఐ నాగయ్య, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## డ్రైవర్లు నిత్యం తమ వాహనాల కండీషన్‌ను తనిఖీ చేసుకుంటూ ఉండాలి

**పోలీసు వాహనాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:
పోలీస్ శాఖలో పనిచేసే డ్రైవర్స్ నిత్యం తమ వాహనాల కండీషన్ ను తనిఖీ చేసుకుంటూ ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లా పోలీస్ శాఖలో వినియోగిస్తున్న వాహనాలను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇట్టి వాహనాల డ్రైవర్లకు పలు సూచనలను చేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే క్రమంలో వాహనాల కండిషన్ ఎప్పటికప్పుడు మంచిగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. విధుల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, డ్రైవింగ్ చేసే సమయాల్లో పాటించే నియమ నిబంధనలను కచ్చితంగా అనుసరించాలని తెలిపారు. అకస్మాత్తుగా వాహనం ఆగిపోయినప్పుడు



సమయస్ఫూర్తితో వ్యవహరించి అట్టి ఆటంకాలను నివృత్తి చేసుకోగలిగేలా కనీస పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు. క్రమశిక్షణతో, నిబద్ధతతో పని చేసే వారికి పోలీస్ శాఖలో మంచి పేరు లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ మోటారు వాహనాల అధికారి సుధాకర్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, హోమ్ గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తక్కువ ధరకు బంగారం ఇస్తామంటూ మోసం

**నగరంలో సంచరిస్తూ ప్రజలను బురిడీ కొట్టిస్తున్న ముఠా**

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త
దొరికిన బంగారు బిస్కెట్ తక్కువ ధరకే ఇస్తామంటూ నమ్మబలికి నకిలీ బంగారంతో ప్రజలను మోసం చేస్తుంది ఓ ముఠా. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ మోహన్ బాబు తెలిపారు. పథకం ప్రకారం ఓ అపరిచిత మహిళ ముందు వెళ్తూ ఆమె చేతిలోని ప్యాకెట్ జారవిడిచి ఆపై ఆమే ప్యాకెట్ తెరిచి బంగారు బిస్కెట్ దొరికిందని చెబుతుండగా మరో వ్యక్తి వచ్చి బంగారు బిస్కెట్ విలువ లక్షల్లో ఉంటుందని నమ్మిస్తారని, ఇదంతా నిజమేనని నమ్మిన ఓ మహిళ తన వద్ద ఉన్న రెండు తులాల బంగారు గొలుసు, రూ.10వేల నగదును అపరిచిత మహిళకు ఇవ్వడమే కాక మిగతా నగదు తెచ్చి ఇస్తానని చెప్పి మోస పోయిందని, ఇందుకు సంబంధించి బాధితురాలు చేసిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మహిళ ఫిర్యాదు అనంతరం విచారణ జరిపి కొన్ని ప్రాంతాల్లో సీసీ ఫుటేజ్ లను పరిశీలిస్తే ముఠా సభ్యులు కనిపించారని, వీరిని ఎవరైనా గుర్తు పడితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఫొటోలోని నిందుతులు ఎక్కడైన కనిపిస్తే ఖమ్మం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ సెల్ నెంబర్ 8712659115, డయల్ 100కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.







## జల్ సంచయ్ జన్ భాగీదారీలో జిల్లాకు ప్రత్యేక గుర్తింపు

**జిల్లాకు రూ. 25 లక్షలు నగదు బహుమతి**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం , సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:
దేశవ్యాప్తంగా వర్షపు నీటి సంరక్షణ కార్యక్రమాల్లో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలవడం మరియు జిల్లా కు ప్రత్యేక గుర్తింపు రావడం గర్వకారణమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న "జల్ సంచయ్ జన్ భాగీదారీ – 1.0" కార్యక్రమం కింద భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రత్యేక గుర్తింపు పొందడం, రూ.25 లక్షల నగదు బహుమతి లభించడం గర్వించదగిన విషయం అని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో 32000 నిర్మాణాలు చేపట్టి, 29103 నీటి సంరక్షణ పనులు పూర్తి చేయడం జరిగింది అని తెలిపారు. ఇంకుడు గుంతలు, నీటికుంటలు, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్, ఊట చెరువులు వంటి వర్షపు నీటి సంరక్షణ పనులు కేవలం గ్రామీణ ప్రాంతాలనే కాకుండా పట్టణ ప్రాంతాలకు కూడా ఉపయుక్తం అవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ పనులు, పంట నీటి కుంటలు వంటి కార్యక్రమాల్లో కూడా వర్షపు నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇచ్చిన ఫలితమే ఈ గుర్తింపు అని ఆయన వివరించారు. జిల్లా ప్రజల సహకారం, స్థానిక సంస్థల భాగస్వామ్యం, గ్రామీణ అభివృద్ధి సంస్థల కృషి వలన ఈ విజయాన్ని సాధించగలిగామని కలెక్టర్ అభినందించారు. నీటి వనరుల సంరక్షణ, భూగర్భ జలాల నిల్వ పెంపు, పంటల ఉత్పాదకతలో స్థిరత్వం సాధించడంలో ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు. భవిష్యత్తులో మరింత విస్తృతంగా వర్షపు నీటి సంరక్షణ పనులను కొనసాగించి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నీటి వనరుల పరిరక్షణలో దేశానికే ఆదర్శంగా నిలిచేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఈ సందర్భంగా తెలిపారు.

## వీర వనిత చాకలి ఐలమ్మ పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి - కలెక్టర్ అనుదీప్

**వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి ఘనంగా**

**సమాజహితం కోసం పోరాటం చేసిన మహనీయురాలు**

**ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచిన చాకలి ఐలమ్మ**

ప్రభాతవార్త, ఖమ్మం, సెప్టెంబర్26




వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. వైరా రోడ్డులోని ప్రభుత్వ వైద్య కళాశాల ఎదురుగా ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద శుక్రవారం జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలోని అసమానత్వానికి ఎదురొడ్డి, జమీందార్ల పాలనలో వెట్టిచాకిరికి వ్యతిరేకంగా నిర్భయంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి, ప్రజల హక్కుల సాధనకు ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి ఆదర్శమని చెప్పారు. ప్రభుత్వం ఆమె స్ఫూర్తిని స్మరించుకునే భాగంగా జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తోందని, కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి ఆమె పేరు పెట్టడం ద్వారా గౌరవం తెలిపిందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, బీసీ సంఘాల నాయకులు, కార్పొరేటర్లు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# బతుకునిచ్చే బతుకమ్మ..

- బతుకమ్మ అంటే ఏమిటి?
- ఎవరు ఎవరికి బ్రతుకునిస్తున్నారు..?
- తెలంగాణ చరిత్రకు, సంస్కృతికి అద్దం పట్టే పండుగ

## బతుకమ్మ

కొత్తగూడెం, ప్రభాతవార్త:



2000 సంపూర్వం శాతవాహనుల కాలం నుంచే బతుకమ్మ ప్రస్తావన ఉన్నది. ఆ కాలం లో 18 రకాల వృత్తులు ఉండేవి: కోలికులు, తిలపిసకులు,దమ్మిహలు, మూలకారులు, మాలకారులు, ఓద యాంత్రికులు, కమ్మకారులు, తెన కారులు,కులరికులు, ఆవేసనులు, సువన్నకారులు, మణికారులు, వడకులు, సెలవడ్కులు, చమ్మకరులు, వదికులు, పూస కారులు ఉండేవారు వీరి యొక్క జీవన మనుగడకు వృత్తులకు నీటి తో ప్రత్యక్షంగా,పరోక్షంగా సంబంధం ఉన్న చెరువు ఆ ప్రాంత ప్రజలకు బ్రతుకును ఇస్తుంది కాబట్టి బతుకమ్మ అయింది.అయితే ప్రజలకు జీవన మనుగడకు నీరు ముఖ్యమైనది నీరు లేకుండా మానవ మనుగడ ను ఊహించలేం.ప్రతి నిత్యం గ్రామం లోని చెరువు యందు నీటిని ఉపయోగించటం ద్వారా చెరువు లోని నీరు కలుషితం అవుతుంది అందులో అనేకరకమైన సూక్ష్మ జీవులు, బాక్టీరియా,క్రిమి కాటకాలు చేరుతాయి. పూలను(బతుకమ్మను) నీటిలో నిమజ్జనం చేయటం ద్వారా నీటిలోని సూక్ష్మ జీవులు బాక్టీరియా క్రిమి కాటకాలను సంహరించే శక్తి పూలలోని ఔషధ గుణాలకు కలదు.ప్రపంచం లోని ప్రాచీన నాగరికతలు అన్ని నీరు ఉన్నదగ్గరే ఏర్పాటు అయినవి అంటే అతిశయోక్తి కాదు 1.సింధు నాగరికత(సింధు నది) 2.చైనా నాగరికత (హో యంగ్ హో/పసుపు నది) 3. ఇరాక్/ మెసపటోమియా నాగరికత (ట్రైగ్రిస్, యూఫ్రేటీస్ నదుల మధ్య) 4. ఈజిప్టు నాగరిక (నైలునది) ఇలా చారిత్రక ఆనావాళ్లు చూసిన నీరు లేనిదే జీవన మనుగడ లేదు అని తేటతెల్లం అవుతుంది. ప్రపంచం లో ఎటువంటి మతం పుట్టకముందే భారత దేశంలోని ప్రజలు ప్రకృతిని పూజించారు అందుకే మనల్ని ప్యాగన్స్ అంటారు.

### బతుకమ్మ చారిత్రక నేపథ్యం

బతుకమ్మ పై అనేకమైన ఊహాగానాలు,చరిత్రలు, మౌఖిక సాహిత్యం అందుబాటులో ఉంది అయితే అడపా సత్యనారాయణ గారు రాసిన తెలంగాణ చరిత్ర సంస్కృతి పుస్తకం లో బతుకమ్మ గురించి విస్తారంగా వివరించారు.శాతవాహనుల కాలం లో హాలుడు రాసిన గాధ సప్తసతి లో గౌరమ్మ(బతుకమ్మ) యొక్క ప్రస్తావన అనేకమార్లు ఉన్నది అంటే శాతవాహన రాజులు 2000 సం" క్రితమే తెలంగాణ ను పరిపాలించిన వంశం. అంటే బతుకమ్మ చరిత్ర రెండువేల సంవత్సరాలు అన్న మాట...!ఇక్ష్వాకుల కాలం లో హారతి అనే దేవత పూజ బతుకమ్మను పోలి ఉంది.5వ శతాబ్దం లో తెలంగాణ ను పరిపాలించిన మాధవవర్మ యొక్క పేరు,చరిత్ర అనేక బతుకమ్మ పాటలలో ప్రస్తావించటం జరుగుతుంది.కాకతీయుల కాలం నుంచి బతుకమ్మ కు అద్వితీయమైన గుర్తింపు వచ్చిందని చెప్పవచ్చును. ముఖ్యంగా రుద్రమదేవి కాలం లో యాదవరాజు పై యుద్ధం గెలిచాక బతుకమ్మ పండుగ కాకతీయ సామ్రాజ్యం లో అద్భుతమైన సంబరాలు జరిగాయని చెప్పవచ్చు. పైగా కాకతీయుల కాలం లో వందల సంఖ్య లో గొలుసుకట్టు చెరువులను తవ్వించారు.బతుకమ్మ ప్రాశస్త్యం శాతవాహనులు, ఇక్ష్వాకులు,విష్ణు కుండనీలు, చాళుక్యులు,కాకతీయులు, పద్మనాయకులు, కుతుబ్ షాహీలు, అసఫ్ జాహీల కాలంలో బతుకమ్మ పరంపర కొనసాగుతూ వచ్చింది.తెలంగాణ ను పరిపాలించిన కుతుబ్ షాహీల రాజులలో మల్కిభరాముడిగా బిరుదు ఉన్న ఇబ్రహీం కుతుబ్ షా పేరు అనేక బతుకమ్మ పాటలలో కలదు(తెలుగు సాహిత్యాన్ని పోషించిన రాజు,కవి).బతుకమ్మ జనపథము 18వ శతాబ్దం వరకు కూడా ఇది మౌఖిక సంప్రదాయాన్నికలిగి ఉంది.1750 లో కంచనపల్లి నరసింహదసు పద్యాలలో బతుకమ్మ గురించి వివరించారు.పార్వతీదేవి శక్తిని, లక్ష్మీదేవి సంపదను, సరస్వతి దేవి విద్యను ఇవ్వాలని త్రిశక్తులను పూజిస్తారు.వీరితో పాటు త్రిమూర్తులను కూడా పూజిస్తారు.

### పూవ్వులు

తంగేడు, తామర,గుమ్మడి ,గునుగు ,కట్ల, బీర, బోగాడబంతి, సీతజాడ, లిల్లీ ,కనకాంబరాలు,మందరం, పారిజాతం, రుద్రాక్ష,బంతి పూలతో పాటుటేకు ఆకు, తామర ఆకులను వాడుతారు.

### బొడ్డెమ్మ పండుగ

ఈ పండుగ కేవలం తెలంగాణ లోని కన్నెపిల్లలు,చిన్న పిల్లలు మాత్రమే చేసుకునే పండుగా. భాద్రపద మాసం లో బహుళ పంచమినాడు మొదలయ్యి అమావాస్య ముందు రోజు వరకు తొమ్మిది రోజులవరకు బొడ్డెమ్మను పూజిస్తారు. పండుగ మొదటి రోజున ఒక పీటమీద పుట్టమన్ను బతుకమ్మ ఆకారం లో త్రికోణం లో ఒక గోపురం లాగా నిర్మించి దాని చుట్టూ తంగేడు,కట్ల పువ్వులతో అలంకరిస్తారు. ఒక కలశాన్ని తయారుచేసి,పసుపు కుంకుమలతో పూజిస్తారు. బొడ్డెమ్మ పండుగ చివరిరోజున కలశం లో తొమ్మిదిరోజులు పోసిన బియ్యం తో పాయసం తయారు చేసి ఆరగింపు చేస్తారు.

### బతుకమ్మ

అశ్వయుజ మాసం లో జరిపే బతుకమ్మ పండుగ కేవలం తెలంగాణకు మాత్రమే ప్రత్యేకం, ఈ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతిక. తంగేడి పూలు,గునుగు పూలు,బంతి పూలు, చామంతి పూలు మొదలైన ఇతర పూలను గుమ్మడి ఆకులపై వరుసగా ఒకదానిపై మరొకటి పేర్చి బతుకమ్మ ను తయారు చేస్తారు. ఆ తరువాత పేర్చిన పూల పైన పసుపు తో తయారు చేసిన గౌరీ మాతను పెట్టి చుట్టూ దీపాలతో గౌరీ దేవిని కీర్తిస్తు పాడుతారు.

మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ ను పేరుస్తారు నైవేద్యం గా నువ్వులు, నూకలు సమర్పిస్తారు.

రెండవరోజు అటుకుల బతుకమ్మని పేర్చి ఉడకపెట్టిన పప్పు,బెల్లం,అటుకులు నైవేద్యం గా సమర్పిస్తారు. మూడవరోజు ముద్దపప్పు బతుకమ్మ గా పేర్చి తడిబియ్యం,పాలు,బెల్లం నైవేద్యం గా సమర్పిస్తారు నాల్గవ రోజు నానబియ్యం బతుకమ్మ గా పేర్చి తడిబియ్యం, పాలు, బెల్లం నైవేద్యం గా సమర్పిస్తారు ఐదవ రోజు అట్ల బతుకమ్మ ను పేరుస్తారు అట్లు ను నైవేద్యం గా సమర్పిస్తారు ఆరవరోజు అలిగిన బతుకమ్మ ప్రసాదం లేకుండా బతుకమ్మను ఆడి అలుకతీరుస్తారు. ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ ను పేర్చి బియ్యపు పిండిని వేపపండ్ల ఆకారంలో నైవేద్యం గా సమర్పిస్తారు ఎనిమిదవ రోజు వెన్నముద్దల బతుకమ్మ ను పేర్చి వెన్న,నువ్వులు,బెల్లం నైవేద్యం గా సమర్పిస్తారు తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ ను పేర్చి పెరుగన్నం, చింతపండు చిత్రాన్నం, నిమ్మకాయల చిత్రాన్నం,కొబ్బరి అన్నం,నువ్వుల అన్నం నైవేద్యం గా సమర్పిస్తారు.

బతుకమ్మ నిమజ్జనం తరువాత పళ్లెంలో తెచ్చిన నీటితో ఆడవారు ఇస్తినమ్మ వాయినం, పుచ్చు కుంటినమ్మ వాయినం అంటూ వాయినాలు ఇచ్చిపుచ్చుకుంటారు. తొమ్మిది రోజులు సమర్పించి వారు తీసుకునే నైవేద్యం లో అనేక పోషకవిలువలు కలిగి స్త్రీల శారీరక దృఢత్వానికి,రక్తినతను నివారించేవిగా ఉంటాయి. ఈ పండుగ వల్ల మాంగళ్య బలం,సంపద , క్షేమ లాభాలు సిద్ధిస్తాయని తెలంగాణ స్త్రీల నమ్మకం.

# విద్యపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి..

- మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్లో ఎమ్మెల్యే..

సత్తుపల్లి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :



రాష్ట్రంలో ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని దీనిలో భాగంగా విద్యార్థులకు కాస్మోటిక్, మెస్ ఛార్జీలు భారీ ఎత్తున పెంచడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు అన్నారు. సత్తుపల్లి ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కళాశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే దంపతులు హాజరై పై విధంగా అన్నారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం పెద్ద ఎత్తున ఖర్చు చేస్తుందని ప్రతి విద్యార్థిని మంచిగా చదువుకొని కళాశాల, తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని వారు కోరారు. విద్యార్థులకు ఏ అవసరం వచ్చినా తాము మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. కళాశాలలో విద్యార్థులకు వసతి సౌకర్యాల కోసం కోటి 20 లక్షల రూపాయలతో అదనంగా నూతన గదులు నిర్మిస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర్నుంచి సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ కళాశాలలో, ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి కొరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని వారన్నారు. విద్యార్థిని తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయటం వల్ల చాలా సంతోషంగా ఆనందోత్సవంతో ఉన్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మొగిలి జానకి, పింగళి శామ్యూల్, తల్లిదండ్రులు విద్యార్థులు హాజరైన వారిలో ఉన్నారు.

## - మాజీ ప్రధాని జయంతి వేడుకలు..

సత్తుపల్లి ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో మాజీ భారత దేశ ప్రధాని స్వర్గీయ మన్మోహన్ సింగ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు కళాశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మొగిలి జానకి, కాంగ్రెస్ నాయకులు పింగళి శామ్యూల్ కళాశాల సిబ్బంది విద్యార్థినులు తల్లిదండ్రులు హాజరైన వారిలో ఉన్నారు.



# విద్యార్థులు ప్రతిరోజు కళాశాలకు వెళ్లేలా చూడాలి

- మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల

## ప్రిన్సిపాల్ ఎన్.సత్యప్రకాష్

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26 :

ప్రతిరోజు విద్యార్థులు తప్పనిసరిగా కళాశాలకు వెళ్లేలా తల్లిదండ్రులు చూడాలని మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.సత్యప్రకాష్ అన్నారు. ఆయన శుక్రవారం కళాశాల ఆవరణలో పేరెంట్స్, లెక్చరర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కళాశాలలో అన్నివసతులు రాష్ట్రప్రభుత్వం కల్పించిందని, స్థానిక ఎమ్మెల్యే చొరవతో అన్ని సౌకర్యాలు ఏర్పడ్డాయన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించేలా తల్లిదండ్రులు, అధ్యాపకులు కృషిచేయాలన్నారు. విద్యార్థులను ఇంటివద్ద చదివించాలని, మొబైల్ఫోన్లకు దూరంగా ఉంచాలని సూచించారు. అన్ని మౌళిక వసతులు ఏర్పాటుచేయడానికి డైరెక్టర్ శ్రీకృష్ణఆదిత్య ప్రత్యేకశ్రద్ధ పెట్టి విద్యార్థులకు అన్నిరకాల శిక్షణా తరగతులను అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ మహాలక్ష్మి అవతారంలో దుర్గా పరమేశ్వరి అమ్మవారి దర్శనం

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామం, పవిత్ర గోదావరి నది తీరాన వెంచేసియున్న శ్రీ శ్రీ ఆత్మ రామ చంద్రస్వామి ఆలయ ప్రాంగణం లో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా పరమేశ్వరి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. 5వ రోజైన శుక్రవారం దుమ్ముగూడెం గ్రామస్థులైన కొత్తపల్లి, మహేష్, మాధవి కుటుంబ సభ్యులు ఇచ్చినటువంటి పట్టుచీర తో భవానీ అమ్మవారు మహా లక్ష్మీ అవతారం లో దర్శన మిచ్చారు. అమ్మవారి ఆలయ ప్రాంగణం లో మహిళలు, ముత్తైదువులు, అధిక సంఖ్యలో కుంకుమ పూజలో తమ తమ పూజ సామాగ్రితో పాల్గొని, అమ్మవారికి అభిషేకాలు వేద మంత్రాల నడుమ పూజలు చేశారు. మహిళలు అమ్మవారి దీపం తో హారతి ఇచ్చి, అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. అలాగే ప్రతి రోజు బతుకమ్మ వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుగుతున్నవని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి నవ రాత్రులు జయ ప్రదం చేయాలని యూత్ కమిటీ కోరారు.

## చాకలి ఐలమ్మకు బిఆర్ఎస్ ఘన నివాళి

చర్ల ప్రభాతవార్త :



చర్ల మండల బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ 130 వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ తెలంగాణలో భూమి కోసం భుక్తి కోసం బానిస సంకెళ్ల విముక్తి కోసం తెలంగాణ రైతుల విముక్తి కోసం పోరాడిన వీరా నారిమణి ఐలమ్మ బడుగు బలహీన వర్గాలో పుట్టి ధైర్య సహసాలతో పోరాటం చేసిన మహిళ అని,మనం ఎప్పుడు కూడా త్యాగ మూర్తులను మర్చిపోకుండా స్మరించుకొంటు ఉండాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్డి అజీజ్,గొర్ల రాజబాబు, ఎడ్ల రామదాసు,కాకి అనిల్,పంజా రాజు, తడికల బుల్లేబ్బాయి, కట్టం కన్నారావు,బీసీ సెల్ అధ్యక్షుడు వెంకటేశ్వర్రావు,యూత్ వైస్ ప్రెసిడెంట్ యన్నమూరి సృజన,టౌన్ కార్యదర్శి కుక్కడపు సాయి, అంకాల శ్రీనివాసరావు,మైపవెంకటేశ్వర్లు,మరజక సంఘు నాయకులు రేగల సుధాకర్,సంతపూరి సతీష్, ఆర్వి రమణ పాల్గొన్ని నివాళులు అర్పించారు.

## ఘనంగా చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలు

బూర్గంపహాడ్ ,సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేని ప్రోల్ రెడ్డి పాలెం గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ అని కొనియాడారు. ఐలమ్మ ఆశయ స్ఫూర్తిని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు చెంచలపు శ్రీనివాసరావు, కొండపల్లి రాంబాబు,ముదిగొండ వెంకటేశ్వర్లు, ముదిగొండ వీరన్న, చెంచలపు సత్తిబాబు , శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్య ఉన్నత అవకాశాలకు దోహదపడుతుంది

బూర్గంపహాడ్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:




క్రమశిక్షణతో కూడిన విద్య జీవితంలో ఉన్నత అవకాశాలకు దోహద పడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ చిన్యఅన్నారు.బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సమావేశం ఆయన అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య అనేది కేవలం పుస్తకాలు చదివి, పరీక్షలలో మార్కులు సాధించడం మాత్రమే కాదుఖ అది జ్ఞానం సంపాదించడం, క్రమశిక్షణ అలవర్చుకోవడం, విలువలు నేర్చుకోవడం, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడం, జీవితాన్ని సక్రమంగా నడిపించే శక్తిని పొందడం" అని పేర్కొన్నారు. విద్యలో ఉపాధ్యాయులు మార్గదర్శకులు, తల్లిదండ్రులు ప్రోత్సహకులు, విద్యార్థులు శ్రద్ధతో కృషి చేసే సాధకులు అని గుర్తు చేస్తారు. ఉదాహరణగా, ఒక రైతు పొలంలో విత్తనాలు వేసినట్లయితే విత్తనం ఉన్న సూర్య కాంతి లేకపోతే మొలకెత్తదు, నీరు లేకపోతే మొక్క పెరగదు, రైతు శ్రద్ధ లేకపోతే పంట రాదు అలాగే విద్యార్థి కృషి విత్తనం, ఉపాధ్యాయులు బోధన సూర్యకాంతి, తల్లిదండ్రుల సహకారం నీరు ఈ మూడు శక్తులు సమన్వయం తో పనిచేస్తే విద్యార్థికి సంపూర్ణ విద్యను అందించగలం అని తెలిపారు.సమావేశంను ఉద్దేశిస్తూ తెలుగు ఉపాధ్యాయులు నాగేశ్వరావు ప్రసంగిస్తూ విజయానికి క్రమశిక్షణ, అభ్యాసం, పునరుచ్చారణ, మంచి సహవాసం నిరంతర పాఠశాలకు హాజరు చాలా అవసరం. క్రమశిక్షణ విద్యార్థి సమయాన్ని వృధా చేయకుండా లక్ష్యాన్ని నిర్ణయించుకొని దాన్ని చేరుకుంటారు. తరగతులకు నిరంతరం హాజరు ఉండటంవల్ల విద్యార్థులు తరగతులు మిస్ కాకుండా, విద్యను పూర్తిగా గ్రహించవచ్చు. చదివిన విషయాన్ని పదేపదే అభ్యాసం చేస్తే అది మనసులో స్థిరమవుతుంది. అలాగే ప్రతిరోజు పునరవృ్నత చేస్తే జ్ఞానం మర్చిపోకుండా నిలుస్తుంది అని తెలిపారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులు తరుపున వి. రామారావు తమ అభిప్రాయం తెలియజేస్తూ కళాశాల అమలు చేస్తున్న ఎఫ్ ఆర్ ఎస్ హాజర విధానం, సిసి కెమెరాలు కెమెరాలు, నీట్, జేఈఈ మెయిన్స్, క్లాత్ ఆన్లైన్ పరీక్ష ల విధానము పట్ల కళాశాలలో ఉన్న సానుకూల వాతావరణం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో అధ్యాపక బృందం, అధ్యాపకే తర సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వానికి స్నిగరేణి కాంట్రాక్టు కార్మికులు కృతజ్ఞతలు

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:



సింగరేణికి వచ్చిన లాభాల వాటలో కాంట్రాక్టు కార్మికులు బోనస్ ప్రకటించటం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కోయగూడెం ఓపెన్ కాస్ట్ క్యాంప్ నందు కాంట్రాక్టర్ వర్క్ మెన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సుధాకర్ ఆధ్వర్యంలో సమావేశం జరగగా, ఈ సమావేశంలో ఐఎన్టీయూసీ యూనియన్ జనరల్ శ్రీ ఆల్బర్ట్ గోచికొండ సత్యనారాయణ ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ జె వెంకటేశ్వర్లు , డిప్యూటీ జనరల్ సెక్రెటరీ భూక్య నాగేశ్వరరావు, కోయగూడెం ఫిట్ సెక్రెటరీ కోసూరి సత్యనారాయణలు మాట్లాడుతూ సింగరేణి సంస్థ 135 సంవత్సరాలుగా నడుస్తున్నప్పటికీ ప్రైవేటీకరణ స్టార్ట్ అయినప్పుడు నుండి ఇప్పటివరకు ఎన్ని యూనియన్లు ఉన్న ఏ గవర్నమెంట్ వచ్చిన కాంట్రాక్ట్ కార్మికులను గుర్తించలేదని తెలియజేశారు అలాగే ప్రస్తుతం ఉన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, యూనియన్ సెక్రటరీ జనరల్ మినిమం వేజ్ బోర్డు కమిటీ చైర్మన్, జనక్ ప్రసాద్ కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు అందరి ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులకు 5500 రూపాయలను బోనస్ ప్రకటించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అనుబంధ యూనియన్ ద్వారానే సాధ్యపడిందని కార్మికులకు తెలియజేశారు అలాగే సింగరేణి వ్యాప్తంగా ఉన్న కార్మికులకు ఈఎస్ఐ హాస్పిటల్ ద్వారా మెడికల్ సౌకర్యాలను అందించడానికి సింగరేణి యాజమాన్యం వారితో ఐ ఎన్ టీ యు సీ యూనియన్ నాయకులు మాట్లాడారు. కాంట్రాక్ట్ కార్మికులు డ్యూటీలో ఉన్నప్పుడు లేకున్నా ఎలాంటి యాక్సిడెంట్ ద్వారా చనిపోయిన 40 లక్షల రూపాయలను అందించేటట్టు అగ్రిమెంట్ చేసుకోవడం జరిగిందన్నారు, ఇదే కాకుండా కార్మికుల జీతాల గురించి మినిమం వేజ్ కోసం ఎస్ బోర్డ్ కమిటీ చైర్మన్ జనక్ ప్రసాద్ ప్రయత్నాలు చేస్తున్నారని తెలియజేశారు అలాగే రాబోయే రోజుల్లో కార్మికుల సమస్యల కోసం నిరంతరం ఐఎన్టిసి యూనియన్ పనిచేస్తుందని సభాముఖంగా వారికి హామీ ఇవ్వడం జరిగింది కార్మికులకు ఏ సమస్య ఉన్న సుధాకర్ ద్వారా తెలియజేస్తే ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ద్వారా వారి సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ సభ్యులు మరియు క్యాంపు ఇన్ ఇంచార్జ్ ఆధ్వర్యంలో 300 ప్రైవేట్ కార్మికులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ యూనియన్ ఐ ఎన్ టి యు సి యూనియన్ లో కార్మికులు పెద్ద ఎత్తున , అలాగే కాంగ్రెస్ లో చేరారు ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కార్మికులందరికీ రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ ఐ ఎన్ టి యు సి యూనియన్ కాంట్రాక్ట్ కార్మికులకు కూడా లాభాల వాటా ఇచ్చినందుకు కేక్ కట్ చేసి స్వీట్ పంచి పెట్టారు . ఈకార్యక్రమంలో,నల్లమోతు,వెంకటేశ్వరరావు, అంబాల చంద్రమోళి, తాటి శ్రీధర్, పొద్దెం,సతీష్, అజీజ్ పాషా, మహ్మద్ జావేద్, గుగులోత్ శ్రీను, నంగన్న, కటారి బాబు, సతీష్ గ కాంట్రాక్టు కార్మికుల ఇన్చార్జిలు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కోయగూడెం ఓసిలలో పర్యటించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్

ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:




ఇల్లందు ఏరియా పరిదిలోని కొయ్యగుడేం ఓసి నీ సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్మెంట్) చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బాదావత్ వెంకన్న శుక్ర వ్వార పరిశీలించారు. ఈ సందర్బంగాఅయన అక్కడ జరుగుతున్న పనులను యస్. ఓ. టూ జి.యం రామస్వామి ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించాలని, బొగ్గు రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని, అలాగే బొగ్గు నాణ్యత సామర్థం పెంచే బొగ్గు ఉత్పతి ఐయే లాగా చూడాలని అలాగే ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలు మరియు రక్షణతో కూడిన ఉత్పత్తి, రవాణా చేయాలని అన్నారు. వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యల గురించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కోయగూడెం మేనేజర్ శ్రీనివాస్ అడిషనల్ మేనేజర్ వి.బ్రహ్మం ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 26 :



అశ్వాపురం మండలంలో తెలంగాణా సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, నిజాం నిరంకుశత్వానికి ఎదురొడ్డి నిలిచి పోరాడిన ధీరవనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అశ్వాపురం మండల కేంద్రం లో శుక్రవారం వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి రజక సంఘం మండల అధ్యక్షుడు గోకినపల్లి పెద సత్యం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి వారు మాట్లాడుతూ సాయుధ పోరాటంతో పెత్తందారు అణచివేతను వ్యతిరేకిస్తూ సమానత్వం కోసం పోరాడిన మహా గొప్ప మహనీయురాలని సమాజానికి ఆమె సేవలను గుర్తు చేసుకున్నారు.నేటి తరానికి ఆమె ఒక మార్గదర్శకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గోకినపల్లి సత్యనారాయణ, కనతాల నరసింహారావు,కుమ్మరి కుంట్ల రామలింగం,దొంతుసూరు మల్లయ్య,పావురాల లాలయ్య, నిమ్మల సత్యం,గోకినపల్లి కృష్ణ, కుమ్మరి కుంట్ల వెంకటరమణ, అద్దంకి భద్రయ్య,కంఠం సత్యం,గోకినపల్లి వెంకన్న భారీ సంఖ్యలో రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.మొండికుంట గ్రామ పంచాయతీ వద్ద కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను,అశ్వాపురం బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం వద్ద బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.